మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
20-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 231
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, బుధవారం, తిథి : పంచమి మ.02.16 వరకు, నక్షత్రం: విశాఖ, మ:02.58 వరకు, వర్జ్యం: సా.07.04-08.43 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.45-12.33 వరకు, రాహుకాలం: మ.12.09-01.39 వరకు

వైరస్ కలకలం..

15 రోజుల్లో ఏడు చిరుత కూనలు మృత్యువాత!

పిల్లి జాతులపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది

2

ఈ బిల్లు మాదే..

మహిళా బిల్లుపై సోనియాగాంధీ స్పందన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందనే వార్తలపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మంగళవారం స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ట్విట్టర్ వేదికగా ప్రకటించి ఆపై పోస్ట్‌ను డిలీట్ చేసిన మరుసటి రోజు సోనియా రియాక్టయ్యారు. మహిళా బిల్లుపై ..మిగతా 11లో

భారత్ చంద్రున్ని చేరితే..

పాక్ పక్క దేశాలను అడుక్కుంటోంది

దేశాన్ని గందరగోళ పరిస్థితుల్లో నెట్టివేశారు

పాకిస్థాన్ మాజీ ప్రధాని

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 19 : భారత్ చంద్రమండలంపైకి వెళ్తుంటే.. పాక్ పక్క దేశాలను అడుక్కుంటోందని పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అన్నారు. పాకిస్థాన్ను పాలించిన గత ప్రధానులు అవినీతికి పాల్పడి.. దేశాన్ని గందరగోళ పరిస్థితుల్లో నెట్టివేశారని ఆరోపించారు. పాకిస్థాన్ ప్రధాని ..మిగతా 2లో

ఏపీ, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదు

ప్రధాని ప్రసంగంతో తెలంగాణ రాష్ట్రానికి అవమానం

రాష్ట్ర అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానించడమే

ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : తెలంగాణ అమరవీరులు, వారి త్యాగాలపై పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అగౌరవ వ్యాఖ్యలు రాష్ట్ర ..మిగతా 11లో

పాత గాయాలను రేపి చలి కాచుకోవాలని చూస్తున్న బీజేపీ

రజాకార్ సినిమాపై కేటీఆర్ స్పందన

భావోద్వేగాలతో బీజేపీ ఆటలు

కాంగ్రెస్, బీజేపీ రెండూ దొందు పార్టీలే

అధికారంలోకి రాలేమన్న నిస్పృహతో కాంగ్రెస్ వాగ్దానాలు

ప్రజలు ఏవైపు నిలబడతారో తేల్చుకునే సమయం వచ్చింది: కేటీఆర్

మోదీ సర్కారు రాష్ట్రంపై వివక్ష చూపుతోంది

ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ కరెంటు, నీటి కష్టాలు తప్పవని వ్యాఖ్య

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు 'కోనేరు'

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్):

అధికారం దూరమవుతుందనే నిరాశ, నిస్పృహలతో కాంగ్రెస్ నోటి కొచ్చిన వాగ్దానాలు చేస్తోందని.. తొమ్మిదేళ్ల పాలనలో చెప్పుకొనేందుకు చేసినదేమీ లేక ఓట్ల కోసం బీజేపీ భావోద్వేగాలను రెచ్చగొడుతోందని మంత్రి కేటీ రామారావు ఆరోపించారు. పేదలు, రైతులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న సీఎం కేసీఆర్.. తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో అగ్ర స్థానంలో నిలిపారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఏ వైపు నిలబడతారో తేల్చు కోవాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ సమక్షంలో కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు చిన్నసత్యనారాయణ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధి కారంలో ఉన్న బీజేపీ దేశానికి చేసిందేమిటో చెప్పుకునే పరిస్థితి లేక తిమ్మినిబమ్మి చేసి అధికారంలోకి రావాల నుకుంటోంది. హైదరాబాద్ సంస్థానం విలీనమైన సందర్భం, కమ్యూనిస్టుల సాయుధ పోరాటం, త్యాగాలను గుర్తు చేసుకుంటూ సీఎం కేసీఆర్ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. ఇది నచ్చని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత వైషమ్యాలు రెచ్చ గొట్టి. పాత గాయాలను రేపి చలి కాచుకోవాలని చూస్తోంది అని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటైననాటి నుంచే మోదీ నేతృత్వంలోని ఫాసిస్టు ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపుతోందని కేటీఆర్ ఆరోపించారు. పార్లమెంటు వేదికగా ఇచ్చిన విభజన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. పేదల జన్ధన్ ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున వేస్తామని మోదీ మాట ఇచ్చి తప్పారని.. మరోవైపు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుబంధు పేరిట 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు వేశారని చెప్పారు. కేంద్రం కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతూ, ప్రభుత్వ సంస్థలను అదానీకి కట్టబెడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అంటూ డ్రామాలు చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పౌరుషముంటే మోదీ ఇంటి ముందు ధర్నా చేయాలని వ్యాఖ్యానించారు. బీజేపీ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పెట్టుబడితో పాత గాయాలను మళ్లీ రేపేలా రజాకార్ సినిమా తీసి, ప్రజల్లో చిచ్చుపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మోదీకి ఉత్కృష్ట పదవి ఇస్తే.. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ, రజాకార్ ఫైల్స్ అంటూనికృష్ట పనులు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 55 ఏళ్లు అధికారంలో ..మిగతా 2లో

డీలిమిటేషన్ తర్వాతే మహిళా రిజర్వేషన్లు..!

లోక్ సభ ముందుకు మహిళా బిల్లు..

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

ఈనెల 22లోగా ఈ బిల్లు ఆమోదం పొందే అవకాశం

బిల్లుకు 'నారీ శక్తి వందన్ అధినియం' గా నామకరణం

బిల్లును చట్టంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఏకగ్రీవంగా ఆమోదించండి : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : విపక్షాల ఆందోళనల మధ్య మంగళవారం మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్ సభ ముందుకు వచ్చింది. పార్లమెంటు కొత్త భవనంలో సమావేశాల తొలి రోజునే న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ ఈ బిల్లును దిగువసభ ముందుకు తీసుకొచ్చారు. పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరక 27 ఏళ్లుగా పెండింగ్‌లో ఉందీ బిల్లును. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దీనిని పార్లమెంట్ ముందుకు తీసుకురావడం ద్వారా మహిళలు రెండున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల సాకారమైంది. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు కొత్త పార్లమెంట్ భవనంలో ప్రవేశపెట్టిన మొదటి బిల్లు అని.. జాతీయ, రాష్ట్రస్థాయిల్లో విధాన రూపకల్పనలో మహిళల ..మిగతా 11లో

సెప్టెంబరు 19.. చరిత్రలో నిలిచిపోతుంది

దేశం కోసం మంచి నిర్ణయాలను తీసుకుందాం

కొత్త భవనంలోకి అడుగుపెట్టగానే..

పాత భవనం హుందాతనం తగ్గిపోదు : మోడీ

11

జేఈఈ మెయిన్స్ తేదీలు ఖరారు

జనవరి 24 నుంచి తొలి విడత..

ఏప్రిల్ 1 నుంచి రెండో విడత

ఇతర పోటీ పరీక్షల తేదీలూ వెల్లడి

3 నెలల ముందే ఎన్టీఏ ప్రకటన

గతేడాది నుంచి కాస్త పెరిగిన దరఖాస్తులు

ఈ సంవత్సరం ఎక్కువే ఉండొచ్చని అంచనా

ప్రవేశ పరీక్షల వార్షిక క్యాలెండర్‌ను ప్రకటించింది ఎన్‌టీఏ

న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): ప్రతిష్టాత్మక ఐఐటీలు, జాతీయ ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్ష తేదీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేసింది. కోవిడ్ కాలంలో 4 దఫాలుగా నిర్వహించిన ఈ పరీక్షను 2024-25లో మాత్రం రెండు విడతలుగానే నిర్వహిస్తున్నట్టు తెలిపింది. తొలి విడతను 2024 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ మధ్య చేపట్టాలని నిర్ణయించింది. రెండో దఫా జేఈఈ మెయిన్స్‌ను ..మిగతా 2లో

కేసీఆర్ సర్కారుకు ఇంకా 99 రోజులే..

బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ముసుగులు తొలగిపోయాయి

విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): సోనియాగాంధీ తెలంగాణకు రావడంతో.. బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ముసుగులు తొలగిపోయాయని.. ఈ మూడు ఎ ార్టీలు ఒక్కటేనని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయని.. ఇంకా 99 రోజులే మిగిలి ఉన్నాయన్నారు. విజయ భేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలు, విజయభేరి సభ, కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీ కార్డులను ప్రజలకు చేరవేసే కార్యక్రమాలు.. ఈ మూడు రోజుల్లో జరిగాయని రేవంత్ వివరించారు. ఈ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ నేతలకు, రాష్ట్రస్థాయి నాయకులు, కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. 70 ఏళ్ల తరువాత హైదరాబాద్‌లో ..మిగతా 2లో



గురుకుల హాస్టళ్లలో కనీస సౌకర్యాలు ఎందుకు లేవు

రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఫుడ్ పాయిజన్‌పై హైకోర్టులో విచారణ

సమగ్ర నివేదికను సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ

అక్టోబర్ 6కు విచారణ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు లేకపోవడంపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టు విచారణ చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఫుడ్ పాయిజన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఉచిత, ..మిగతా 2లో

పని చేసేటోళ్లకే ప్రజల దీవెన

తాగునీటి కష్టాలు తీర్చాము

ప్రగతి పథంలో నారాయణఖేడ్

ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 19 (మనం న్యూస్ ప్రతినిధి): ఎట్లుండెటోళ్లం నేడు ఎట్లయ్యాం.. నాడు ఎట్లుండే పల్లెలు నేడు ఎట్లెయ్యాయి..? నారాయణఖేడ్ గతంలో ఎలా ఉండే.. ఇవ్వాళ ఎలా ఉంది.. ఒక్కసారి ఆలోచించండి... పని చేసేటోళ్లకు మీ దీవెనలివ్వండి.. అంటూ రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపడమే తెలుసని, కొత్తగా తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలన్నీ నెరవేర్చడమే లక్ష్యంగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని, ఈ అడుగుల్లో మీరంతా అండగా ఉండాలన్నారు. మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్దశంకరంపేటలో రూ.564 లక్షలతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎనహెచ్ 161 హైవే నుండి కట్టెల వెంకటాపూర్ బిటి రోడ్డు నిర్మాణ పనులకు ..మిగతా 2లో

కుటుంబ పాలనకు చరమగీతం

కేసీఆర్‌కు బైబై... కాంగ్రెస్ హై హై

ముమ్మాటికీ కాంగ్రెస్‌దే విజయం

పంజాబ్ పీసీసీ అధ్యక్షులు అమరేందర్‌సింగ్ రాజా

వివరాలు.. 3లో

జనంలోకి కాంగ్రెస్ పెద్దలు

మంచిమాట

అవసరమైతే మాట్లాడు లేదంటే నిశ్శబ్దంగా ఉండు,
సాధ్యమైనంతవరకు సంభాషణల్లో ఇతరుల ప్రస్తావన వద్దు,
ఉత్తమ సంభాషణలు సిద్ధాంతాల చుట్టూ తిరుగుతాయి,
నీచమైన సంభాషణలు వ్యక్తుల చూట్టూ తిరుగుతాయి.

శుభోదయం

వైరస్ కలకలం..

బెంగళూరు, సెప్టెంబర్ 19 : కర్ణాటకలోని బన్నెరఘట్ట బయోలాజికల్ పార్క్‌లో చిరుత కూనల మరణాలు కలకలం రేపాయి. ఇక్కడ 15రోజుల వ్యవధిలోనే ఏడు చిరుత కూనలు మృత్యువాత పడ్డాయి. అత్యంత వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదకర అంటువ్యాధి 'ఫీలైన్ పాన్లూకోపెనియా' బారిన పడి అవి చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. గతంలోనే వాటికి టీకాలు వేయించినప్పటికీ.. వైరస్ సోకిందని, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పార్కు అధికారులు తెలిపారు. 'మేం తొమ్మిది చిరుతపులి పిల్లలను సఫారీ ప్రాంతంలోకి విడుదల చేశాం. వాటిలో నాలుగు.. వైరస్ బారినపడి చనిపోయాయి. రెస్క్యూ సెంటర్లోని మరో మూడు కూనలకూ వైరస్ సోకింది. సరైన చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. చనిపోయిన కూనల వయసు మూడు నుంచి ఎనిమిది నెలల మధ్య ఉంది. ఆగస్టు 22న మొదటిసారి వైరస్ వ్యాప్తిని గుర్తించాం' అని పార్కు ఈడీ చెప్పారు. అయితే, ప్రస్తుతం వైరస్ వ్యాప్తి నియంత్రణలో ఉందన్నారు. 'వైరస్ కట్టడికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. సీనియర్ పశువైద్యులతో చర్చలు జరిపాం. మొత్తం జంతు ప్రదర్శనశాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టాం. రెస్క్యూ సెంటర్‌ను పూర్తిగా శానిటైజ్ చేశాం' అని వివరించారు. ఇదిలా ఉండగా.. 'ఫీలైన్ పాన్లూకోపెనియా' అనే వైరల్ అంటువ్యాధి 'పార్వోవైరస్' వల్ల కలుగుతుందని అధికారులు తెలిపారు. 'పిల్లి జాతులపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీని బారిన పడినట్లయితే.. జీర్ణ వ్యవస్థ పూర్తిగా ప్రభావితమవుతుంది. తీవ్రమైన విరేచనాలు, వాంతులు, డీహైడ్రేషన్ లక్షణాలు కనిపిస్తాయి. చివరికి మరణానికి దారి తీస్తాయి. ఇది వేగంగా వ్యాపిస్తుంది. సరైన చికిత్స అందకపోతే ఈ వైరస్ సోకిన జంతువు నాలుగైదు రోజుల్లో చనిపోతుంది' అని వెల్లడించారు.

భారత్ చంద్రుని చేరితే.. పాక్ పక్క దేశాలను అడుక్కుంటోంది

(మొదటిపేజీ తరువాయి)

నిధులు సమకూర్చండని పక్క దేశాలను అడుక్కుంటున్నారు. మన పక్కనే ఉన్న భారత్.. చంద్రమండలంపైకి వెళ్లింది. జీ20 వంటి ప్రపంచ సమ్మిట్లకు వేదికగా మారింది. పాక్ ఎందుకు సాధించలేదు. ఈ దుస్థితికి కారణం ఎవరు..? వాజ్‌పేయీ కాలంలో భారత్ వద్ద నిల్వలు చాలా తక్కువగా ఉండేవి. అదే ప్రస్తుతం వారి నిల్వలు 600 బిలియన్ డాలర్ల వరకు చేరాయి అని లాహోర్ వేదికగా జరిగిన బహిరంగ సభలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లండన్ నుంచి మాట్లాడారు. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ గత కొన్నేళ్లుగా దిగజారిపోతోంది. పేద ప్రజలకు తిండి పెట్టలేని దుస్థితికి చేరింది. ద్రవ్యోల్బణం రెండంకెల సంఖ్యకు చేరింది. పాకిస్థాన్‌లో పరిస్థితుల్ని చక్కదిద్దడానికి జులైలో ఐఎంఎఫ్‌కు 1.2 బిలియన్ అమెరికా డాలర్లను సమకూర్చింది. నవంబర్ 2019లో, నవాజ్ షరీఫ్‌కు అల్ అజీజియా మిల్స్ అవినీతి కేసులో ఏడేళ్ల జైలు శిక్ష పడింది. వైద్య కారణాలతో దేశం విడిచి యూకేలో నివసిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 21న ఆయన పాకిస్థాన్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. లాహోర్కు రాక ముందే ఆయనకి రక్షిత బెయిల్ మంజూరు చేస్తామని పీఎంఎల్-ఎన్ పార్టీ చెబుతోంది. యూకే నుంచి తిరిగి వచ్చి వచ్చే ఎన్నికల్లో పార్టీని ముందుండి నడిపించనున్నారని పార్టీ నాయకులు ఇప్పటికే స్పష్టం చేశారు.

భారత్-కెనడా మధ్య ముదిరిన ఖలిస్థానీ చిచ్చు

కెనడాకు గట్టి బదులు..

- ఆ దేశ రాయబారిపై భారత్ వేటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని ఆరోపించిన కెనడా.. ఆ దేశంలోని మన రాయబారిపై బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన భారత్.. కెనడాకు గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ వెల్లడించింది. భారత్‌కు కెనడా హైకమిషనర్ అయిన కామెరూన్ మెక్కేకు కేంద్ర విదేశాంగ శాఖ మంగళవారం సమన్లు జారీ చేసింది. దీంతో ఈ ఉదయం ఆయన ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లో గల విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే భారత్లోని సీనియర్ కెనడియన్ దౌత్యవేత్తను బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని విదేశాంగ శాఖ.. కెనడా హైకమిషనర్‌కు తెలిపింది. ఐదు రోజుల్లోగా ఆ దౌత్యవేత్త దేశాన్ని వీడి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. మన అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్యవేత్తల జోక్యం, భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కారణంగా ఆదౌత్యవేత్తను బహిష్కరించాం అని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఈ ఉదయం విదేశాంగ కార్యాలయానికి వచ్చిన కెనడా హైకమిషనర్ కామెరూన్.. మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఆఫీసు నుంచి బయటకు వచ్చిన ఆయన్ను విలేకరులు ప్రశ్నించేందుకు ప్రయత్నించగా.. కామెరూన్ వారిని పట్టించుకోకుండా వేగంగా వెళ్లిపోయారు. ఈ ఏడాది జూన్‌లో హర్దీప్ సింగ్ నిజ్జర్ (45) కెనడాలో హత్యకు గురయ్యాడు. ఈ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల పాత్ర ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నిన్న ఆ దేశ పార్లమెంట్ వేదికగా అనుమానాలు వ్యక్తం చేశారు. అనంతరం కొద్ది గంటలకే కెనడాలో భారత రాయబారిపై బహిష్కరణ వేటు పడింది.

భారత్‌ను రెచ్చగొట్టే ఉద్దేశం లేదు

- కానీ కొన్ని ప్రశ్నలకు మాకు సమాధానాలు కావాలి : కెనడా ప్రధాని ట్రూడో

ఒట్టావా, సెప్టెంబర్ 19 : ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు, భారత ప్రభుత్వ ఏజెంట్లకు మధ్య సంబంధం ఉందని ఆరోపించిన వ్యవహారంలో భారత్‌ను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించడం లేదని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మంగళవారం అన్నారు. భారత ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఈ అంశాన్ని తీసుకుంది.. కానీ ఇండియాను రెచ్చగొట్టడం మా ఉద్దేశం కాదు. కానీ కొన్ని ప్రశ్నలకు మాకు సమాధానాలు కావాలి ఖలిస్థానీ అంశంలో కెనడా ప్రధాని ట్రూడో వివాదాస్పద వ్యాఖ్యల అనంతరం భారత ప్రభుత్వం చాలా సీరియస్ కామెంట్లు చేసింది. అందుకే కెనడా ప్రధాని మళ్లీ స్పందించినట్లు స్పష్టం అవుతోంది. కెనడియన్ పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత ప్రభుత్వ ఏజెంట్లకు సంబంధం ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో వివాదాస్పద ఆరోపణలు చేశారు. ఇంతేకాకుండా కెనడాలో ఉన్న ఇండియన్ దౌత్య అధికారిని బహిష్కరించారు. ఈ పరిణామాలను భారత్ సీరియస్‌గా తీసుకుంది. భారత్‌లో ఉన్న కెనడా దౌత్య అధికారిని కూడా బహిష్కరించింది. దేశం విడిచి వెళ్లాలని గడువు విధించింది.

భావోద్వేగాలతో బీజేపీ ఆటలు

(మొదటిపేజీ తరువాయి)

ఉండీ ఏమీ చేయలేని కాంగ్రెస్.. ఇప్పుడు అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. ''కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు లుకానీ ఆరు గ్యారంటీలు ఇక్కడ అమలు చేస్తారట. డబ్బు సంచులతో కెమెరాలకు చిక్కిన వారికి నాయకత్వం అప్పగిస్తే ఇలాంటి దిక్కు మాలిన ఆలోచనలే వస్తాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు, తాగునీరు, సాగునీరు, ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ కష్టాలు తప్పవు. రైతుబంధు, దళితబంధుకు మంగళం పాడుతారు. కర్ణాటకలో హామీల అమలుకు నిధులు లేవని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్తున్నారు. కాంగ్రెస్ నేతల వద్ద కుంభకోణాలతో సంపాదించిన సొమ్ము చాలానే ఉంది. వాళ్లు డబ్బులు ఇస్తే తీసుకుని బీఆర్ఎస్కు ఓటు వేయండి.. అని పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్, ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, ఎమ్మెల్యే హరిప్రియ, ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన సందర్భం మహిళా బిల్లుపై మంత్రి కేటీఆర్ ట్వీట్

రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన సందర్భాలు కొన్ని వస్తూ ఉంటాయి. దేశ ప్ర యోజనాలను దృష్టిలో పెట్టుకుని కొన్ని అంశాలపై ఐక్యంగా నిలవాల్సి ఉంటుంది. ఈ రోజు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ పరి గణనలోకి తీసుకోవడం పట్ల భారతీయుడిగా గర్విస్తున్నా అని మంత్రి కేటీఆర్ ఎక్స్(ట్విట్టర్)లో వ్యాఖ్యానించారు. మైలు రాయి వంటి ఈ చట్టానికి మద్దతు పలికిన కేంద్ర ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీలకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ బిల్లు వాస్తవ రూపం దాల్చేందుకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు ఎన్నో ప్రయత్నాలు చేసినందుకు గర్విస్తున్నా. ఇంకా చెప్పాలంటే స్థానిక సంస్థలైన జిల్లా, మండల పరిషత్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ఎన్నో ఏళ్ల క్రితం నుంచే తెలంగాణలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి అని కేటీఆర్ ఆ ట్వీట్లో పేర్కొన్నారు.

కేసీఆర్ సర్కారుకు ఇంకా 99 రోజులే..

(మొదటిపేజీ తరువాయి)

సీడబ్ల్యూసీ సమావేశాలు జరిగాయని రేవంత్ పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తనకు గురుతర బాధ్యతను అప్పగించిన సోనియాగాంధీకి కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను సోనియా గాంధీ ప్రకటించారని.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించనున్నామని వివరించారు. రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ. 15000, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12000 అందిస్తామన్నారు. గహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇంటి స్థలంతో పాటు.. ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించనున్నామని స్పష్టం చేశారు. యువ వికాసం ద్వారా చదువుకునే విద్యార్థులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. చేయూత పథకం ద్వారా రూ.4 వేలు పెన్షన్ ఇవ్వనున్నామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల ఆరోగ్య బీమా అందించనున్నామన్నారు. వంద రోజుల్లో ఈ గ్యారెంటీలను అమలు చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారన్నారు. తెలంగాణ తల్లి సోనియమ్మను స్వాగతించాల్సింది పోయి.. బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ ఎస్ నేతలు రాజకీయ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. బహురూపు వేషాలతో సభను అడ్డుకోవాలని చూశారని రేవంత్ ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు ఏటీఎంగా మారిన ధరణిని రద్దు చేసి తీరుతామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.కేసీఆర్ దోపిడీ పాలనను బొంద పెట్టడం ధరణితోనే మొదలు పెడతామని స్పష్టం చేశారు. ధరణిని రద్దు చేసి అంతకంటే మెరుగైన విధానాన్ని తీసుకొస్తామని వెల్లడించారు ''అభయహస్తం హామీలను వంద రోజుల్లో అమలు చేసి తీరుతాం. సోనియాగాంధీ తెలంగాణకు రావడంతో.. బీజేపీ, బీఆర్ఎస్ , మజ్లిస్ ముసుగులు తొలగిపోయాయి. ఈ మూడు పార్టీలు ఒక్కటే. కేసీఆర్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయి. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన హామీలపై చర్చ పెట్టాలని అన్నారు.

పని చేసేటోళ్లకే ప్రజల దీవెన



(మొదటిపేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ గతంలో నారాయణఖేడ్ ఎట్లుండే.. ఇప్పుడు ఏ విధంగా మార్చాము.. తేడా మీరే చూడండి... అభివృద్ధికి అండగా నిలవండి అంటూ కోరారు. తిరిగి రానున్నది ముమ్మాటికీ మూడవసారి కేసీఆర్ ప్రభుత్వమేనని, ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన ఈ ప్రాంతం నేడు అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచిన ఆడపడుచుల వెతలు తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు విద్యుత్‌ను ఇవ్వలేక పవర్ హాలిడేలు ప్రకటిస్తే బిఆరెఎస్ ప్రభుత్వం 24 గంటల పవర్‌ఫుల్ విద్యుత్ ఇస్తూ బంగారు పంటలు పండేలా అండగా నిలుస్తుందన్నారు. పంటలు పండించడానికి నీళ్లే కాదు అవసరమైన విద్యుత్, చివరి గింజ వరకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి అన్నదాతలకు అనుక్షణం అండగా నిలిచిందన్నారు. గతంలో పెద్దశంకరంపేటలో సబ్ మార్కెట్‌ను ప్రస్తుతం పూర్తి స్థాయి మార్కెట్‌గా మార్చి రైతులకు ప్రతి పంటకు మద్దతు ధర అందించేందుకు దోహదం చేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షల చొప్పున కేటాయించామని, ప్రతి పల్లె, ప్రతి వ్యక్తి అభివృద్ధే తమ అభిమతమన్నారు. రైతుబంధుతో వ్యవసాయ సాగుకు ఆసరాగా నిలిచామని, నారాయణఖేడ్‌ను మున్సిపాలిటీగా మార్చడంతో డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, నిజాంపేట, తడకల్ మండలాలను కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. కాళేశ్వరంతో రైతుల సాగునీటి కష్టాలు తీర్చామని, నిజాంసాగర్‌కు నీళ్లు తీసుకువచ్చి బీడు భూములను గోదావరి నీళ్లతో తడిపామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జెడ్పి ఛైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రమేష్, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులే

సర్కారులో విలీనం చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ

అపాయింటెడ్ డే పేర్కొంటూ ఉత్తర్వు జారీ అయితేనే

ఖజానా నుంచి జీతాల విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. గత నెల ఆరో తేదీన ఈమేరకు ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపగా, అందులో కొన్ని సందేహాలను నివృత్తి చేసుకుని గత గురువారం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ దానిపై సంతకం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆ బిల్లును చట్టరూపంగా ఇప్పుడు అమలులోకి తెస్తూ, సెప్టెంబరు 15వ తేదీతో మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ను న్యాయ శాఖ కార్యదర్శి జారీ చేశారు. దీంతో 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ఇక ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ట్టయింది. ఇక విలీన విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీని నియమిస్తూ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వు జారీ చేయనుంది. ఆ కమిటీ కూలంకుషంగా పరిశీలించి, ఆర్టీసీ ఉద్యోగులు- ప్రభుత్వంలో ఏయే కేడర్లతో సమంగా ఉండాలి, వారి పే స్కేల్ ఎలా ఉండాలి, రిటైర్మెంట్ వయసు, పింఛన్ విధానం, ప్రస్తుతం ఆర్టీసీలో కొనసాగుతున్న ప్రత్యేక ఆర్థిక బెనిఫిట్స్ ఉండాలా వద్దా.. వంటి చాలా అంశాలపై స్పష్టత నిస్తూ ప్రభుత్వానికి సిఫారసులు అందించనుంది. వాటిని ఏ రోజు నుంచి అమలులోకి తేవాలో ఓ అపాయింటెడ్ డేను కూడా ఖరారు చేయాల్సి ఉంది.

ఈ నెల జీతాలు ఆర్టీసీ నుంచేనా?

గెజిట్ నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో.. వచ్చే నెల జీతాలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఉద్యోగులు భావిస్తున్నారు. కానీ, ట్రెజరీ వేతనాలు ఎప్పటి నుంచి చెల్లించాలో స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వు జారీ చేయాల్సి ఉన్నందున, అప్పటి వరకు ఆర్టీసీ నుంచే యథావిదిగా జీతాలు చెల్లించాల్సి ఉంటుందని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. వీలైనంత తొందరలో ఉత్తర్వు జారీ అయితే ఆ సందిగ్ధం వీడుతుందంటున్నారు. కాగా ప్రస్తుతం ఆర్టీసీ ఎంత చెల్లిస్తుందో, ప్రభుత్వం కూడా అంతే చెల్లిస్తుందని, విధివిధానాలు ఖరారయ్యాక అసలు జీతాలపై స్పష్టత వస్తుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు.

నెలాఖరుకు కాంగ్రెస్ జాబితా?

ఢిల్లీలో నేడు, రేపు భేటీ కానున్న కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ

ఈ భేటీల్లో 119 నియోజకవర్గాలకు

సంబంధించిన జాబితా షార్ట్లిస్ట్

ఆపై ఈ జాబితా సీఈసీకి వచ్చే

నెల తొలివారంలోగా తొలి జాబితా విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ మరోమారు భేటీ కానుంది. ఢిల్లీ వేదికగా బుధ, గురువారాల్లో ఈ స్క్రీనింగ్ కమిటీ సమావేశం జర గనుంది. రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థు లను ఖరారు చేయడంలో భాగంగా దరఖాస్తులను వడపోసి షార్ట్ లిస్ట్ తయారు చేయడమే ఎజెండాగా ఈ సమావేశాలు జరగనున్నాయి. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పీసీసీ నుంచి రేవంత్‌రెడ్డి, భట్టి విక్ర మార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరు కానున్నారు. ఇందులో ఉత్తమ్, రేవంత్లు పార్లమెంటు సమావే శాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలోనే ఉండగా, భట్టి మంగళవారం ఉదయం ఢిల్లీ వెళ్లారు. వీరితో పాటు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి ఠాక్రే, ఏఐసీసీ ఇన్చార్జి కార్యదర్శులు విష్ణునాథ్, రోహిత్‌చౌదరి, మన్సూర్ అలీ ఖాన్ కూడా స్క్రీనింగ్ కమిటీ భేటికి హాజరవుతారు. ఇటీవలే హైదరాబాద్ వేదికగా సమావేశమైన స్క్రీనింగ్ కమిటీ ఏమీ తేల్చకుండానే సమా వేశాన్ని వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో బుధ, గురువారాల్లో జరిగే మలిదశ భేటీల్లో 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన షార్ట్లిస్ట్ రెడీ కానుంది. అనంతరం ఈ జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ)కి పంపుతారని, ఈ కమిటీ భేటీ అనంతరం ఈ నెలాఖరున లేదంటే అక్టోబర్ మొదటి వారంలో తొలి జాబితాను విడుదల చేస్తారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.

గురుకుల హాస్టళ్లలో కనీస సౌకర్యాలు ఎందుకు లేవు

(మొదటిపేజీ తరువాయి)

నిర్బంధ, విద్య హక్కు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదని పిటీషనర్ వాదనలు వినిపించాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బాలికలు, బాలురు జీవించే హక్కును కలిగి ఉన్నారని పిటీషనర్ పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు అంటూ తెలిపారు. మంచినీరు, కిచెన్, మరుగుదొడ్లు పరిశుభ్రత లేక విద్యార్థులు కడుపు నొప్పి, తలనొప్పి, తీవ్రమైన జ్వరంతో బాధ పడుతున్నారన్న పటిషనర్ హైకోర్టుకు తెలిపారు. దీంతో పిటిషనర్ వాదనలు విన్న తర్వాత తెలంగాణ ప్రభుత్వం సమగ్ర నివేదికను సమర్పించాలని హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. గురుకుల హాస్టళ్లలో సరైన వసతులు ఎందుకు కల్పించడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని హాస్టళ్లను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 6కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్ల డివిజన్ బెంచ్ తెలిపింది. ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్టల్స్‌లోని బాత్‌రూమ్స్, టాయిలెట్స్, దిండ్లు, పరుపులు లాంటివి విద్యార్థులకు సరిపడా ఉన్నాయో.. లేవో చెప్పాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. అగ్నిమాపక యంత్రాలు, వార్డెన్‌ల సంఖ్యతో కూడిన లిస్ట్‌ను ఇవ్వాలని సూచించింది. ప్రభుత్వ హాస్టల్స్‌లో బాలల హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమిషన్-2018 నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా వసతుల్లేవంటూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ మేరకు సౌకర్యాలు కల్పించడం లేదని.. పది మందికి ఒకే బాత్ రూం, ఏడుగురికి ఒక టాయిలెట్, 50 మందికో వార్డెన్ ఉండాలనే నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోలేదని పిటిషనర్ తరపు లాయర్ వాదించాడు.

జేఈఈ మెయిన్స్ తేదీలు ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ మధ్య నిర్వహించబోతున్నట్టు వెల్లడించింది. దీంతో పాటే మే 5న నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ (నీట్-యూజీ), మే 15-31 తేదీల మధ్య కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ), మార్చి 11-28 మధ్య సీయూఈటీ-పీజీ, జూన్ 10-21 మధ్య యూజీసీ-నెట్ పరీక్షలను నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారంగానే ఉంటాయని పేర్కొంది. అయితే, సమగ్ర వివరాలతో కూడిన షెడ్యూల్లు ఎన్టీఏ విడుదల చేయాల్సి ఉంది. 2021 నుంచి జేఈఈ మెయిన్స్ పరీక్ష కోవిడ్ కారణంగా ఆలస్యమవుతూ వస్తోంది. గత ఏడాది మాత్రం జనవరి, ఏప్రిల్ నెలల్లోనే నిర్వహించారు. అయితే, తేదీల ఖరారులో మాత్రం ఆలస్యమైంది. ఈ సంవత్సరం కోవిడ్ కన్నా ముందు మాదిరిగానే మూడు నెలల ముందే తేదీలను వెల్లడించారు.

మెయిన్స్ దరఖాస్తులు పెరిగేనా?

కోవిడ్ తర్వాత దేశవ్యాప్తంగా జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల వైపు విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో జేఈఈ మెయిన్స్ రాసే వారి సంఖ్య ప్రతీ సంవత్సరం తగ్గుతోంది. ఈ స్థానంలో రాష్ట్ర ఎంసెట్‌కు దరఖాస్తులు పెరుగుతున్నాయి. 2014లో జేఈఈ మెయిన్స్ రాసినవారి సంఖ్య 12.90 లక్షలుంటే, 2022లో ఈ సంఖ్య 9.05 లక్షలకు తగ్గింది.

2023లో మాత్రం ఈ సంఖ్య 11 లక్షలకు పెరిగింది. కోవిడ్ సమయంలో టెన్త్ పరీక్షలు లేకుండా ఉత్తీర్ణులైన వారి సంఖ్య ఎక్కువగా ఉండటం కూడా దీనికి కారణంగా చెబుతున్నారు. వాస్తవానికి మన రాష్ట్రం నుంచి 2014లో జేఈఈ రాసిన వారి సంఖ్య 2 లక్షల వరకూ ఉంటే, ఇప్పుడు 1.30 లక్షలకు పడిపోయింది.

రాష్ట్రంలో ఎంసెట్ రాసేవారి సంఖ్య 2018లో 1.47 లక్షలుంటే, 2022లో ఇది 1.61 లక్షలకు పెరిగింది. కాగా, గత రెండేళ్లుగా రాష్ట్రంలో హాస్టళ్లు పూర్తిస్థాయిలో తెరుచుకోవడం, జేఈఈపై దృష్టి పెడుతున్న వారి సంఖ్య పెరగడంతో ఈ సంవత్సరం కూడా జేఈఈ రాసే వారి సంఖ్య పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఎప్పుడు ప్రవేశపెడతారు: కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ఎప్పు డు ప్రవేశపెడతారన్న దానిపై ఇంతవరుకూ క్లారిటీ లేదని ఎంఎల్సి కవిత తెలిపారు. కేబినెట్లో మహిళా బిల్లును ఆమోదించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు ఒబిసి రిజర్వేషన్ బిల్లు పెట్టాలని గతంలో సిఎం కెసిఆర్ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంగా మహిళలకు కవిత అభినందనలు తెలిపారు. మోడీ ప్రభుత్వ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని, బిల్లులో పెట్టిన అంశాలపై మంత్రవర్గం స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు బిసి రిజర్వేషన్ బిల్లుపై తీర్మానం చేసి పంపుతామని స్పష్టం చేశారు. పాలసీ మేకింగ్లో మహిళలకు సముచిత స్థానం ఉండాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోడీకి సిఎం లేఖ రాశారన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును బిఆర్ఎస్ ఆమోదిస్తుందన్నారు. ఈ బిల్లుతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతోందని, మోడీ ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలని, దీన్ని దాయాల్సిన అవసరం లేదని కవిత స్పష్టం చేశారు.

జనంలోకి కాంగ్రెస్ పెద్దలు

- కాంగ్రెస్ హామీల ఇంటింటి ప్రచారం
- వెంట నడిచిన ఆశావహులు

సిద్దిపేట, సెప్టెంబర్ 19. మనం న్యూస్ ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పెద్దలు జనం బాటపట్టారు. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతూ జాతీయ స్థాయి నేతలనుతెలంగాణలోని నియోజకవర్గాల్లోకి పంపించారు. సిడబ్ల్యూసి సమావేశాలకు హైదరాబాద్ వేదిక కాగా సమావేశాలకు వచ్చిన వారంతా తమవంతు బాధ్యతగా ఒక్కో నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అధికారంలోకి వస్తే ముమ్మాటికీ అమలు చేస్తామని, ఒక్కసారి దీవించాలంటూ అభ్యర్థించారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట నియోజకవర్గంలో సిడబ్ల్యూసి సభ్యులు, పంజాజ్ పిసిసి అధ్యక్షులు అమరేందర్ సింగ్ రాజా, హుస్నాబాద్ నియోజకవర్గంలో సిడబ్ల్యూసి సభ్యులు మోహన్ ప్రకాష్, దుబ్బాక నియోజకవర్గంలో దాద్రానగర్ పిసిసి అధ్యక్షులు మహేష్‌శర్మలు విస్తృతంగా పర్యటించారు. సోనియాగాంధీ స్వయంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను ముమ్మాటికీ అమలు చేస్తామని, ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అభ్యర్థించారు. వినాయక చవితి రోజున ప్రచారానికి సిడబ్ల్యూసి సభ్యులు వచ్చినప్పటికీ రాబోయే ఎన్నికల్లో టిక్కెట్ కోరుకున్న వారంతా వెంట నడవక తప్పలేదు. కాంగ్రెస్ ఆశావహులంతా సిడబ్ల్యూసి సభ్యులకు ప్రత్యేక స్వాగతం పలుకుతూ తమదైన మార్కును చూపే ప్రయత్నం చేశారు. సిద్దిపేటలో పోటీలో ఉన్న వారంతా ఒకరికొకరు తమ స్టైల్‌ను ప్రదర్శిస్తే హుస్నాబాద్‌లో ఏకంగా రెండు వర్గాలు గొడవపడ్డారు. దుబ్బాకలో శాంతియుతంగా సిడబ్ల్యూసి సభ్యుల ప్రచార కార్యక్రమం ముగిసింది. జనం బాట పట్టిన కేంద్ర కమిటీ సభ్యులంతా ఒక వైపు ఆరు గ్యారంటీలను వివరిస్తూనే మరో వైపు అభ్యర్థులంతా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచనస్థాయిగా సూచించారు. అధికారమే లక్ష్యంగా ఢిల్లీ పెద్దలు రాష్ట్ర నాయకత్వంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న క్రమంలో ప్రతి నియోజకవర్గము కాంగ్రెస్ కైవసం కావాలన్నదే లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసిన వారు ఎవ్వరైనా టిక్కెట్ ఆశించడంలో తప్పు లేదని, అయితే కొన్ని సమీకరణాలు, పెద్దల అభిప్రాయాల మేరకు టికెట్ల కేటాయింపు జరుగుతుందని, అలాంటప్పుడు ప్రతి ఒక్కరు అభ్యర్థిగానే భావించి క్షేత్ర స్థాయిలో తిరిగినపుడే అనుకున్న లక్ష్యం నెరవేరే అవకాశం ఉంటుందన్నారు. ఏది ఏమైనా కేంద్ర కమిటీ సభ్యులు జనం బాట పట్టడంతో గ్రామీణ స్థాయి కార్యకర్తల్లో కాంగ్రెస్ బలం పుంజుకుందని, ఆరు గ్యారంటీలు అధికారంలోకి తీసుకువస్తాయన్న భరోసా వ్యక్తం చేస్తున్నారు.

కరాటే పోటీలో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: ఇటీవల సిద్దిపేటలోని ఎస్.ఆర్.కె పాఠశాలో జే.కె.ఏ.ఐ. కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు జే.కె.ఐ. న్యాయ నిర్ణేత రాపోలు సుదర్శన్ కిహన్, కట, స్పారింగ్, కుమితేతోపాటు పలు విభాగాల్లో పరీక్ష నిర్వహించారు. ఇందులో 60 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఆరెంజ్, గ్రీన్‌తోపాటు పలు బెల్టులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్, భవాని, సువితరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు కరాటే విద్యను నేర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతోపాటు తమను తాము ఏదైన ఆపద ఎదురైతే రక్షించుకోగలిగే ఆత్మస్థైర్యం లభిస్తుందన్నారు. అదేవిధంగా సమాజంలో అమ్మాయిలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడానికి కరాటే ఎంతో అవసరమన్నారు. అనంతరం కరాటే మాస్టర్ మధు చేతుల మీదుగా శిక్షణ పొంది బ్లాక్ బెల్ట్ పొందిన విద్యార్థులు గాయత్రి, అద్విక్, దుర్గా ప్రసాద్, ఎస్‌జిఎఫ్ జిల్లా లెవల్ కబడ్డీలో ఎంపిక కావడం పట్ల మాస్టర్ మధు వారిని శాలువాతో సత్కరించారు.

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలి

- మైనర్లు వాహనాలు నడపవద్దు
- సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కారణం లేని మరణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమేనని, రోడ్డుకు ఇరు వైపులా ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు, సలహాలు, సూచనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లు వాహనం నడిపినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న ముదిరాజ్‌లు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: ముదిరాజ్ హక్కుల కోసం ముదిరాజ్‌లు నిర్వహించిన ముదిరాజ్ మహార్యాలీ విజయవంతం అయినందుకు జిల్లా ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్తులో అసెంబ్లీ సీట్లు కేటాయించే పార్టీలు ముదిరాజ్‌లకు రాజకీయ వాటా కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని వారు భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగె ప్రశాంత్, పుల్లూరు సుధాకర్, ఏదుల నర్సింలు, తోడెంగుల నవీన్, సిద్ధరబోయిన శ్రీనివాస్, తాటికొండ రమేష్, మేడికాయల వెంకటేశం, స్వామి, వెంకటేశ్వర్లు, పడిగె లింగం తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

- మాజీ ఎంపి వినోద్‌కుమార్‌కు వినతి

చేర్యాల, సెప్టెంబర్ 19. మనం న్యూస్: చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌లు మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో కొంత సిద్దిపేట జిల్లా పరిధిలో నాలుగు మండలాలు ఉండడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. చేర్యాల, కొమురవెల్లి మండలాలు సిద్దిపేట రెవెన్యూ డివిజన్ కింద ఉండడం, దూల్మిట్ట, మద్దూరు మండలాలు హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉందన్నారు. అలాగే చేర్యాల మండలాలకు కోర్టు పరిధి సిద్దిపేట కాగా రెండు మండలాలు హుస్నాబాద్ కోర్టుకు కేటాయించారన్నారు. వ్యవసాయ సంబంధిత కార్యాలయం గజ్వేల్‌కు కేటాయించడం జరిగిందని, దాదాపు మండల కేంద్రాల నుండి 50 కి.మీ.ల ప్రయాణించాల్సి వస్తుందన్నారు. చేర్యాల తాలూకాగా ఉన్నప్పుడు అన్ని ఇక్కడే జరిగేవన్నారు. ఇప్పటికైనా వారు చొరవ తీసుకొని చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేలా చూడాలని వారు కోరారు. ఈమేరకు మాజీ ఎంపి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

కుటుంబ పాలనకు చరమగీతం

- కేసీఆర్‌కు బైబై... కాంగ్రెస్ హైహై
- ముమ్మాటికీ కాంగ్రెస్‌దే విజయం
- పంజాబ్ పిసిసి అధ్యక్షులు అమరేందర్‌సింగ్ రాజా

సిద్దిపేట, సెప్టెంబర్ 19. మనం న్యూస్ ప్రతినిధి: అవినీతిలో కూరుకుపోయిన కుటుంబ పాలనకే పరిమితమైన బిఆర్ఎస్ ఇక ఇంటికి పోయే రోజులు ఎంతో దూరంలో లేవని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పంజాబ్ పిసిసి అధ్యక్షులు అమరేందర్‌సింగ్ రాజా అన్నారు. మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత్రి ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అమరేందర్‌సింగ్ రాజా మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ జనం సర్కార్ కాదని, కుటుంబానికి పరిమితమైన సర్కార్ అన్నారు. అత్యంత కీలకమైన పదవులను కుటుంబంలోని వారికే ఇచ్చి ప్రాధాన్యతలేని పదవులను మిగిలిన వారికి ఇచ్చారన్నారు. విచ్చలవిడి అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయన్నారు. మైనింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కాళేశ్వరం మాఫియాతో లక్షల కోట్ల రూపాయలను జేబుల్లో నింపుకుందన్నారు. గత ఎన్నికల్లో ప్రకటించిన నిరుద్యోగ భృతి ఏమైందని, గిరిజన బంధు ఊసే లేదని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షల గ్రాంట్ ఏమైందని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు ఎక్కడ అని ప్రశ్నించారు. నాడు సర్ప్లస్ రాష్ట్రంగా విడిపోయిన తెలంగాణ నేడు కనీసం ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితిలో లేదని, ఇంకా నమ్మితే కేసీఆర్ కుటుంబం తెలంగాణను తాకట్టు పెట్టినా అందులో ఎటువంటి అనుమానమూ లేదన్నారు. ఇష్టారీతిన జీఓలను ప్రకటించడం, వాటిని మాయం చేయడం ప్రభుత్వానికి పరిపాటేనని సాక్షాత్తు హైకోర్టే వందల సంఖ్యలో జీఓలు మాయమయ్యాయని చెప్పిందని, బండారం బయటపడుతుందన్న ఉద్దేశంతో సమాచార శాఖ కమీషన్‌ను కూడా నియమించలేదన్నారు. మద్యం, కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్న సొమ్ములో సగభాగమైనా రైతుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన పాపాన పోలేదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో అవినీతికి ఎలా పాల్పడిందో అందరికీ తెలుసన్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు ఒక్కసారి చూడాలన్నారు. ప్రతి పేదవాడికి వంద రోజుల పని దినాలు కల్పిండచం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం, నిరుద్యోగ భృతిని రూ. 4 వేలు ఇవ్వడం, మహిళలకు ఉచిత ప్రయాణం, రైతుల నుండి ఒక లీటర్‌కు రూ. 80 నుండి రూ. 100లకు పాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ సర్కార్‌కు బైబై చెప్తూ కాంగ్రెస్‌కు హై హై పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, తాడూరి శ్రీనివాస్ గౌడ్, మర్కంటి భవాని రెడ్డి, పూజల హరికృష్ణ, లక్కకరసు సూర్యవర్మ, గూడూరు శ్రీనివాస్, ఇమామొద్దీన్, జిల్లా కాంగ్రెస్అ ధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, మార్క సతీష్ గౌడ్, వంగరి నాగరాజు, చొప్పదండి చంద్రశేఖర్, కలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో చాగంటి ప్రవచనాలు

- ఈనెల 30 నుండి అక్టోబర్ 2 వరకు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు
- కరపత్రం విడుదల చేసిన ఉత్సవ కమిటీ ప్రతినిధులు

సిద్దిపేట, సెప్టెంబర్ 19. మనం న్యూస్ ప్రతినిధి: సరస్వతీ పుత్రుడు, ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర్‌రావు ప్రవచనాలు సిద్దిపేటలో జరగనున్నాయని సిద్దిపేట ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు మానవీయ విలువలు అనే అంశంపై అద్భుత ప్రవచనాలు జరగనున్నాయని, సిద్దిపేట జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నాడు స్థానిక రావిచెట్టు హనుమాన్ దేవాలయం భవనంలో చాగంటి ప్రవచనాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొర్తివాడ లక్ష్మణ్, ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు చాగంటి ప్రవచనాలు ఉంటాయన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చాగంటి ప్రవచనాలను ఇప్పటి వరకు ఆయా మాధ్యమాల ద్వారా మాత్రమే వీక్షించామని, ఇప్పుడు స్వయంగా వినే భాగ్యం రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ప్రతి రోజు సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు చాగంటి ప్రవచనాలు, అంతకుముందు రెండు గంటల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రవచనాల తదుపరి అల్పాహార వితరణ ఉంటుందన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆహ్వానం మేరకు చాగంటి ఎంతో బిజీగా ఉన్నప్పటికీ 'మానవీయ విలువలు' అనే అంశంపై ప్రవచించడానికి సిద్దిపేటకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు రమేష్, గందె ఎల్లేశం, పోశెట్టి శ్రీకాంత్, గుడాల శ్రీకాంత్, అనిల్ శ్రీను, యాద శ్రీనివాస్, ఎ. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై అనుమానాలు తీర్చాలి

- గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్వహణ సరిగ్గా లేదు
- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఫైర్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీపై సిద్దిపేట అర్బన్ మండలంలోని రైతులకు అనుమానాలు నివృత్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిద్దిపేట అర్బన్ మండల ప్రజాప్రతినిధులు మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఫైర్ అయ్యారు. లక్ష రూపాయల రుణమాఫీ జరిగిన రైతులు ఎంతమంది రుణమాఫీ సంబంధిత వివరాలు ఏమిటనే విషయాన్ని ప్రజాప్రతినిధులు అడిగితే బ్యాంకు అధికారులు కానీ వ్యవసాయ శాఖ అధికారులు కానీ క్లారిటీ ఇవ్వడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకు అధికారులు చులకనగా చూడడం సరికాదని, ప్రభుత్వం మాఫీ చేసిన డబ్బులకు ఖచ్చితంగా జవాబు ఇవ్వాల్సిందేనన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంలో నీటి సరఫరా శాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, గ్రామాల్లో నెలల తరబడి వాటర్ ట్యాంక్‌లు శుభ్రం చేయకపోవడం వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ, పంచాయతీ శాఖ, శిశు సంక్షేమ శాఖ, ఐకేపి, ఆర్టీసి, రెవెన్యూ సంబంధిత శాఖలపై చర్చ జరిగింది. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలనుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సానుకూలంగా స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు తెలిపారు.

– స్పష్టత లేని అధికారులు

సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖలపై చర్చ జరుగుతున్న సమయంలో హాజరైన అధికారులు శాఖకు సంబంధించిన వివరాలు చెప్పడంలో స్పష్టత కనిపించలేదు. ఏదో మాట్లాడాలి కాబట్టి రెండు మాటలు మాట్లాడి వెళ్లిపోయినట్లుగా అనిపించింది. భవిష్యత్తులో జరిగే సర్వసభ్య సమావేశానికైనా పూర్తి వివరాలతో అధికారులు వచ్చి క్లారిటీగా మాట్లాడితే బాగుంటుందని ప్రజాప్రతినిదులు చర్చించుకోవడం కనిపించింది. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి అల్లం ఎల్లం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి కమలాకర్‌రావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

- తొమ్మిదవ రోజుకు చేరిన సమ్మె

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదురొకంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు ,యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, సిఐటియు జిల్లా నాయకులు రవికుమార్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం సిద్దిపేటలో చేస్తున్న సమ్మె స్థలం నుండి బిజేఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వాలు చేపట్టిన అన్ని పథకాల్లో అంగన్‌వాడి టీచర్లు, వర్కర్ల సేవలు వినియోగించుకున్న ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడంలో ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. అందరికీ కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి నడిపించాలని ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలు జరిపి అంగన్‌వాడి టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

డల్లాస్‌లో నేడు దేవుని వాక్యమునందించనున్న డా.జాన్ వెస్లీ

శ్రీనగర్ కలనీ, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : నేడు బుధవారం టెక్సాస్‌లోని డల్లాస్ నగరంలో గ్రేస్ జనరేషన్ చర్చిలో జరిగే రివైవల్ మీటింగ్‌లో దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ దేవుని వాక్యమును అందించి ప్రతి ఒక్కరి నిమిత్తం ప్రార్థించెదరని, డల్లాస్ నగర పరిసర ప్రాంతాల్లో ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొనవలసినదిగా నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరములకు రెవరెండ్ జోసఫ్ గెడ్డం ని సంప్రదించాలని తెలిపారు.

గణపతి విగ్రహం పెట్టాలంటే దరఖాస్తు తప్పనిసరి

- ప్రజలకు ఎస్సై గట్ల సుధాకర్ సూచన

టేకుమట్ల, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎస్సై గట్ల సుధాకర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు గణపతి విగ్రహం పెట్టదల్చుకుంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు అదేవిధంగా విగ్రహం పెట్టే స్థలము యొక్క యజమాని అ నుమతి, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ వారి అనుమతి తీసుకోవా లని తెలియజేశారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు ప్రదేశ ము, విగ్రహం ఎత్తు, అనుమతి పేపర్లు, ఉత్సవాల కమిటీ మెంబర్ల పేర్లు, వారి యొక్క సెల్ నెంబర్లు, నమోదు చేసుకొని ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని పోలీస్ స్టేషన్ వచ్చి ఇవ్వాలని తెలిపారు.

వాడ వాడన కొలువుదీరిన గణనాథులు

- అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు
- అర్ధరాత్రి వరకు ఆసీనులైన గణనాథులు

జనగామ, సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా ఊరురా వాడ వాడ గణనాథులు కొలువుదీరారు. జిల్లా కేంద్రంలోని వనిత క్లబ్ ఆధ్వర్యంలో మటితో తయారుచేసిన గణనాథులను ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని పలుచోట్ల నిర్వహించిన గణేష్ మండపాల వద్ద అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జనగామ జిల్లా పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ సూచనలు సలహాలు ఇస్తున్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతి నగర్ జిఎంఆర్ కాలనీ బాలాజీ నగర్ అంబేద్కర్ నగర్ నెహ్రూ పార్క్ ఆలయాల వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవా అలలో భాగంగా మంగళవారం రెండవ రోజుగా గణనాథుడు పూజనందుకున్నాడు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలు వ్యాపార కేంద్రాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో జ్యోతి నగర్ గణేష్ మండపాల నిర్వాహకులు నిర్వాహకులు శశి రాజు, శివ రాములు, శ్రీధర్ రెడ్డి చంద్రయ్య జిఎంఆర్ కాలనీలోని సాన్ మరియా సెంట్ మేరీస్ ఏకశిలా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు శ్యామల దినేష్ రెడ్డి చోటు సోను, బండి స్వికత్ రెడ్డి మాలోతు సోను యశ్వంత్ నూకల టింకు రెడ్డి లు పండుగల ప్రాధాన్యత అందరికి తెలిసే విధంగా నిర్వహించిన గణేష్ ఉత్సవాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

గొల్ల కురుమల కమ్యూనిటీ హాల్‌కు 10 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

హసన్‌పర్తి, సెప్టెంబర్ 19, మనం న్యూస్: హసన్‌పర్తి మండలంలోని జయగిరి గ్రామానికి చెందిన గొల్ల కురుమలకు మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ గొల్ల కురుమల సంగం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పది లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమల సంఘం అధ్యక్షులు కొంగంటి మొగిలి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో గొల్ల కురుమలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్ వర్ధన్నపేట శాసనసభ్యులు రమేష్ కు కతజ్ఞతలు తెలిపారు. గొల్ల కురుమల సంఘం కమ్యూనిటీ భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో గొల్ల కురుమల అందరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జయగిరి సర్పంచ్ బొల్లవేణి రాణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పంజాల కుమారస్వామి, ఉప సర్పంచ్ ఎలిమి రమేష్, వార్డు సభ్యులు కొంగటి రాజు, కుమారస్వామి ,అనిల్, గోపి కొమురయ్య, ప్రభాకర్, లింగయ్య ,కసరబోయిన సుభాష్, కొంగటి బొందయ్య, కొంగటి బాలరాజు, ఈద నరసయ్య, వెంకటయ్య, అంజయ్య నన్న బొయిన కుమార్ తథాలు పాల్గొన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ అవార్డుకి ఎంపిక

- సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మెన్ గోపాల్‌రెడ్డి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఎస్ఆర్ఎఫ్ గత 19 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజ శ్రేయస్సే ధ్యేయంగా విశేష కషి చేస్తున్న కవులకు, ,కళాకారులకు, రచయితలకు, విద్యావేత్తలకు, డాక్టర్స్‌కి, ప్రజల మన్ననలు పొందిన పోలీసులకు, సినీ కళాకారులకు, యువజన సంఘాలకు, రక్తదాతలకు, యూనివర్సిటీ, నిట్ ప్రొఫెసర్‌కి స్వచ్ఛంద సేవా సంస్థలకు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి, నిట్ డైరెక్టర్‌కి ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులకు జిల్లా రాష్ట్రస్థాయి పురస్కారాలతో గౌరవించాలన్న గొప్ప ఆశయంతో ప్రతి ఏటా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని సత్కరిస్తుంది శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ అందులో భాగంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20 వ వార్షికోత్సవం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొనిలి ప్రముఖ విద్యావేత్త ఏది తనంత తానై నీ దరికి రాదు శోధించి సాధించాలి అన్న శ్రీశ్రీ మాటలను నిజం చేస్తూ నర్సంపేట నగరంలో సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌ను స్థాపించి ఎంతోమంది ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, ఇతర సిబ్బందికి జీవనోపాధిని కల్పిస్తూ తెలంగాణలో అన్ని పాఠశాలలకు, కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తూ అన్ని పోటీ పరీక్షలలో సత్తా చాటు తూ, విద్యార్థిని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఎక్కడా కాంప్ర మైజ్ కాకుండా అందరి మన్ననలను పొందుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, తాను విద్యా పరంగా చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్ర భుత్వాలు మరియు ఇతర సంస్థలు ద్వారా అనేక అవార్డులు పొందినటు వంటి వ్యక్తి శ్రీ కంది గోపాల్ రెడ్డిని ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ సర్వేపల్లి రాధాకష్ణన్ అవార్డుకి ఎంపిక చేసినట్లు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్ తెలిపారు. ఇట్టి అవార్డును శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20 వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈనెల 24న ఖమ్మంలో నిర్వహించే కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్పోర్ట్ మినిస్ట ర్ పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయను న్నట్లు తెలిపారు.

గీత కార్మికులారా హక్కుల సాధనకు రండి కదలి రండి

- హలో గీతన్న చలో హైదరాబాద్.. మహాధర్నాను జయప్రదం చేయండి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికష్ణ గౌడ్

హనుమకొండ, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 22 వ తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో గీత కార్మికులకు సంఘీభావంగా బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని గోపా కార్యాలయంలో హనుమకొండ జిల్లా గోపా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికష్ణ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది మంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరిగి శాశ్వత అంగవైకల్యం సంభవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని, వత్తిలో ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టి మోకులు తక్షణమే ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోపా కార్యదర్శి తాలపెల్లి సురేష్ గౌడ్, చింత రమేష్ గౌడ్, ఆత్మకూరు ఎంపీపీ రజనీకాంత్, హనుమకొండ జిల్లా కేజీ కేయస్ ఉపాధ్యక్షుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్పూర్‌లో కొలువుతీరిన గణనాథులు

- ఊరు వాడలో ఉత్సవాలు
- పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు పలువురు వ్యాపారస్తులు

స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో కొలువుతీరిన గణనాథుల మండపాలను పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని వినాయకుని పూజలు నిర్వహించారు గ్రామాలలో వార్డులలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని మోడల్ కాలనీలో తిరుమల కిరాణం వద్ద ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాలలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహించారు. శ్రీకాంత్, అక్కెనపల్లి అంజయ్య, ఏదునూరి రమేష్, గోపగోని వెంకటేష్ ప్రత్యేక పూజలు చేశారు. గేటు వద్ద వ్యాపారస్తులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాల్ని నిర్వహించారు అదేవిధంగా శివునిపల్లి విశ్రాంతి భవనం వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించి పూజలు నిర్వహించారు. తాటికొండ, ఇప్పగూడెం, శివుని పెల్లి, చాగల్లు, కొత్తపెల్లి, నెమలికొండ, సముద్రాల, తాన దార్‌పెల్లి గ్రామాలతో పాటు తండాలలో పెద్ద ఎత్తున వినాయక ఉత్సవాలను నిర్వహించారు. మండపాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు తొమ్మిది రోజులు జరిగే ఈ కార్యక్రమాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలి

- వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలి
- జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

జనగామ, సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి: మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జనగామ పట్టణంలోని మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఎరువుల బస్తాలను పిఓఎస్ ఈ- పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు. ఈ మి షన్‌లో ఉన్న బ్యాలెన్స్ ఎరు వుల వివరాల ప్రకారం షాపులో ఉండాలని సూచిం చారు, ప్రభుత్వ ని బంధనల ప్రకారం ఎరువులను విక్ర యించాలని లేనిపక్షంలో సంబంధిత డీలర్స్ షాపు యజమానులపై చట్టప రమైన చర్యలు తీసుకుం టామని ఆ యన హెచ్చరించారు. జిల్లాలోని వ్యవ సాయ శాఖ అధికారులు నిరంత రం ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో రైతుల కు సరిపడా యూరియా ఎరువులు అందుబా టులో ఉన్నాయని తెలిపా రు. ఈ తనిఖీల్లో ఆయన వెంట జిల్లా వ్యవసా య శాఖ అధికారి వినోద్ కుమార్, ఏడిఏ భినా తదితరులు ఉన్నారు.

ఘనంగా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : కనకదుర్గ కాలనీలో కడియం శ్రీహరి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ చింతకుంట్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మాజీ మార్కెట్ చైర్మన్ సిహెచ్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు ఆరోజు రెండు పర్యాయాలు మార్కెట్ చైర్మన్గా రైతులకు అనేక సేవలు అందించారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకునిగా ఎదిగి నాకు తోడునీడగా ఉంటున్నటువంటి ఆయన ఆరోగ్యంతో ఉండాలని కుటుంబంతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలంటూ ఆయన అన్నారు. జన్మదిన వేడుకల కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని తయారు చేసిన విద్యార్థి

- ప్రశంసించిన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : పర్యావరణ పరిరక్ష ణకు ఓ విద్యార్థి సంకల్పించాడు. తన కు ఆలోచన వచ్చిందే తడువుగా మ ట్టిని సేకరించి అచ్చం వినాయకుడిని తయారు చేసి తన ప్రతిభను చాటుకు న్న విద్యార్థి ఉదంతం ఇది. చెన్నారా వుపేట మండల కేంద్రానికి చెందిన కుండె రిషి కుమార్ అనే విద్యార్థి నర్సంపేట పట్టణంలోని గీ తాంజలి డిజి స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు పర్యావరణాన్ని పరిరక్షిద్దాం, మట్టి గణపతిని పూజిద్దాం, అని పర్యావరణ పరిరక్షకులు, మేధావులు, ఉపాధ్యాయులు ప్రతీ వినాయక చవితి సందర్భంగా చెబుతున్న మాటలు ఇవి. మ న భక్తి శ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణ తన బాధ్యత గా విద్యార్థి రిషికుమార్ సోమవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టితో వినాయకుడిని తయారు చేసి సాయంత్రం పిల్లలు శ్రేద్ధ, రీషాన్, చెరన్ స్వీటీ పిల్లలతో కలిసి పూజలు ర్పహించారు. కాగా పర్యావరణ పరిరక్షణ రక్షణ కు రిషికుమార్ మట్టి వినాయకుడిని తయారు చేసి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థి రిషికుమార్ ను గీ తాంజలి విద్యా సంస్థల చ్కెర్మన్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు.

50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : మానవత్వం చాటుకున్న జంగిటి విద్యనాథ్ మంగళవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో దళిత కుటుంబానికి చెందిన కొల్లూరు యాదగిరి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి 2 అల్వాల రాధా ఎల్లయ్య, వార్డు సభ్యులు దిడ్డిగ రమేష్, నాయకులు మిల్లాపురం సిద్ధులు, కంటెం కరుణాకర్, కొల్లూరి రవి, గంధ మల్ల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై నాయకత్వం నచ్చి చేరికలు

- ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కోనాపురం కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, మనం న్యూస్: చెన్నారావుపేట మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీల నుండి భారాసలోకి చేరుతుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది. చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన మూడు కుటుంబాలు ఎంపిటిసి గుండాల మహేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు కషి చేశానని, కోనాపురం గ్రామానికి గత పాలకుల కంటే అధికంగా నిధులు మం జూరు చేయించానని, పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కేసీఆర్ దేనని అన్నారు. పార్టీలో చేరిన వారిలో జంపాల శ్రీనివాస్, నాంపల్లి అనిల్,కళ్లెపు రేణుక, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి. రఫీ, ఎంపిటిసిలు గుండాల మహేందర్, దారావతు శ్రీనివాస్, రైతు బంధు సమితి గ్రామక న్వీనర్ బాణపురం రాజేందత్, అమీనాబాద్ పిఎసిఎస్ డైరెక్టర్ అనుముల రవి, నాయకులు పున్నం నర్సయ్య, రమేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన గణపతి నవరాత్రులు

- మండలంలో నవరాత్రుల సందడి

నర్మెట, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి వినాయక చతుర్థి పురస్కరించుకొని గ్రామ గ్రామాన పలు యోజన సంఘాలు భక్తులు సోమవారం ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. తొమ్మిది రోజులు ప్రసాదాలు పండ్లు, పూలు, అలంకరణలతో స్వామికి నిర్వహించే పూజలతో మండలంలో సందడి వాతావరణం నెలకొంది గణపతి ముందు భాగంలో ఏర్పాటు చేసిన శివపార్వతులు మూర్తుల విగ్రహాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ క్రమంలో కలకత్తా కళాకారులచే ఏర్పాటు చేయించిన కాణిపాకం గణపతి వెల్దండలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన గణనాథులకు బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జరావత్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక లడ్డులను అందజేశారు. కాగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

కార్నర్‌స్టోన్ చర్చ్‌లో జరిగిన రివైవల్ మీటింగ్



శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 19, మనం న్యూస్ : 2023 సెప్టెంబరు 15న చికాగోలోని కార్నర్‌స్టోన్ చర్చ్‌లో జరిగిన రివైవల్ మీటింగ్‌లో డ్కెవజనులు డా. జాన్‌వెస్లీగారు ప్రత్యేక సందేశాన్ని అందించి ప్రతి ఒక్కరి నిమిత్తం ప్రార్థించారు. అనేకమంది ఈ మీటింగ్‌లో పాల్గొని దేవుని వాక్యం ద్వారా దీవెన పొందుకున్నారు. మీటింగ్‌ను నిర్వహించిన పాస్టర్ శ్యామ్ తిమోతి గారికి కతజ్ఞతలు. ఈ నెల 27 వరకు జాన్‌వెస్లీగారు అమెరికాలోని ఆయా ప్రాంతాల్లో దేవుని వాక్యం అందించనున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

- ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు సంగీ రవీ

టేకుమట్ల, సెప్టెంబర్ 19, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవపేట గ్రామంలో కొలుగూరి రవీందర్ ఇటీవల మతి చెందగా సోమవారం మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు సంగి రవీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించి ఎల్లవేళలా మీ కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసా కల్పించారు.

ప్రతి యువత తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ప్రముఖ సినీ నటుడు, వికారాబాద్ జిల్లా స్వీప్ ఐకాన్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పిలుపు

వికారాబాద్ ,సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి: ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్క యువత తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రముఖ సినీ నటుడు, వికారాబాద్ జిల్లా స్వీప్ ఐకాన్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వీప్‌లో భాగంగా ఓటరు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ. మన భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మంచి నాయకున్ని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల రోజు ప్రతి ఒక్కరూ తమ వాట్సాప్ స్టేటస్ ద్వారా ఓటు వినియోగంపై మెసేజీలను పొందుపరచాలని సూచించారు. యువత వచ్చే ఎన్నికలలో క్రియాశీలక పాత్ర వహించాలని, ప్రజల ప్రయోజనాన్ని కోరుకునే నాయకున్ని ఎంచుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నతాధికారులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మంచి వాతావరణంతో కూడుకున్న వికారాబాద్ ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ..రాబోవు ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొని దేశంలోనే వికారాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద రాక్షసుడు డబ్బు, మద్యం అని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికలలో నిర్భయంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరు ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని వారందరూ చివరి రోజైన ఈ రోజే ఓటరుగా నమోదై మన గ్రామం, మన ప్రాంత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటింగ్ లో పాల్గొనాలని ఆయన అన్నారు. జిల్లాలో గత ఎన్నికలలో 76 శాంతం ఓటింగ్ పోలింగ్ జరిగిందని, ఈసారి ఎన్నికలలో 90 శాంతం పోలింగ్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. వచ్చే మూడు నెలలలో ఎన్నికలు ఉన్నందున ప్రతి ఒక్కరు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు విజయ కుమారి, శ్రీనివాసరావు, స్వీప్ నోడల్ అధికారి కోటాజి, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూర్ బిడ్డ స్థానిక బిడ్డను గెలిపించాలి

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- బషీరాబాద్ మండలంలో ముక్తకంఠంతో పైలెట్‌కి జై

బషీరాబాద్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజు పైలెట్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో ముందుగా ఏకాంబరి రామలింగేశ్వర దేవాలయంలో పూజలు ముగించుకొని ఇస్మాయిల్పూర్, నీళ్లపల్లి, జలాల్ పూర్ మైల్వార్ ఎక్మాయి, మంతన్ గౌడ్, జీవన్గి క్యాద్గిర పలు గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయులను కలిసిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో కాక రాష్ట్రంలో నెంబర్ వన్ గా అభివృద్ధి గా దూసుకు వెళ్తుందని అదేవిధంగా తాండూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధితో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు తాండూర్ నియోజకవర్గంలో ఎటువంటి గ్రూపులు లేకుండా ఒకటే బీఆర్ఎస్ పార్టీ అందరం కలిసికట్టుగా పనిచేసి తాండూర్ బిడ్డగా మీ బిడ్డగా నన్ను రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడమైనది. ఎవరో తాండూర్ లో నాన్ లోకల్ అభ్యర్థిగా నిలబడడం జరుగుతుంది వారిని మనం చిత్తుగా ఓడించాలని అన్నారు ఎప్పుడైనా ఇంటి వాడి ఇంటి వాడే బయటివాడు బయటివాడే కాబట్టి నేను ఈ తాండూర్ బిడ్డను నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు, ఆయా గ్రామాల్లో పార్టీ కోసం పైలెట్ కోసం ఏకతాటిపై బీఆర్ఎస్ నాయకులు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారి మెజారిటీతో గెలిపించుకుంటామని అందరూ ఏకమై ముక్తకంఠంతో తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి కర్లం పురుషోత్తం సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, శ్రీశైల్ రెడ్డి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి మునీందర్ నర్సిరెడ్డి రెడ్డి వీరారెడ్డి సోమశేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరేందర్ రెడ్డి, దస్తయ్య గౌడ్ నరసింహులు అంజిలప్ప సుధాకర్ రెడ్డి శంకర్ రెడ్డి, నర్సిరెడ్డి రాము నాయక్, నవీన్ రెడ్డి, అశోక్ గౌతం,రజాక్, ముకుంద పాండు సొకరి మల్లప్ప సొకరి మహేందర్ రాములు అంజిలప్ప బసప్ప దేవేంద్రప్ప ఈ రప్ప మాదేవప్ప బుజ్జప్ప బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన జరగాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 19, మనం ప్రతినిధి: ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన జరగాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫామ్ - 6,7,8 ల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవో లు, తాసిల్దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని కళాశాలల్లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరిని వందకు వంద శాతం ఓటరుగా నమోదు చేయించాలని ఆదేశించారు. ఈరోజు నుండి ఆన్ లైన్ ద్వారా మాత్రమే నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఓటరు జాబితా నుండి చనిపోయిన, డూప్లికేట్ ఓటర్లను వారిని తొలగించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు అన్నింటిని ఈనెల 25 వరకు పరిష్కరించాలని, అలాగే జిల్లాకు కొత్తగా మంజూరైన వైద్య కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను గుర్తించి ఆన్ లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితాలో 90 సంవత్సరాలు ఆపైన వయసు గల వారిని క్షేత్రస్థాయిలో ఒకసారి పరిశీలించుకోని పక్కాగా ఓటరు జాబితాను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదన కలెక్టర్ లింగ్యా నాయక్, స్వీ ప్ నోడల్ అధికారి కోటాజి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె

- సంఘీభావం తెలిపిన బుస్స చంద్రయ్య

కోడంగల్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అంగన్వాడీ టీచర్లు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల తీపికబురు అందించినప్పటికీ వారు ససేమిరా ఒప్పుకోకుండా తమ డిమాండ్లను నెరవేర్చుకునేదాకా తగ్గేదేలేదదంటూ సమ్మె కొనసాగిస్తున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీఓ జారీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. కనీస వేతనం రూ.26వేల రూపాయల నెలజీతం ఇవ్వాలని వారు కోరుతున్నారు. అలాగే హెల్త్ కార్డులు అందివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో రిటైర్మెంట్ సమయంలో లక్షరూపాయల నగదు, రిటైర్మెంట్ తర్వాత ఆసరా పెన్షన్‌లు తమకు వద్దని, రిటైర్మెంట్ సమయంలో రూ.10లక్షల నగదు రూపాయలు అందించి, రిటైర్మెంట్ తర్వాత నెలజీతంలో సగం జీతం నెలపింఛన్‌గా ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ, అంగన్వాడీ సిబ్బంది అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

మహిళా బిల్లుతోనే మహిళా సాధికారత

- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వాణిశ్రీ

కొడంగల్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని కొడంగల్ వ్యవసాయ మార్కెట్ క మిటీ వైస్ చైర్మన్ ఆర్. వాణి శ్రీమధుసూధన్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదం పొందడం హర్షనీయమన్నారు. మహిళా బిల్లు తోనే మహిళల సాధికారత సాధ్యం అవతుందని అన్నారు. ఉ ద్యోగ ఉపాధి రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఖరా రు కానున్నట్లు ఆమె చెప్పారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన బి ల్లును, రాష్ట్రపతి ఆమోదం రాగానే మహిళలకు అన్ని రంగాల్లో అవకా శాలు ఎక్కువగా ఉంటాయన్నారు. భవిష్యత్తులో రాజకీయ రంగంలో మహిళలు మంచి పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కా ర్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూధన్ రావు యాదవ్ పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- హర్షం వ్యక్తం చేసిన వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత

తాండూర్ టౌన్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం గర్వించదగ్గ విషయమని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్ సాహు శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం రోజున తాండూర్ పట్టణంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా విభాగ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లు ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ బంటారం లావణ్య, తాండూర్ పట్టణ అధ్యక్షురాలు ఉమాదేవి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నాం

- బిఆర్ఎస్ పార్టీ ఒత్తిడి, పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు!
- మహిళా బిల్లును ఆమోదించడం సంతోషం యువ నాయకుడు దత్తాత్రేయ

తాండూర్, సెప్టెంబర్ 19. మనం న్యూస్ ; పార్లమెంటు మరియు చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం చాలా సంతోషకరమన్నారు.మహిళలు రాజకీయంగా ఎదగాలని ప్రయత్నం చేస్తున్న మహిళలకు మంచి అవకాశం అని చెప్పొచ్చు. మా కవితక్క అనుకున్నది సాధించిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు, మహిళా సాధికారత దిశగా ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక వరంగా మారనుందని, ఈ సందర్భంగా ఆయన మహిళా నాయకురాలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు 33%శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎంతో పోరాటం చేసిన కవితక్కకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తండ్రి కేసీఆర్ నేర్పిన పోరుబాటలో అడుగులు వేసిన కవితక్క, తండ్రి తెలంగాణ సాధించి ప్రజల గుండెల్లో నిలిస్తే, కూతురు కవితక్క మహిళా రిజర్వేషన్ కై గల్లీ నుండి ఢిల్లీ దాకా పోరాటం చేసి ఈరోజు మహిళా రిజర్వేషన్ బిల్లు సాధించి యావత్ భారత మహిళల గుండెల్లో చిరస్థాయిగా నిలిచర ని తాండూర్ నియోజకవర్గం జాగృతి కన్వీనర్ దత్తాత్రేయ జాగృతి తరపున శుభాకాంక్షలు తెలిపారు.

వైశ్య గర్జనకు అతిథిగా రావాలని భరత్ కుమార్‌కు ఆహ్వానం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): అక్టోబర్ 1న సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న వైశ్య గర్జనకు అతిథిగా విచ్చేయాలని కోరుతూ తెలంగాణ విజయ డైరీ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ గుప్తను తెలంగాణ భవన్‌లో కలిసి ఆహ్వానించిన వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్, వైశ్య గర్జన నిర్వాహక సారథి, తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త. ఈ కార్యక్రమంలో దిల్ సుక్ నగర్ షిరిడి సాయి సంస్థాన్ చైర్మన్ గుండా మల్లయ్య గుప్త, నంగునూరి రమేష్, నేలంటి మధు, బుక్కా ఈశ్వరయ్య, కోడుమూరు దయాకర్ ఉన్నారు.

కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్ నాయక్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కు చెందిన ధరావత్ శ్రీనివాస్ నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆసరా) ఫౌండర్, చైర్మన్ హబీబ్ సుల్తాన్ అలీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వినియోగదారుల హక్కులపై వారికి అవగాహన కల్పించి మోసపోకుండా ఉండేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వినియోగదారులు వారీ హక్కులు తెలుసుకోవాలని అన్నారు. వారికి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఫ్యూచర్ కిడ్స్ నుండి రేయాన్స్ రెడ్డి ఇందూరి 7 సంవత్సరాల గ్రేడ్ 2 నానక్రామ్గూడ హర్యానాలోని రోథక్లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ గ్రాప్లింగ్ ఛాంపియన్షిప్ 2023లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించి 22 కిలోల గి మరియు నో-గి విభాగంలో రెండు కాంస్య పతకాలను గచ్చిబ్లోని శ్రీ సుధాకర్ యాదవ్ మార్గదర్శకత్వంలో గెలుచుకుంది. ఒక ప్రసిద్ధ రెజ్లర్ మరియు కోచ్. దాదాపు 39 మంది చిన్నారులు 36 పతకాలు సాధించేందుకు తీవ్రంగా శిక్షణ పొందారు, తద్వారా ఓవర్ ఇండియా ర్యాంకింగ్లో తెలంగాణకు 3వ స్థానం లభించింది. తెలంగాణ గ్రాప్లింగ్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ జైపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ శ్రీ శ్రీధర్ మహంకాళి మరియు కోశాధికారి శ్రీ ఇస్మాయిల్ ఖురేషి ఈ బృందాన్ని అభినందించారు.

- ఎల్బీనగర్, సెప్టెంబర్ 19 (మనం న్యూస్)

పరిశుభ్రతను పక్కన పడేశారు

మార్పల్లి, సెప్టెంబర్ 19. మనం న్యూస్ : మండల పరిధిలోని దమస్తాపుర్ గ్రామంలో పరిశుభ్రత ఎక్కడ, ప్రభుత్వం గ్రామ పంచాయతీకి కేటాయించిన ట్రాక్టర్ కనుమరుగైంది మరికి వడకల మయంలో గ్రామం ఏర్పడ్డది అని గ్రామస్తులు మండిపడుతున్నారు ఉదయం రావాల్సిన చెత్త సేకరణ ట్రాక్టర్ రాకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది,పిచ్చి గడ్డి పెరగడంతో గ్రామంలో విష సర్పలు విస్తరిస్తున్నాయి పరిశుభ్రతకు స్థానం లేకుండా పోయింది విపరీతమైన దోమల బెడద ఉంది అని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్నో సార్లు పిర్యాదు చేసిన గ్రమస్తులపై దురుసుగా మాట్లాడటంతో కొంత మంది యువకులు మండల అధికారికి గ్రామంలో ఉన్న సమస్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు

ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, సెప్టెంబర్ 19. మనం న్యూస్: పరిగి మండలం నస్కల్ గ్రామంలో లక్ష్మమ్మ అనారోగ్యంతో నిన్న రాత్రి మరణించారు ఈ విషయము తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆమె అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షుడు పరశురాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరుకే ప్రభుత్వ జూనియర్ కళాశాల... అధ్యాపకులేరి ?

కోడంగల్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరుకు మాత్రమే కొనసాగుతుందని, కళాశాలలో సరిపడే అధ్యాపకులు లేరని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కళాశాలలో ఇప్పటికీ 50మంది విద్యార్థులు ప్రవేశం పొందారని, అధ్యాపకులు మాత్రం పూర్తి స్థాయిలో లేరన్నారు. ఈవిధంగా కొనసాగితే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని వెంటనే టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ని భర్తీ చేయాలని కోరారు. తక్షణమే నూతన కళాశాల భవనం నిర్మాణం చేపట్టాలని సూచించారు.

గణనాథుడు సేవలో చేసిన బిసి సెల్ నాయకులు

- పూజలు చేసిన రవిగౌడ్, అశోక్ గౌడ్

కోడంగల్, సెప్టెంబర్ 19. మనం న్యూస్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం బిసి సెల్ అధ్యక్షుడు రవిగౌడ్, అశోక్ గౌడ్‌లు మెట్లకుంట గ్రామంలో వినాయక విగ్రహం నెలకొల్పారు. ఈసందర్భంగా వారు కుటుంబ సమేతంగా పాల్గొని గణనాథుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, విఘ్నాలు తొలగించేసి, విజయాలు అందివ్వాలని, వినాయకుడి ని కోరుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పూజారి ప్రశాంత్, మండప నిర్వాహకులు భారత్, పవన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జానయ్య అక్రమించిన నా స్థలాన్ని నాకు ఇప్పించండి

- అయ్యా..... మంత్రి గారు జానయ్య మనుష్యులతో మాకు ప్రాణహాని ఉంది
- సూర్యాపేటలో విలేకరుల ముందు బోరున విలపించిన భూ బాధితుడు

సూర్యాపేట, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): డిసిఎంస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ భూ కబ్జాలు రోజుకొకటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గత నెల రోజులుగా ఆయన చేసిన భూ అక్రమణలతో సూర్యాపేట అట్టుడికి పోతుంది. సూర్యాపేట పరిసర ప్రాంతాలతో పాటు ఖమ్మం, కోదాడ, మహబూబ్‌నగర్, జనగాం, మహబూబాబాద్, దంతాలపలి, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి ఆయన బాధితులు పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు పెట్టిన విషయాన్ని తెలుసుకొని ఒక్కొక్కరు బయటకు వచ్చి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. తాజాగా సోమవారం మరో బాధితుడు ఎంఏ అజీజ్ జానయ్య ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని విలేకరుల ముందు వాపోయారు. జానయ్యయాదవ్ తన స్థలాన్ని అక్రమంగా లాక్కున్నాడని తన భూమిని నా స్థలాన్ని నాకు ఇప్పించి నాయ్యం చేయాలని మంత్రితో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీలను కోరారు. జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ రోడ్ నెంబర్ 7లో 500 గజాల స్థలాన్ని 2016లో వట్టె జానయ్యయాదవ్ సోదరుడు వట్టే కృష్ణ వద్ద ఆయన కొనుగోలు చేసినట్లు చెప్పారు. అట్టి డాక్యుమెంట నెంబర్ 9322/2016తో రికార్డు కూడా నమోదు అయినట్లు వెల్లడించారు. ఇందులో తనకు తెలియకుండా జానయ్య తన స్థలంలో 200 గజాలు స్థలాన్ని అక్రమణ చేసి చుట్టూ ప్రహరీగోడ కూడా నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఇదేంటని అడిగితే నువ్వు దిక్కున్న చోట చెప్పుకోమని అడ్డు తగిలితే తాము చంపడానికైనా వెనకాడబోమని బెదిరించినట్లు తెలిపారు. నాటి నుండి తాను ఆస్థలం వైపు వెళ్లలంటేనే భయం వేసిందన్నారు. ప్రస్తుతం అట్టి స్థలంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది మాంద్ర మల్లయ్య కుటుంబాన్ని జానయ్య నివాసం ఉంచినట్లు తెలిపారు. మల్లయ్యను నాస్థలం నాకు ఇవ్వాలని కోరితే జానయ్య త్వరలో బయటకు వస్తారని రాగానే మీఅంతు చూస్తామని పలుమార్లు చెదిరింపులకు గురి చేసినట్లు పేర్కొన్నారు. అస్యభ్య పదజాలతో దూషించారని తెలిపారు. అక్రమార్కులకు వణుకు పుట్టించాల్సిన ప్రముఖ న్యాయవాదులు కుంట్ల దర్మార్జున్, బాణాల విజయ్‌కుమార్, కంబాళ్లపల్లి శ్రీనివాస్‌లు వారికి వత్తాసు పలకడం విడ్డూరంగాఉందన్నారు. వీరితో పాటు నేనే ఓ విలేఖరిని చెప్పుకుంటున్న అమృనాయక్ అనే అతను మా స్థలానికి వచ్చినప్పుడల్లా ఫోటోలు, వీడియోలు తీసి జానయ్యకు పంపిస్తానంటూ బెదిరింపులకు గురి చేసేవాడని బోరును విలపించారు.

జై బోలో... గణేష్ మహరాజ్‌కీ

- వాడవాడలా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

హుజూర్‌నగర్,సెప్టెంబర్19, (మనం న్యూస్): జై.. బోలో... గణేష్ మహరాజ్‌కీ ..... అంటూ భక్తులు వినాయక చవితి ఉత్సవాలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలు పట్టణంలోని అన్ని వార్డులలో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి ఆయా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వినాయకుని విగ్రహాలను పట్టణంలో మేళతాళాలతో, డప్పుల నత్యాలతో ఊరేగింపుగా మండపాల వద్దకు తీసుకవెళ్లి అక్కడ ప్రతిష్ఠించి సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద పూజారులు వినాయకుని యొక్క చరిత్రను భక్తులకు తెలియపరచి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు మండపాల వద్ద భక్తులకు తీర్థప్రసాద వినియోగాలు, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కోతి సంపత్‌రెడ్డి, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, జక్కుల వీరయ్య, గుంజా భవాని, అట్లూరి మంజూల హరిబాబు, దొంతగాని పద్మాశ్రీనివాస్, కుంట ఉపేంద్రసైదులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

సూర్యాపేట, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ ఐపీఎస్ కమీషనరేట్స్, జిల్లాల పోలీస్ అధికారులతో నెలవారి సమీక్షా సమావేశాన్ని వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. కేసుల నమోదు కేసుల దర్యాప్తు పెండింగ్ కేసులు ,సైబర్ నేరాలు ఎన్నికల సన్నహం నేషనల్ లోక అధాలత్ నిర్వహణ కమ్యూనిటి కార్యక్రమాలు పోలీసు పని విభాగాల నిర్వహణ మొదలగు అంశాల గురించి డీజీపీ సమీక్షించడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావులు హాజరై మాట్లాడుతూ పని విభాగాల అమలు, కేసులు దర్యాప్తు శిక్షణలు కోర్టు మానిటరింగ్, రోడ్ సేఫ్టీ, కేసులు త్వరితగతిన చేదించడం మొదలకు అంశాల గురించి వివరిఃచారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న రాష్ట్ర పోలీస్ శాఖలో నిర్వహిస్తున్న పోలీస్ ఫంక్షనల్ వర్టికల్స్ (పోలీస్ పని విభాగాలు) నందు ప్రతి నెలా ప్రతిభను కొనసాగిస్తూ 9 విభాగాల్లో రాష్ట్రంలో జిల్లా గ్రీన్ జోన్‌లో కొనసాగతుందిని డీజీపీ అభినందించారు. ముందస్తు ప్రణాళికతో పని చేస్తు ముందుకు వెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీజీపీ ప్రకాష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, ఎలోన్ ఇన్‌స్పెక్టర్ మహేష్, సీఐలు, ఎస్‌లు సిబ్బంది ఉన్నారు.

నాలుగో వార్డులో వినాయక విగ్రహం ఏర్పాటు

తిరుమలగిరి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డులో ప్రముఖ వ్యాపార వేత్త ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని సోమవారం ఏర్పాటు చశారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు బాషపంగు భాస్కర్ అన్నారు. మంగళవారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీడబ్ల్యూసీ సమావేశం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తుక్కగూడలో జరిగన విజయభేరి సభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో 70-75సీట్లు గెలిచుకొని ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రెహమాన్, అనుదీప్, రాజు, రమేష్, రాజు, హమీద్, విజయ్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణపై విషం చిమ్ముతున్న మోడీ

- 2003లోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు : గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): ప్రధాని మోదీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ తెలంగాణపై విషం చిమ్మారని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి విమర్శించారు. గుజరాత్‌లో రక్తపుటేరులు పారిన సంఘటనలు ఇంకా మోదీ మరచిపోనట్లు లేదని, అవే ఇప్పటికీ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2003లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావుతో కలిసి నల్లగొండలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. బీజేపీ చేసిన అన్యాయాలు అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ప్రజల ఒత్తిడి మేరకు తెలంగాణ ఏర్పాటు అయిందని స్పష్టం చేశారు. మోదీ మనసు నిండా విషం ఉందని, ప్రధాని మాట్లాడే దాంట్లో అర్థం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఏం చేయాలన్నా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని, అది తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ చెప్పేవన్నీ బోగస్ అని, ఆ హామీలు ఆచరణలో సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓ విజన్ లేదని, వారికి అధికారం దాహమే ఉందని విమర్శించారు. గ్యారంటీ హామీల్లో రూ.2 లక్షల రుణమాఫీని ఎందుకు మర్చిపోయారని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని సూచించారు. తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే పారిపోయిన వ్యక్తి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడమే ఆ పార్టీ పని అన్నారు. పువ్వు గుర్తు పార్టీ పతనం ప్రారంభమైందని చెప్పారు. అందుకే మళ్లీ మహిళ రిజర్వేషన్ బిల్లు అంటూ హడావిడి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టేలా హామీలు ఇస్తున్నదని చెప్పారు. గ్యారంటీ హామీలన్నీ ఉత్తివేనని, ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

ఆంధ్ర పాలకుల ఒత్తిళ్లకు లొంగి 1969లో తెలంగాణ ఇవ్వలేదని, ఉద్యమ నాయకుడు కేసీఆర్ అలుపెరుగని పోరాటంతో దిగివచ్చిన కేంద్రం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని చెప్పారు.

వారంటీలు లేని గ్యారెంటీల్లా కాంగ్రెస్ హామీలు

- విజయభేరి సభలో ఇచ్చిన హామీలు అబద్ధాలే
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): కాంగ్రెస్ విజయభేరి సభలో ఇచ్చిన హామీలు అబద్ధాలేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ చర్యలతో రాష్ట్రంలో రెండు తరాల భవిష్యత్తు వెనక్కి వెళ్లిందని మండిపడ్డారు. సూర్యాపేటలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అన్నీ బోగస్ అన్నారు. కాంగ్రెస్ చరిత్ర ఎప్పుడూ ప్రజల వైపు లేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ కు లేదన్నారు. అధికారం కోసం ఇక్కడి నేతల స్క్రిప్ట్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు చదివారని అన్నారు. కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే కాపీ చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. అమలుకు సాధ్యం కానీ అబద్ధాల హామీలు ఇచ్చే అలవాటు కేసీఆర్ కు లేదని తెలిపారు. నూటికి నూరు శాతం చెప్పిన హామీలు అమలు చేసి.. మేనిఫెస్టోలో చెప్పనవి కూడా ప్రవేశపెట్టిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ ఎస్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్షని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ రూ.1000కి మించి ఇవ్వలేదు : కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్న ఒక్క రాష్ట్రంలోనూ ఆదివారం ప్రకటించిన పథకాలు లేవన్నారు. రాష్ట్రానికో మెనిఫెస్టోతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. విజయభేరి సభలో చెప్పిన హామీలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయానని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నేతలు ఇస్తున్న పింఛన్లు ఎక్కడా రూ. 1000 మించి ఇవ్వలేదని ఆరోపించారు. కన్నతల్లికి అన్నం పెట్టలేని వాడు పినతల్లికి పీతాంబరం పెడతా అన్నట్లు కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని మంత్రి జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. చైతన్యవంతులైన తెలంగాణ ప్రజల ముందు కాంగ్రెస్ వ్యూహాలు చెల్లవని వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనతో ప్రజలు విసుగు చెందారని అన్నారు. కేసీఆర్ లాంటి నాయకుడు ప్రత్యామ్నాయం లేనందునే ప్రజలు కర్ణాటకలో కాంగ్రెస్‌కు ఓటు వేశారని అన్నారు. వారంటీలు లేని గ్యారెంటీలు ఇచ్చి కర్ణాటకను కాంగ్రెస్ పార్టీ ఆగం చేసిందన్నారు. తెలంగాణ పోరాటాలను హస్తం పార్టీ పదేపదే అవమానిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ చేసిన కాలయాపన ఫలితంగానే రాష్ట్రంలో ఆత్మబలిదానాలు జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ చర్యలతో తెలంగాణ రెండు తరాల భవిష్యత్‌ను కోల్పోయిందని మంత్రి ఆగ్రహించారు. ఈ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో 3 రోజుల పాటు పర్యటించనున్న ఈసీ

- అక్టోబర్ 3న కేంద్ర ఎన్నికల సంఘం బందం రాక

హైదరాబాద్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల దష్ట్యా కేంద్ర ఎన్నికల సంఘం బందం అక్టోబర్ 3వ తేదీన పర్యటించనుంది. మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి సంబంధిత రాజకీయ పార్టీలతో, అధికారులతో చర్చించనుంది. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం బందం వచ్చే నెల మూడో తేదీ నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు.

మూడు రోజుల పాటు హైదరాబాద్ లో పర్యటించనున్న ఈసీ బందం.. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతను సమీక్షించడంతో పాటు రాజకీయ పార్టీలతో సమావేశం కానుంది. అక్టోబర్ మూడో తేదీన జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశమై ఎన్నికల ఎక్స్పెజ్, ఆదాయపన్ను, జీఎస్టీ, రవాణా, తదితర నిఘా విభాగాల అధికారులు, బ్యాంకర్లతో సమావేశం కానుంది. ఈ చర్చలో డబ్బు, మద్యం, ఉచిత కానుకల ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాల నోడల్ అధికారులతో సమావేశమై భద్రతా పరమైన ప్రణాళిక, ఏర్పాట్లపై సమీక్షిస్తారు. రెండో రోజు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో ఈసీ బందం సమావేశం కానుంది. జిల్లాల వారీగా ఎన్నికల ప్రణాళిక, ఏర్పాట్ల ను సమీక్షించనుంది. మూడో రోజు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సీ ఎస్, డీజీపీ.. తదితర ఉన్నతాధికారులతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్ల పై సమీక్షించనున్నారు. ఓటర్లకు అవగాహనా కార్యక్రమాలపైనా ఈ బందం దష్టి సారిస్తుంది. ఓటర్ల జాబితా), పౌరుల భాగస్వామ్యానికి సంబంధించి ప్రచారం నిర్వహిస్తున్న ప్రముఖులు, దివ్యాంగ ఓటర్లు, యువ ఓటర్లతో కేంద్ర ఎన్నికల సంఘం బందం సమావేశం కానుంది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు.. పెద్ద ఎత్తున చైతన్యపరిచేలా కార్యక్రమాలు చేపట్టింది. ఓటరుగా నమోదు చేసినప్పుడు ఫారమ్ 6,7,8 లను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు సలహాలు ఇచ్చింది. కొత్తగా ఓటరు నమోదు, ఓటరు బదిలీ, సంబంధిత అభ్యంతరాలపై అధికారులు దష్టి పెట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపింది. గుర్తింపు కార్డు పొందేందుకు ముద్రణ ప్రక్రియ కూడా వేగం వంతంగా చేసేందుకు తగిన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్లకు ప్రతి 15 రోజులకి ఒక్కసారి ముద్రించి, అర్హులైన వారికి వెంటనే చేరేలా ప్రణాళి కలు రూపొందించాలని పేర్కొంది.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సన్మానం

తిరుమలగిరి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): మండలంలోని వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. అశోక్‌రెడ్డిని మంగళవారం ఆపాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేపట్టిన అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను ఎన్ రోల్మెంట్ పెంపు కోసం విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపు కోసం కృషి చేస్తానని చెప్పారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు జి. శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు దస్తగిరి, మల్లయ్య, రామాంజనేయులు, సంతోష్, నగేష్, ఉపేందర్, సంతోష్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమయ్య, సహ ఉపాధ్యాయులు పి. ఎల్లమ్మ, యాకూబ్, బక్కయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో తప్పకుండా అమలు చేసి తీరుతుంది

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే అమలు చేసి చూపిస్తుందని మాజీ మంత్రి సి.డబ్ల్యూసి నెంబర్ రఘవీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము సురేష్‌రావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైరు. ఆనంతరం మాట్లాడుతూ విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కార్డుల రూపంలో పెన్‌పహాడ్ గడపగడపకు తిరిగి ప్రజలకు వివరిస్తు పంపిణి చేశారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది పేదల ప్రభుత్వం అన్నారు. 6గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి విస్కృతంగా తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ ప్రగతి కోసం ప్రజల భవిత కోసం కాంగ్రెస్ ఇచ్చే హామీలతో కూడిన అభయ హస్తం గ్యారెంటీ కార్డును ప్రతి ఒక్క కార్యకర్తల ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.సి.సి జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, కొప్పుల వేణారెడ్డి, పీసీసీ ఇంఛార్జి భానుప్రకాష్‌రెడ్డి, కేషవయ్య, సైదిరెడ్డి, నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, ఎంపీటీసీ కొండేటి పవన్, భారత్, భూక్య శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవపై ర్యాలీ

తిరుమలగిరి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు కార్యక్రమం సందర్భంగా మండలంలోని వెలిశాల గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు లు కె. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 15 నుండి అక్టోబర్ రెండో తేవి వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించామని చెప్పారు. విద్యార్థులు ఆనారోగ్యాలకు గురి కాకుండా ఉండాలంటే పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు టైపాయిడ్, మలేరియా, డెంగ్యు వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రావణ్‌కుమార్, మల్లయ్య, సంతోష్‌కుమార్, విద్యార్థులు, గ్రామపంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొనానరు.

అధికారులు ఉద్యోగులు ఓటర్ అవగాహన ర్యాలీ

సూర్యాపేట, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): ఓటర్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీసీ సీహెచ్ ప్రియాంక, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి సంయుక్తంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ముందుగా ఓటర్ అవగాహన ర్యాలీ వాహన బ్యానర్‌పై నేను తప్పక ఓటు వేస్తాను అని సంతకాల సేకరణ చేశారు. దీనిలో ముందుగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంతకం చేశారు. ఆనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి, సీపీవో వెంకటేశ్వర్లు, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి డీఎఫ్ఓ సతీష్‌కుమార్, అగ్రికల్చరల్ ఆఫీసర్ రామారావునాయక్, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్, అధికారులు సంతకాలు చేశారు. ఆనంతరం కలెక్టరేట్ నుండి ర్యాలీ ప్లేకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ మొదలు కాగా కొత్త కలెక్టరేట్ మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా శంకర్ విలాస్ ద్వారా జూనియర్ కళాశాల ముందు నుండి మెడికల్ కాలేజీ వరకు మోటర్ బైక్, ఫోర్ వీలర్స్ ర్యాలీ సాగింది. ఆనంతరం మెడికల్ కాలేజీ వద్ద స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ర్యాలీ ఉద్దేశించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు మ ఓటును నమోదు చేసుకోవాలని అలాగే జరగబోవు ఎన్నికలలో అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోఆలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, కలెక్టర్ట్ ఏవో సుదర్శన్‌రెడ్డి, సూర్యాపేట ఆర్డీవో వీరబ్రహ్మచారి, తహసిల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, చివ్వెంట తహసిల్దార్ ఎ. రంగారావు, ఇండస్ట్రీయల్ అధికారులు తిరుపతయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్ కరీంనగర్ పర్యటన

కొత్తపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కరీంనగర్‌లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా బొమ్మకల్ చౌరస్తాలోని కాలువ నరసయ్య విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారు చేసిన సేవలు గుర్తు చేశారు. అనంతరం గొల్ల కురుమ నాయకులతో రెండో విడత గొర్రెల పంపిణీ, వాటి సమస్యలపై చర్చించారు. కరీంనగర్ పర్యటనకు వచ్చిన బాలరాజ్ యాదవ్ ను యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి మల్లన్న యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దుంద్ర రాజయ్య యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి మల్లన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర స్టేట్ గొర్ల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలమారు మల్లేష్ యాదవ్, కాల్వ శ్రీనివాసు యాదవ్,ఆనంద్ యాదవ్ రవి యాదవ్, ముంజ రాజేందర్ యాదవ్, రాధారపు కుమార్ యాదవ్, గొల్ల కురుమ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డా: బి. గోపి

కరీంనగర్బ్యూరో, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): జిల్లాలో ఈ నెల 27,28 తేదీల్లో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాః బి. గోపి అన్నారు.మంగళవారం పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడుతో కలిసి వినాయక నిమజ్జనం జరుపే కొత్తపల్లి చెరువు,చింతకుంట కెనాల్ మరియు మానకొండూర్ చెరువులను సందర్శించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, లైటింగ్, పెద్ద క్రేన్లు, చిన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, విద్యుత్ అంతరాయం కలిగితే ఇబ్బందులు తలెత్తకుండా జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది, గజఈతగాల్లతో పాటు వాటంటీర్లను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 27 రాత్రి నుండి 28వ తేది ఉదయం వరకు జరిగే నిమజ్జన కార్యక్రమం నిర్వహించే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సజావుగా జరిగడంతో పాటు నిమజ్జనం తరువాత విగ్రహలతో సమస్యలు తలెత్తకుండ తగిన చర్యలు తీసుకునేల ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్ డి ఓ కె. మహేశ్వర్ డిపిఓ వీరబుచ్చయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, ఎసిపిలు కరుణాకర్ రావు, నరేందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, మానకొండూరు జడ్పిటిసి శేఖర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, ఐఎన్టీయుసిలను గెలిపిస్తే గ్రాట్యుటీపై సీలింగ్‌ను ఎత్తివేస్తాం

మంచిర్యాల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ, సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, సింగరేణి కోల్ మైన్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) లను గెలిపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కరించడమే కాకుండా ముఖ్యంగా గ్రాట్యుటీ పై ఉన్న సీలింగ్‌ను ఎత్తివేస్తామని ఆ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు హామీ ఇచ్చారు. మంగళవారం ఏరియా లోని ఆర్.కే.6 గనిలో జరిగిన గేట్ మీటిగు లో ఆయన మాట్లాడుతూ 339 ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం, డెత్ కంపెన్‌సేషన్ ఇప్పిస్తామని, అదేవిధంగా తెలంగాణా ఇంక్రిమెంట్ ను బేసిక్‌లో కలుపుతామని, వారసత్వ ఉద్యోగాలకు వయస్సు 40 ఏళ్లకు పెంచుతామని, కొత్త గనులు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాలు ఇస్తామన్నారు. బొగ్గు గని కార్మికుల 11 వేతన ఒప్పందం విషయం లో డి.పి.ఈ .గైడ్ లైన్స్ ఉల్లంఘన జరిగిందని కోర్ట్ ద్వారా 60 గడువును కోల్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ తెచ్చుకుని అడ్డు కోవడం సరి కాదన్నారు. బొగ్గు గని కార్మికులు అయోమయంలో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని కోరారు .లేకుంటే అక్టోబర్ నెల 5,6,7 తేదీల్లో సమ్మెకు అన్ని జాతీయ సంఘాలు సమ్మెకు పిలుపు నిచ్చిన మేరకు సింగరేణి కార్మికులు కూడా సమ్మె లో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు భీమ్ రావు, గరిగే స్వామి, సమ్ము రాజయ్య, నాయకులు రామచందర్, సత్తయ్య ప్రవీణ్, వెంకటేశ్వర్లు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు .

ఊ అంటారా ...? ఊహూ అంటారా ...?

- ఉత్కంఠను రేపుతోన్న సింగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికలు
- 22న డిప్యూటీ రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద తేలనున్న వ్యవహారం

మంచిర్యాల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): మినీ అసెంబ్లీ ఎన్నికలు అనబడే గుర్తింపు సంఘం ఎన్నికలు సింగరేణిలో అసలు జరుగుతాయా..? వాయిదా పడుతాయా..? అనే విషయం ఉత్కంఠను రేపుతోంది. ప్రస్తుతం సింగరేణి కార్మికుల్లో ఒకవైపు ఎన్నికల పోటీలో నిలబడే కార్మిక సంఘాలతో పాటు వాటి అనుబంధ రాజకీయ పార్టీల్లో మరోవైపు తీవ్ర ఉచ్చుకతను పెంచుతోంది. సింగరేణిలో ఎన్నికల నిర్వహణ పై ఈ నెల 22న డిప్యూటీ రీజినల్ లేబర్ కమిషనర్, ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ దగర జరుగబోయే సమావేశంలో ఎన్నికల అధికారి తీసుకునే నిర్ణయం పైనే ఆశావహులు అందరిలో టెన్షన్ లాంటి హీట్ ను పెంచుతోంది. డిప్యూటీ రీజినల్ లేబర్ కమిషనర్, ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గర ఎన్నికల అధికారి దగ్గర గుర్తింపు పొందిన 14 కార్మిక సంఘాలతో సమావేశం జరుగనుంది. ఒకసారి పూర్వాపరాలను పరిశీలిస్తే , సింగరేణిలో 1998 సెప్టెంబర్ 9వ తేదీన మొదటి సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. లక్షా ఎనిమిది వేల 212 మంది కార్మికులు ఎన్నికల్లో ఓటువేశారు. కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు సంఘంగా మొదటిసారి గెలుపొందింది. అప్పుడు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగరేణిలో కుప్పలు తెప్పలుగా ఉన్న యూనియన్‌ల కారణంగా సింగరేణి లో ఎదురవుతున్న సమస్యలను, చీటికి మాటికి జరుగుతున్న మెరుపు సమ్మెల వల్ల జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి నష్టాలకు అడ్డు కట్ట వేయడానికి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిపించారు. విశేషం ఏమిటంటే అధికారంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న ఈ రాజకీయ పార్టీ అనుబంధ యూనియన్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ దరి దాపుల్లో కూడా ఓట్లను సాధించక ఓడిపోయింది. గుర్తింపు ఎన్నికల కారణంగా సమస్యలు తొలగిపోయి సమ్మెల సంస్కృతికి తెరపడింది. కార్మికులు కూడా సమ్మెలు అంటేనే విసుగుచెందడం మొహం చాటేసారన్నది నూటికి నూరు పాళ్ళు నిజం. అప్పటి నుండి సింగరేణి అధిక బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నది. ఇక అసలు విషయానికి వస్తే ఆరవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు 05,అక్టోబర్ 2017 లో జరిగాయి. అప్పటి తెరాస ఇప్పటి భారాస రాజకీయ పార్టీ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా గెలుపొందగా, కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి) రెప్ర జెంటేటివ్ సంఘంగా ఎనికైంది . హోరాహోరీగా జరిగిన ఈ గుర్తింపు సంఘం ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తలపించాయి. ఎన్నికల అధికారి దగ్గర గుర్తింపు పొందిన 14 కార్మిక సంఘాలు పోటీ చేసాయి . ఆ సమయం లో 01,ఆగస్ట్,2017 తేదీ నాటికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలలో ఆన్ రోల్ లో ఉన్న 52,534 కార్మికుల్లో 49,877 మంది కార్మికులు తమ ఓటు హాక్కును వినియోగించుకున్నారు. బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘానికి తొమ్మిది ఏరియాల్లో 23వేల848 (47.81శాతం) ఓట్లు తెచ్చుకుని గుర్తింపు సంఘంగా ఎన్నికైంది. కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి) కేవలం 2 ఏరియాల్లో గెలిచి 19,631(39.36 శాతం) సాధించి రెప్ర జెంటేటివ్ సంఘంగా ఎనికైంది. జనతా పార్టీ అనుబంధ సింగరేణి మినేర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (ఎచ్.ఎం.ఎస్.)కు కేవలం 3910 (7.84 శాతం) సి.పి.ఎం.అనుభంద సింగరేణి కాలరీస్ యూనియన్ (సి.ఐ.టి.యు.సి) కు కేవలం 1646 (3.30 శాతం) ఓట్లు పోలయ్యాయి. తిరిగి అప్పటినుంచి సింగరేణిలో ఇటు సింగరేణి యాజమాన్యం కానీ, అటు రాష్ట్ర ప్రభుత్వం కానీ ఎన్నికల ఊసే ఎత్తలేదు. తెరాస అనుబంధ కార్మిక సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా కొనసాగుతోంది. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినా తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం మే ఇంకా పెత్తనం చేస్తుండటం తో, మిగిలిన ముఖ్య కార్మిక సంఘాలల్లో ఆందోళన మొదలు అయింది. కమూనిస్ట్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి) ఇలాగైతే కుదరదని ఎన్నికలు నిర్వహించాలని కోర్ట్ కు వెళ్లి ఎన్నికల నిర్వహణకు మార్గం తీసుకు వచ్చింది. 6 నెలలలోపు ఎన్నికలు పూర్తి చేయాలని కోర్ట్ సూచనలు జారీ చేసింది. కోర్ట్ ఆదేశాల ప్రకారం డిప్యూటీ రీజినల్ లేబర్ కమీషనర్, ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గర సమావేశాలు జరిగాయి, జరుగుతున్నాయి. సింగరేణి యాజమాన్యం కూడా కోర్ట్ కు వెళ్లి జూలై, 2023 వరకు గడువు కోరింది. అయినా ఎన్నికల నిర్వహణ పట్ల సింగరేణి యాజమాన్యం పూర్తి స్తాయిలో స్పందిన్చాకపోడం తో , చివరికి అక్టోబర్ 2023 లో ఎన్నికలు జరపడానికి ఎన్నికల అధికారి కసరత్తు ప్రారంబించారు. ఈ నెల 11 న ప్రత్యేక సమావేశాన్ని హైదరాబాదు లోని తన కార్యాలయంలో నిర్వహించారు. అదేరోజు ఎన్నికల నోటిఫికేషన్ ను త్వరగా ఇవ్వాలని 11 నాటి జరిగిన సమావేశం లో చర్చలు జరిపారు. ఈ నెల 22 నాడు సమావేశం కావాలని తీర్మానించారు. ఈ సమావేశమే చివరి సమావేశం లాగ పరిగణించి సినగారేణి ఎన్నికలకు మార్గం సుగమం చేసి ఎన్నికల నిర్వహణ తేదీలు నిర్ణయించి అక్టోబర్ 2023 నెలలో ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రతిపక్ష యూనియన్ లు పట్టుబడుతున్నాయి. ఊ అంటారా ..ఊహూ అంటారా మరి ఏమి జరుగుతుందో చూడాలి మరి.

అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ ....

కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణలో రాబోతున్నాయి. బారసా అధినేత ఇప్పటికే తమ పార్టీ 119 అభ్యర్థులకు గాను 115 అభ్యర్థులను ప్రకటించారు. మిగిలిన కాంగ్రెస్, బిజేపి లు ప్రకటించాల్సి ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగం అయిన ఆయా జిల్లా కల్లెక్టర్లు మరియు ఎలక్షన్ ఆఫీసర్, లతో పాటు రెవిన్యూ , పోలీస్ ఇతర సంబదిత శాఖలు అసెంబ్లీ ఎన్నికల పనుల్లో బిజీ గా ఉన్నాయి. మరి ఈ తరుణంలో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమటంటే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో బొగ్గుగనులు ఉన్నాయి. ఈ జిల్లాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే వారి గెలుపు, ఓటముల తలరాతలను సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు మార్చివేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగితే ఆ ఓట్ల ప్రభావం ఖచ్చితంగా అసెంబ్లీ ఎన్నికల పై పడితే తమ తల రాతలు ఎలా మారుతాయో అని అభ్యర్థులు భయపడుతున్నారు. ఈ ప్రభావం ఎక్కువగా అధికార పార్టీలో సహజంగా కనిపిస్తుంది . ఇక అధికార పార్టీ చేతిలో యంత్రాంగం ఉంటుంది కాబట్టి మరి సింగరేణి ఎన్నికలు ఇప్పట్లో పెట్టక పోవచ్చు అనే మాట కూడా వినిపిస్తోంది.ఒక్కటి మాత్రం నిజం రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకుంటే ఎన్నికలను జరపడం అసాధ్యమని పరిశీలకులు భావిస్తున్నారు. మరి ఈ నెల 22 నాడు సింగరేణి యాజమాన్యం ఎలాంటి నిర్ణయం చెబుతుందో చూడాలి మరి.

1) సింగరేణి లో ఎన్నికలు ప్రస్తుతం జరగాల.. వద్దా..? 2) జరిగితే కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ఎలా ఉండాలి..? 3) ఎన్నికలు ఎలా, ఏ పద్ధతిలో బ్యాలెట్ తోనా లేక ఇవిఎంలను వాడాలా...? 4) ఆర్టీసి సంస్థలో కూడా ఎన్నికలను నిర్వాహించడం లే దు, మరి సింగరేణిలో కూడా ఎన్నికలు వాయిదా పడితే, రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోతే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు...? 5) ఒక వేళ సింగరేణిలో ఎన్నికలు జరిపించడం జాప్యం జరిగితే, ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘం లాగా హోదా కోసం, యాజమాన్యం తో కార్మి కుల సమస్యలపై చర్చలలో పాల్గొనడానికి ఏమి చేస్తారు....? లాంటి ప్ర శ్నలు సింగరేణి లో ఉన్న వివిధ రకాల యూనియన్ లలో కొతమంది అభిప్రాయాలు... వారి అభిప్రాయం ఎలాంటిదో, ఏమి చెప్పారో చూ ద్దాం..

ముస్కే సమ్మయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎ ఐటియుసి)

కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ.ఖచ్చితంగా ఎన్నికలు జరగాలి. ఇ ప్పటికే ఎన్నికలు జరిగి 8 సంవత్సరాలు జరుగుతున్న . కార్మికుల స మస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వేదిక లేకుండా పోయింది. స్ట్రక్చరల్ కమిటీలు ,జెసిసి మీటింగులు జరగడం లేదు. అందువల్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఈనెల 22 నాడు నోటిఫికేషన్ ఇప్పించుటకు కృషి చేయాలని కోరుతు న్నాను .కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ఇప్పటికే అమలు జరుగుతున్నది. దాన్ని స వరించి గుర్తింపు సంఘ ఎన్నికలలో కనీసం ప్రథమ, ద్వితీయ హోదాతో ఓట్లు పొందిన రెండు సంఘాలను గుర్తించినట్లయితే కార్మికులకు కొంత ఊరట ఉంటుంది. ఒకే సంఘం కనుక గుర్తింపు సంఘం గా కొనసాగితే ఆ సంఘాన్ని యాజమాన్యం లొంగదీసుకునే అవకాశం ఉంటుంది. అదే రెండు సంఘాలను రికగ్నైజేషన్, రిప్రెజెంటేటివ్ సంఘాలుగా గుర్తించి న ట్లయితే కార్మికులకు చాలా ఊరట ఉంటుంది.ఎన్నికలు ఇవిఎం లు ద్వా రా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు జరగాలి. ఆర్. టి.సి లాగే ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉండకపోవచ్చు, లేకపోవ చ్చు ఆర్టీసీ లాగా సింగరేణి ఉంటుంది అని నేను అనుకోవడం లేదు. సిం గరేణిలో పరిస్థితులు వేరు. ఇప్పటికే గుర్తింపు సంఘ ఎన్నికలపై యా జ మాన్య ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్ల సింగరే ణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకత్వాన కోర్టుకుపోవడంతో ఎన్నికలపై చర్చ జరుగుతుంది. ఎన్నికలు పెట్టాలని లేబర్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. లేనట్లయితే ఎన్నికలపై మాట్లాడే నాధుడే కరువయ్యే వారు. ఏదైనా ఇప్పటికే అన్ని కార్మిక సంఘాలు ఎన్నికలకు సిద్ధం అని అంటున్నాయి. లేబర్ అధికారులు కూడా ఎన్నికలు పెట్టుటకు సిద్ధంగా ఉన్నారు. యాజమాన్య ప్రభుత్వాలు కూడా ఇప్పుడు ఎన్నికలు జరిగితే ప్రభుత్వ సంఘం ఓడిపోయే పరిస్థితి ఉంది కనుక తర్వాత పెట్టినట్లయితే ప్రభుత్వానికి లాభం జరుగుతుందని యాజమాన్యం, ప్రభుత్వం కలిసి కుట్ర చేస్తున్నారు కానీ ఎన్నికలు అవసరం లేదు అని వారు ఎక్కడ మాట్లాడటం లేదు. ఒకవేళ ఎన్నికలు జరగకపోతే అన్ని సంఘాలను సమాన ప్రాతిపదికన గుర్తించాలని యాజమాన్య, ప్రభుత్వాలకు తెలపడమే కాకుండా కోర్టులో కూడా మా వాదనను వినిపిస్తున్నాము ,వినిపిస్తాం.

మంద నరసింహారావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూని యన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీ సభ్యులు (సిఐటియు)

సింగరే ణిలో ఎన్నికలు జరపాలి. కోడ్ ఆఫ్ డిస్ ప్లేన్ తీసుకున్నట్టు మార్క్ చేయాలి అన్ని యూనియన్లకు అవకాశం కల్పించాలి రిప్రెటేషన్ చేసే అవ కాశం కల్పించాలి సెంట్రల్ కోడ్ ప్రకారం రెండు సంవత్సరా లకు ఒకసారి, రెండు ఓట్ల సిస్టంతో ఎన్నికలు నిర్వహించాలి. ఎన్నికలు బ్యాలెట్ పద్ధ తినే నిర్వహించాలి. రాజకీయ జీవితం లేకుండా యూని యన్లతో ప్రాతిని ,ద్యం గుర్తింపు సంఘాలుగా మరియు రిజిస్టర్ సంఘాల కు ఉన్నటువంటి ప్రజాస్వామ్య బద్ధమైన హక్కులను కల్పించాలి, గెలిచి న ప్రతినిధి సం ఘాలకు ఒప్పందం చేసుకునే అవకాశం ఉండాలి. ఒకవే ళ ఆర్. టి.సి లాగే ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోతే, ఎన్నికలు జరపక పోతే 1998కి ముందు ఎలా అన్ని యూనియన్లకు పద్ధతి ఉందొ ఆపద్ధతినే కొనసాగించాలి, మైన్ కమిటీ సేఫ్టీ కమిటీ వెల్ఫేర్ కమిటీతో సహా ఏరియాలలో సింగరేణి వ్యాప్తంగా అన్ని కమిటీలలో అన్ని యూనియన్లకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి. ఇప్పటికైతే యజమాన్యం అంగీకరించిం ది డిప్యూటీ సీఎం ముందు సమానంగా చూస్తామని ప్రతి కమిటీలలో మేనేజ్మెంట్ నిర్వహించే అఫీషియల్ కమిటీలను అన్ని యూనియన్లకు స మాన ప్రాతినిధ్యం ఉండేటట్లు కింది స్థాయి వరకు కంపెనీ యాజమా న్యం సర్కులర్ జారీ చేయాలి.

జెట్టి శంకర్ రావు, శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్

సింగరేణిలో ఖచ్చితంగా ఎన్నికలు జరగాలిసిందే . కోడ్ ఆఫ్ డిస్ప్లేన్‌ను మార్చాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వ హించాలి. ఎన్నికలు జరపకపోతే చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యా లయాన్ని ముట్టడిస్తాము. అన్ని కార్మిక సంఘాలను మైన్స్‌పై గేటు మీటింగ్‌లకు అనుమతించాలి, జిఎం స్థాయిలో అధికారులతో నెలకు రెండు సార్లు సమస్యలపి వినతి పత్రం తీసుకుని పరిష్కరించాలి. కార్మిక పెండింగ్ సమస్యలపై చర్చ జరుగడం లేదు. వాటిని అమలు పరచడం లేదు. వాటిని పరిష్కరించాలి.

పేరం రమేష్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ (బిఎంఎస్), వర్కింగ్ ప్రెసిడెంట్

సింగరేణిలో ప్రస్తుతం ఎన్నికలు జరగాలి.ఎప్పుడో 25 ఏళ్ల క్రితం రాసుకున్న కోడ్ ఆఫ్ డిస్ప్లేన్‌ను మార్చాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలి. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనే దానికి గతంలో ఉన్న ప్రభుత్వాలు సింగరేణిలో ఎన్నికల సమయంలో ఎలక్షన్ ఆఫీసర్ని రిక్రూట్మెంట్ చేసి సజావుగా ఎన్నికలకు జరిపించేది. ఇ ప్పుడు సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైన తర్వాత యాజమాన్యం పూర్తిగా ప్రభుత్వం చెప్పు చేతుల్లోఉండడం వల్లే ఈ జాప్యం జరుగుతుం ది.

ఒకవేళ ఆర్. టి.సి లాగే ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లే కపోతే పోరాటాలు చేసిన ఎన్నికలు జరిగే విధంగా కొట్లాడుతాము. ఎన్నికలు జాప్యం జరిగితే ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘం లాగా హోదాకోసం ఎన్నికలు జరిగేంతవరకు అన్ని సంఘాలను పెట్టి స్థాయి నుండి టాప్ లెవెల్ వరకు సమానంగా చూడాలి. అలాంటివి జరగనియెడల సేఫ్టీ మైన్స్ కమిటీ ట్రైపాడ్ సమావేశాలలో మా యూనియన్ నాయకత్వాన్ని బై ఫోర్సుబుల్ గా పంపుతాం.

చోరీ కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): దొంగతనం కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి హిమబిందు మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు ఆగస్ట్ 4, 2023న సిరిసిల్లకు చెందిన అన్నల్దాస్ రమేష్ అనే వ్యక్తి ఇనుప సామాను అమ్మగా వచ్చిన 10వేల రూపాయలను ఆటోలో పెట్టి, కిరాణా షాపులోకి వెళ్లి వచ్చేసరికి డబ్బులు చోరీకి గురైంది. దీనిపై బాధితుడు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అనంతరం దర్యాప్తు చేపట్టిన పోలీసులు దొంగతనం కేసుకు సంబంధించి కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సందు సాయికుమార్ ను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. నేరం రుజువుకావడంతో నిందితుడు సాయికుమార్‌కు కోర్టు ఏడాది జైలు శిక్షతో పాటు 200 రూపాయల జరిమాన విధించింది.

అలాగే ఎల్లారెడ్డిపేటకు చెందిన పెద్దవెని భాస్కర్ మే 31, 2023న బస్టాండ్ పార్కింగ్‌లో పార్క్ చేసిన తన బైక్ దొంగిలించారని ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు హైదరాబాద్ యూసఫ్ గూడకి చెందిన సద్ద చింటును అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా, నిందితుడికి కోర్టు 8 నెలల జైలు శిక్ష విధించింది. ఈ కేసులకు సంబంధించి సీఎంఎస్ ఎస్ఐ లావుడ్య శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిరిసిల్ల కోర్టు కానిస్టేబుల్ వి.నరేష్, ఎల్లారెడ్డిపేట కోర్టు కానిస్టేబుల్ శంకర్‌లు సాక్షులను ప్రవేశపెట్టగా సిరి సిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి హిమబిందు తీర్పు చెప్పినట్లు, సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్టీపిసిలో దారుణ హత్య

గోదావరిఖని, నవంబర్ 19 (మనం న్యూస్): ఎన్టీపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన మేకల లింగయ్య(50) అనే రియల్ ఎస్టేటర్ దారుణ హత్యకు గురయ్యారు. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... లింగయ్య సాయంత్రం తన కుక్కతో వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని దుండగులు వేటకొడవళ్లతో దాడి చేసి దారుణంగా నరికి చంపారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

నూతన ఎస్ఐని కలిసిన జర్నలిస్టులు

రామకృష్ణపూర్, సెప్టెంబర్ 18, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జి రాజశేఖర్‌ను రామకృష్ణాపూర్ పట్టణ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో గణపతి నవరాత్రులు మండపాలు ఇప్పటివరకు 95 ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మిగత మండపాల వారు కూడా త్వరగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జ

ప్రజల భద్రత నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

- ఎస్పీ చంద్ర మోహన్

మహబూబాబాద్, సెప్టెంబర్ 19, (మనం ప్రతినిధి): ప్రజల భద్రత నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ అన్నారు. మహబూబాబాద్ డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ టౌన్ సిఐ సతీష్ ఆధ్వర్యంలో మంగళవారంనాడు సాయంత్రం సమయంలో పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీ చట్టు పక్కల ప్రాంతాల్లోని ఇళ్లలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.సరైన ధ్రువ పత్రాలు లేని నలభై ద్విచక్రవాహనాలు 25000 రూపాయల విలువ గల మద్యం, 3000 రూపాయల విలువ గల అల్లుమియం కాపర్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ చంద్ర మోహన్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై పాత నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు.స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వుండాలని సూచించారు. నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానిక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా వుండాలని బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్ ఈమెయిల్స్ కు స్పందించవద్దని ఏ బ్యాంక్ సిబ్బంది అయిన కార్డ్ నంబర్ పిన్ ఓటిపి సివివి వివరాలను ఎప్పుడూ అడిగే అవకాశం లేదని వివరించారు. ఒకవేళ ఎవరైనా అడిగితే వారు సైబర్ నేరగాళ్లని గుర్తించాలని అన్నారు. బ్యాంక్ రేటు కంటే తక్కువ వడ్డీ రేటుకు లోన్స్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. అనుమతి లేని ప్రవేటు చీట్స్ ఫండ్స్‌లో చేరి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలో అయిన డయల్ 100 నంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తీర్థాల సత్యనారాయణ, టౌన్ సీఐ సతీష్, రూరల్ సిఐ రమేష్, బయ్యారం సీఐ, ఎస్ఐలు యాభై నాలుగు మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభయహస్తం 6 గ్యారంటీ కార్డుల పంపిణీ

- అస్సాం పిసిసి అధ్యక్షులు భూపెన్ కుమార్ బోర, డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి

కురవి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): మండలంలోని బలపాల లింగ్యాతండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం 6గ్యారంటీ కార్డుల పంపిణి కారక్రమం మంగళవారం టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్, డోర్నకల్ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భూపెన్ కుమార్ బోరకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ మెరుగు సత్యనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి, జిల్లా ఎస్టీసెలు ఉపాధ్యక్షుడు గుగులోత్ లాలూ నాయక్, కురవి మండల బాధ్యులు వద్దుల మహేందర్ రెడ్డి, డోర్నకల్ మండల అధ్యక్షులు డిఎస్ జగదీష్, మరిపెడ బాధ్యులు కోటా వెంకటరెడ్డి, చిన్న గూడూరు మండల అధ్యక్షులు గుగులోత్ బిక్కు నాయక్, దంతాలపల్లి మండల బాధ్యులు భరత్ బాబు, నరసింహులపేట మండల బాధ్యులు చంద్రారెడ్డి, సిరోల్ మండల బాధ్యులు బద్రు నాయక్ ,నాయకులు మాలోత్ రాజ్ పుత్ శ్యామల శ్రీనివాస్ ఎడ్ల వెంకన్న బాదె వీరభద్రం,తార చంద్, అనిల్, ఉపేందర్ గౌడ్, పడితి, యువత, మహిళలు, నెహ్రూ నాయక్ అభిమానులు, కార్యకర్తలు, తటితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి పాఠశాల ఉన్నతమైన చరిత్ర కలది

- నూతన ప్రదానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి

దంతాలపల్లి, సెప్టెంబర్ 19,(మనం న్యూస్): మండల ఉన్నత పాఠశాల ఉన్నతమైన చరిత్ర కలి గిందని, బదిలీపై నూతనంగా వచ్చిన పానెల్ గ్రేడ్ హెడ్మాస్టర్ పి.వేణు మాధవరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చం అందించి స్వాగతం పలకడం జరిగింది.ఈ సం దర్భంగా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ దంతాలపల్లి ఉన్నత పాఠశాలకు ఉన్నతమైన చరిత్రకలదని ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవడం జరి గిందని, విద్యా ర్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని తమ భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యా య కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,యాకుబ్ అలీ, ప్రవీణ్ రెడ్డి, ర వి చందర్, మంజుల, హారిక హరిబాబు, రేణుకా దేవి కు మారస్వామి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

- బిఎస్‌పి మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న

గార్ల, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని గార్ల మండల బిఎస్పి పార్టీ అధ్యక్షులు అజ్మీర వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత తొమ్మిది రోజులుగా అంగన్ వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం గార్ల మండల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి అల్పాహారంగా అరటిపండ్లను అందించారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సేవలందిస్తున్న అంగన్వాడీ కష్టాలను అధికార ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీసం 26000 వేలు ప్రధమ భీమా రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగనవాడీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు పూర్తి స్థాయిలో ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గార్ల మండల అధ్యక్షుడు అజ్మీరా వెంకన్నతోపాటు ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్, తారక మురళీకృష్ణ, గాంధీ, సంపత్, వినోద్, భీమ్ సింగ్, బిఎస్పి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తీగలవేణి గోవిందాపురం గ్రామాల కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

గూడూరు, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : మండలంలోని తీగలవేణి, గోవిందాపురం గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ, యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఎన్నుకున్నారు. తీగల వేణి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దారవత్ హెమ్ల నాయక్, ఉపాధ్యక్షుడుగా గడ్డం బాబు, ప్రధాన కార్యదర్శిగా మూడు వీరన్న, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడుగాగుగులోత్ రవికుమార్‌ను ఎన్నుకున్నారు. గోవిందాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుగా బాణోత్ భగవాన్, ఉపాధ్యక్షుడుగా కట్రోజు వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శిగా మూడ్ వీరన్న, లక్ష్మి పురం గ్రామ కమిటీఅధ్యక్షులుగా వాంకుడోత్ నవీన్, ఉపాధ్యక్షులుగా బానోత్ హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ కిషన్, గ్రామ యూత్ అధ్యక్షుడుగా అజ్మీర అజయ్ ఎన్నికయ్యారు. పాటి మీది తండ గ్రామ అధ్యక్షులుగా బానోతు వాగ్య, ఉపాధ్యక్షులుగా బాదావత్ కాలియా, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోత్ నరసింహ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల పోరం కన్వీనర్ వేం వాసుదేవా రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల నాయకులు గోపగాని యాదగిరి, మండల మల్లేష్, గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం రెడ్యానాయక్ తోనే సాధ్యమని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. కురవి మండలం కందికొండ గ్రామంలో గ్రామపంచాయతీ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ వడ్డరి పద్మా తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రెడ్యానాయక్ సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందుబాటులో వస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెడ్యానాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు చేసే కుట్రలు డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో చెల్లవని అన్నారు. అభివృద్ధికి పర్యాయపదం రెడ్యానాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి సురేష్,సీనియర్ నాయకురాలు హేమలత,సీనియర్ నాయకులు బండి మాదయ్య,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వడ్డరీ మహేష్, నాయకులు మోదుగుల గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాడిపల్లి రాములు, బాబురావు, అమీర్, సుశాంత్, సృజన్ కుమార్, వార్డ్ మెంబర్ జానీ, నాయకులు చిన్న, ఖాదర్, పాషా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

పెద్దవంగర, సెప్టెంబర్ 19 (మనం న్యూస్): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్, మార్కెటింగ్ మిషన్ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రం రామ ఉపేందర్ గార్డెన్‌లో ఈ నెల 25వ తారీఖు సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి నిర్వహించే మెగా జాబ్ మేళాకు మండలంలోని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా డి ఆర్డిఓ అధికారులు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బ్యాంకింగ్, సెక్యూరిటీ గార్డ్, ఆటోమొబైల్, ఇన్సూరెన్స్, ఫార్మ, ప్రముఖమైన కంపెనీలలో వరంగల్, హైదరాబాద్ లాంటి మహా నగరాలలో ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి, ఆపైన చదివినటువంటి స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, బయోడేటా ఫామ్, 2 పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, తదితర ధ్రువపత్రాలన్నింటిని తీసుకొని ఇంటర్వ్యూ కు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందగలరని, ఈ మెగా జాబ్ మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని

ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు కాదు
- ముందుగా ఆ మూడు హామీలు ఇవ్వాలి
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

హైదరాబాద్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కషి చేస్తుంటే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు, మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తోందని. కాంగ్రెస్ పార్టీ ముందుగా మూడు హమీలు ఇవ్వాలని హితవు పలికారు. కాంగ్రెస్ తుక్కుగూడ విజయభేరి సభలో ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రకటించిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముందుగా ప్రజలకు మూడు గ్యారెంటీలు ఇవ్వాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ మారారని గ్యారెంటీ ఇవ్వాలన్నారు, స్కాంలు, కుంభకోణాలు చేయమని, తెలంగాణ చరిత్రను తప్పుదారి పట్టించమని గ్యారంటీ ఇవ్వాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందని. మత విద్వేషాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి బీజేపీపై విషం చిమ్మి లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారా, 4 వేల ఫించన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అధికార ఆకాంక్ష తప్పితే దేశ అభివద్ధి మీద ధ్యాస లేదన్నారు. విచ్చలవిడిగా ఉచితాలతో కర్ణాటకలో ఆర్థికి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని.. ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో ఉంటుందని స్పష్టం చేశారు. కవిత, కేసీఆర్ లేఖ రాస్తే. మోదీ మహిళా బిల్లు పెడుతున్నట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళలను గౌరవించే అలవాటు కేసీఆర్ కు లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రకటించిన అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు కనీసం 15 శాతం కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. బీఆర్ ఎస్ కమిటీల్లో మహిళలకు కీలక బాధ్యత ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు.

9వరోజు అంగన్‌వాడీలు భిక్షాటన చేస్తూ నిరసన

దంతాలపల్లి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): మండలం కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న రాష్ట్ర క్యాప్త సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం వారి సమస్యాలను పరిష్కారం చెయ్యకుండా జాప్యం చేస్తుందని దంతాలపల్లిలో అంగన్వాడీలు బిక్షగాటన కార్యక్రమం చేపట్టారు. అధికార కార్యాలయలలో, షాపుల్లో, ప్రజాప్రతినిధులను, నాయకులను వారు కలిసి అంగన్వాడీ లసమస్యలనూ తెలీయా పరుస్తూ భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట, కేంద్ర ప్రభుత్వాలు స్పందించి మా సమస్యలను పరిష్కరించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు, లేని యెడల మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘము నాయకులు అనుమాండ్ల రమాదేవి, విజయ, మంజుల, పంతం వెంకట లక్ష్మీ, ఉమా, లక్ష్మి, మీర, మురగుండ్లస్వరూప, నీలమ్మా, గంగమ్మ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏఓ

కేసముద్రం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలోని వివిధ ఎరువుల షాపులను మంగళవారం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి డీలరు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే రైతులకు అమ్మకం చేయాలన్నారు. ఈపాస్ మిషన్ బ్యాలెన్స్, గోదాం బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని వారు కోరారు. డీలర్లు రైతులకు ఈపాస్ మిషన్, ఆధార్ ద్వారా మాత్రమే పంపిణీ చేయాలని వారు కోరారు. ఎవరైనా డీలర్లు పైన తెలిపిన విధంగా ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులను రైతులకు సప్లై చేయడం ద్వారా మాత్రమే కంపెనీలకు సబ్సిడీలు వెళ్లే అవకాశం ఉన్నందున ప్రతి డీలరు ప్రతి రైతుకు ఆధార్ నెంబర్ ద్వారా ఈ పాస్ మిషన్ ద్వారా సరఫరా చేయాలని ఎవరైనా డీలర్లు పైన తెలిపిన నియమాలను అతిక్రమించినట్లయితే ఎరువుల చట్టం 1985 ప్రకారం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతు సోదరులు ఎరువుల కొనుగోలుకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డులను తీసుకువచ్చి ఎరువులను పొందాలని ఏ

తెలంగాణకు మూటలు ఎలాగూ ఇవ్వరు

- కనీసం మర్యాదైనా చూపండి
- తెలంగాణపై పదే పదే అక్కసు ఎందుకు
- మోదీ వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో తెలంగాణపై మోదీ చేసిన వ్యాఖ్యల పట్ల కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణకు మూటలు ఎలాగూ ఇవ్వరు.. కనీసం మర్యాదైనా చూపండని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఏం చేశారో చెప్పేందుకు. మోదీ పాలనలో ఒక్క విషయమైనా లేదని ఎద్దేవా చేశారు. సందర్భంగా మోదీ చేసిన ప్రసంగంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ''తెలంగాణ మీద.. ప్రధాని మోదీకి పదే పదే అక్కసు ఎందుకు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతున్నా ఎందుకీ వివక్ష తెలంగాణ అంటేనే గిట్టనట్లు మా పుట్టుకను ప్రశ్నించడం పద్ధతేనా పదే పదే తల్లిని చంపి బిడ్డను తీశారని మోదీ అంటున్నారు. అజ్ఞానం, అహంకారంతో ఇంకెన్ని సార్లు మా అస్తిత్వాన్ని అవమానిస్తారు. తెలంగాణకు ఏం చేశారో చెప్పేందుకు.. మీ పాలనలో ఒక్క విషయమైనా లేదు. అందుకే పదేపదే విషం చిమ్ముతున్నారని'' ట్విటర్‌లో మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును మోదీ అవమానించటం ఇదే తొలిసారి కాదని.. చారిత్రక వాస్తవాల పట్ల మోదీ నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతోందని కేటీఆర్ అన్నారు. స్వరాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు 60 ఏళ్లు పోరాడారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను జరుపుకోలేదని చెప్పడం. అవాస్తవమన్నారు. పార్లమెంటులో కాంగ్రెస్‌ను విమర్శించే ప్రయత్నంలో తెలంగాణను అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల త్యాగాలు, భావోద్వేగాలను మోదీ పరిగణించాలని హితబోధ చేశారు. ''వడ్లు కొనండని అడిగితే నూకలు బుక్కమని. మా రైతులని కించపర్చింది మీ కేంద్రమంత్రి కాదా. ఆవు చేలో మేస్తే. దూడ గట్టున మేస్తదా.. మీలాగే మీ మంత్రులు. కోటి ఆశలు, ఆకాంక్షలతో పురుడుపోసుకున్న కొత్త రాష్ట్రానికి సహకరించకపోగా. ఆది నుంచి కక్షను పెంచుకొని. వివక్షనే చూపిస్తున్నారు కదా. ఏడు మండలాలు గుంజుకొని.. లోయర్ సీలేరు ప్రాజెక్టును లాక్కొని పురిట్లోనే మీరు చేసిన తొలిద్రోహాన్ని మర్చిపోం. నీతి ఆయోగ్ చెప్పినా నీతి లేకుండా మిషన్ కాకతీయ, భగీరథ నిధులు ఆపేశారు. కష్ణా నీటి వాటాలు తేల్చకుండా పదేళ్లు దగా చేశారు. కాజీపేట ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకుపోయారు. దశాబ్దాల కలను నాశనం చేశారు. 157 మెడికల్ కాలేజీల్లో ఒక్కటీ ఇవ్వలేదని అన్నారు. పద్నాలుగు సంవత్సరాలు పోరాడి.. దేశాన్ని ఒప్పించి మెప్పించి సాధించుకున్న స్వరాష్ట్రం పట్ల ఎందుకంత చులకన భావం అని ప్రధాని మోదీని మంత్రి కేటీఆర్ నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంలో ప్రతిసారి పనిగట్టుకొని.. తమ ఆత్మగౌరవాన్ని గాయపర్చి ఎందుకు ఆనందిస్తున్నారన్నారు. ఇలా బయ్యారం బొగ్గు గనులు, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ దా, సింగరేణి ప్రైవేటీకరణ వంటి విషయాలపై మంత్రి కేటీఆర్ ప్రధానిని ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు రావు : ఈడీ, ఐటీ, సీబీఐలను ఎన్డీయే కూటమిలో చేర్చుకొని. ప్రతిపక్షాలపై ఉసిగొల్పి ప్రభుత్వాలను పడగొట్టడమే పనిగా పెట్టుకున్న బీజేపీకి పొద్దున లేచి ప్రజాస్వామ్య సుద్దులు చెప్పడం విచిత్రమని ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజన్ నినాదంతో ఊదరగొట్టే భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. డిపాజిట్లు పోగొట్టుకోవడంలో మీరు మళ్లీ సెంచరీ కొట్టడం పక్కానని కేటీఆర్ అన్నారు.

పార్లమెంటు సాక్షిగా ప్రధాని క్షమాపణలు చెప్పాలి :

పార్లమెంట్‌లో ఇచ్చిన విభజన హామీలకు పాతరేసి అబద్ధాల జాతర చేస్తామంటే సహించబోమని, భరించలేమని అన్నారు. ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని దగా చేసి మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేసినప్పుడు మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ పుట్టుకనే అవమానించిన బీజేపీకు ఇక్కడ పుట్టగతులు ఉండవని తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం ఆపాలని.. అదే పార్లమెంట్ సాక్షిగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ద్వేషం కాదు దేశం ముఖ్యమన్న కేటీఆర్.. దేశం అంటే రాష్ట్రాల సమాహారం అని గుర్తు చేశారు.

టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

బోనకల్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి జిల్లా కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం దీక్షా శిబిరాన్ని టిడిపి ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ రామనాధం సందర్శించిన అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరసనలకు అన్ని వర్గాలవారు సంఘీభావం ప్రకటిస్తున్నారని, బిఆర్ యస్ పార్టీ మాత్రం ఒక వైపు రాజకీయాలకు అతీతంగా సంఘీభావం తెలుపుతున్నామని చెప్పి, మరోవైపు విప్రో సర్కిల్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఐటి ఉద్యోగులపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు అక్రమ నిర్బంధానికి నిరసనగా, మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగే రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని డా.రామనాధం ప్రారంభించారు. చంద్రబాబు గారు త్వరలోనే నిర్దోషిగా బయటకు వస్తారని, అంతవరకు ప్రజాస్వామ్య పద్ధతిలో టిడిపి నిరసనలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు స్పష్టంగా అవగతమైందని

తెలిపారు. మధిర టిడిపి రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు మాట్లాడుతూ లేని ఆరోపణలు సృష్టించి, అన్యాయంగా చంద్రబాబుని అరెస్ట్ చేసారని, అతిత్వరలో కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారని పేర్కొన్నారు. బోనకల్ మండల టిడిపి అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా నిర్బంధించినందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు. నిరాహార దీక్షలో రాష్ట్ర నాయకుడు చేరూరి శేఖర్ బాబు, రాష్ట్ర ఐటిడిపి ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మేడేపల్లి రాణి, బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, కార్యదర్శి మరీదు బరకయ్య, మధిర టౌన్ పార్టీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, నాయకులు ఇల్లందులపాడు మాజీ సర్పంచ్ చావా శివాజి, పాశం రామనాథం, తుళ్లూరి శ్రీనివాసరావు, వట్టికొండా రామ్మోహన్ రావు, మాదల నరసింహారావు, వనమా వెంకటేశ్వరరావు లకు, డాక్టర్ రామనాథం పూలమాలలు వేసి దీక్షను ప్రారంభింపచేసారు. టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, సీనియర్ టిడిపి నాయకులు గద్దల ప్రకాశరావు, నాయకులు గడ్డం రమేష్, మేడా వెంకటేశ్వరరావు, చావా శ్రీనివాసరావు, వట్టికొండ నాగేశ్వరరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, తన్నీరు రామకృష్ణ, గద్దల ఆశీర్వాదం, ఇంటి చంద్రమౌళి, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నండ్రు కనకారావు, చటారి ముసలి, వరమ్మ, మన్నేపల్లి రత్నకుమారి, కోనేరురాణి, పి. వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఈశ్వరరావు, పుట్టా భాస్కర్, గద్దల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

28న పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు 'మన కాలపు జాషువా' పురస్కారం ప్రదానం

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : మహా కవి జాషువా జయంతి సందర్భంగా ఈ నెల 28న పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు మన కాలపు జాషువా పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లుయా జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష, కార్యదర్శులు ముప్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఖమ్మం నగరంలోని సంక్షేమ భవన్లో కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం అవిష్కరించారు. అనంతరం ముప్వా, పగిడిపల్లి మాట్లాడుతూ జెడ్పీ సమావేశ మందిరంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ, గౌరవ అతిధులుగా జి.లక్ష్మి నర్సయ్య, ఆచార్య సి.ఖాసీం హాజరు కానున్నట్లు తెలిపారు. సాహితీ వేత్తలు, అభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెపాక నర్సయ్య, కొత్తపల్లి గురు ప్రసాద్, నారపోగు సుధాకర్, ఎన్. గోపి, దారెల్లి వెంకయ్య, కోండ్రు బ్రహ్మం, నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

ఖమ్మం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : స్థానిక బైపాస్ రోడ్ ప్రాంతంలోని తారకరామా ఆటోనగర్‌లో శ్రీ కాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు,ఎన్.బి.ఐ.టి.,ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చేపడుతున్న తారక రామ ఆటో నగర్ కో ఆపరిటీవ్ సొసైటీ వారిని కూడా ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్ లోకూడా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలనిఆయన ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ బాధ్యులు మహంకాళి మల్లికార్జునరావు,కేసుగాని రవి, గంగవరపు శ్రీనివాసరావు, భాస్కర్, కృష్ణమూర్తి, చారి, మహేష్ యాదవ్ గణపతి, తదితరులు పాల్గొన్నారు

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

- ట్రాఫిక్ సిఐ అశోక్‌కి వినతి

ఖమ్మం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : బిసీ కాలనీ, టీఎన్జీవో కాలనీ, కరుణగిరి, రమణ గుట్ట ఆటో అడ్డాలకు ఆటో స్టాండ్ కేటాయించాలని సిఐటియు అనుబంధం తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై విక్రం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి విష్ణు, జిల్లా ఉపేందర్ కోరారు. ఈ మేరకు ట్రాఫిక్ సిఐ అశోక్‌కి మంగళవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం నగరం కేంద్రంలోని మయూరి సెంటర్ నుండి ప్రజలకు సానుకూలంగా వెళ్లే మార్గాలైన రమణగుట్ట, కరుణగిరి, బీసీ కాలనీ, టీఎన్జీవో కాలనీలకు ఆటో స్టాండులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండగలు ఉపేందర్, హనుమంతరావు, సంగయ్య, డ్రైవర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

ఖమ్మం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఖమ్మంలోని జిల్లా కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 5వ రోజు ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రేస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శిచుండూరు రాజేశ్వరి, చెరుకూరి రమేష్, నల్లఝుల రంజిత్, తాళ్లూరి శ్రీనివాస్, పారుపల్లి సురేష్, టిఎన్ టి యుసి నాయకులు మంద వెంకటనారాయణ, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసిరెడ్డి భాస్కర్రావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జునపు శ్రీనివాస్ మహిళా అధ్యక్షు రాలు మందపల్లి రజని, కార్యదర్శి కామ అనితా, కొలికొండ మురళి, పాలడుగు క్రిష్ణప్రసాద్, చంద్ర రవి, మంకెన శ్రీనివాస్, నాగండ్ల లక్ష్మణ్, కూచిపూడి జై, కన్నేటి పృద్వీ, కాంపాటి విజయ్, బొల్లికొండ హనుమంతు, చావా నరేంద్ర, చావా అజయ్, జక్కంపూడి రామాంజనేయ, చిరు మామిళ్ల రవి, రావెళ్ల అనంతరామయ్య , తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఓటర్ల జాబితాపై నిగ్గు తేల్చండి

- పాలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి స్వర్ణ కుమారి ఫిర్యాదు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : పాలేరు నియోజక వర్గ పరిధిలో ఉన్న డబుల్ ఓటర్ల జాబితా పై నిగ్గు తేల్చాలని కోరుతూ పాలేరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ తహశీల్దార్ రామకృష్ణకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి మంగళవారం ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1500 కు పైగా ఓటర్ల పేర్లు రెండు వేర్వేరు పోలింగ్ బూత్ కేంద్రాల్లో నమోదై ఉన్నట్లు తాము గుర్తించామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వారు గుర్తించిన జాబితాను ఎన్నికల అధికారికి అందచేశారు. ఈ సందర్భంగా స్వర్ణకుమారి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో 1568 మంది ఓటర్లలో కొంతమంది ఓటర్ల పేర్లు ఇక్కడే ఉన్న రెండు వేర్వేరు పోలింగ్ బూత్‌లలో నమోదై ఉన్నాయన్నారు. అదేవిధంగా మరికొంతమంది ఓటర్ల పేర్లు పాలేరు నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ కేంద్రాలతో పాటు ఇతర నియోజకవర్గాల్లో అక్కడ ఉన్న పోలింగ్ బూత్ కేంద్రాల్లోనూ నమోదై ఉన్నాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఆధారాలతో సహా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించమన్నారు. ఆ జాబితాను పరిశీలించి డబుల్ ఓటర్లను తొలగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గానికి చెందిన మండలాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం లౌకిక శక్తుల రక్షణే ధ్యేయం

- మతోన్మాద శక్తులను నిలువరించండి
- జనసేవాదళ్ ముగింపు సభలో నారాయణ

ఖమ్మం, సెప్టెంబర్ 19, (మనం న్యూస్) : ప్రజాస్వామ్య, లౌకికశక్తుల పరిరక్షణే ధ్యేయంగా జనసేవాదళ్ కార్యకర్తలు పని చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ కోరారు. దేశ రక్షణలో దేశ సైన్యం ఉంటే, జన సేవాదళ్ దేశాన్ని మతోన్మాద శక్తుల నుంచి కాపాడేందుకు రెడ్ ఆర్మీలా పనిచేయాలన్నారు. పది రోజుల పాటు ఖమ్మంలో జరిగిన జనసేవాదళ్ జాతీయ స్థాయి శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలు శిక్షణపొందారు. ముగింపు సందర్భంగా కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్ తదితరులు జనసేవాదళ్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నాయని స్వేచ్ఛను హరిస్తున్నాయన్నారు. చారిత్రిక నేపథ్యం గల భారత రాజ్యాంగానికి సైతం తూట్లు పొడిచి తమకు సానుకూలమైన అంశాలను రాజ్యాంగంలో పొందుపర్చాలని చూస్తున్నారని ఆరోపించారు. విపత్కర పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు, సామాన్య ప్రజలకు అండగా నిలిచి పోరాటం చేశాయని నారాయణ గుర్తు చేశారు. సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు గడచిన సందర్భంగా 2024 డిసెంబరు 26న ఢిల్లీలో లక్ష మంది జనసేవాదళ్ కార్యకర్తలతో ఎర్ర కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా ఉద్యమాలకు జన సేవాదళ్ కార్యకర్తలు దన్నుగా నిలవాలని నారాయణ కోరారు. యువతతో మార్పు : కూనంనేనియువత తోనే సమాజ మార్పు త్వరితగతిన సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. జనసేవాదళ్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ పాలకుల నిర్ణయాలతో యువత నైరాశ్యంలో ఉందన్నారు. జనాబాలో సగభాగం కలిగిన యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఆందోళన చెందుతుందని ఆయన తెలిపారు. పోరాటాల ద్వారానే పాలకుల వైఖరిలో మార్పు వస్తుందని ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఉద్యమించాలన్నారు. జనసేవాదళ్ కమ్యూనిస్టు పార్టీకి సైన్యం లాంటిదని సాంబశివరావు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారందరికీ ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మహ్మద్ మౌలానా, నార్ల వెంకటేశ్వరరావు, యువజన విద్యార్థి సంఘాల నాయకులు సిద్దినేని కర్ణకుమార్, రావి శివరామ కృష్ణ, తోట రామాంజనేయులు, నానబాల రామకృష్ణ, ఇటీకాల రామ కృష్ణ, శ్రావణ్ పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు అంతర్జాతీయ గుర్తింపు

- ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డు

కరీంనగర్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): అత్యుత్తమ విద్యావిధానాల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తోన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది. అమెరికాలోని న్యూయార్క్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కార్యక్రమంలో అంతర్జాతీయ గ్రీన్ స్కూల్ అవార్డును సొంతం చేసుకుంది. ప్రపంచ అతిరథమహారథులు, ప్రఖ్యాత వ్యక్తుల చేతుల మీదుగా పాఠశాలలో అవలంభిస్తోన్న విద్యా విధానాలను ప్రశంసిస్తూ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ద్వారా విద్యాసంస్థల బాధ్యత మరింత రెట్టింపైందన్నారు.అత్యాధునిక వసతులతో విద్య, సమాజానికి ప్రామాణికంగా నిలుస్తూ, పరిరక్షణకు చేయూతనిస్తూ తమ విద్యాసంస్థలు అగ్రగామిగా కొనసాగుతున్నాయన్నారు. పాఠశాలలో అందిస్తున్న ప్రతి వసతి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉందని చెప్పారు. ప్రతి అంశాన్ని చక్కగా బోధిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ఉత్తమంగా కార్యకలపాలను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. పాఠశాల వార్షిక ప్రణాళికలో భాగంగా అపార అనుభవం గల ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణత్య విద్యతో పాటు సర్వతోముఖాభివద్ధికై అహర్నిశలు కషిచేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామని ఆయన చెప్పారు. ఇదే విధంగా తమ విద్యాసంస్థల్లో పర్యావరణ పరిరక్షణ పద్ధతులను స్ఫూర్తిదాయకంగా అమలు పరుస్తున్నామని తెలిపారు. గత 33 సంవత్సరాలుగా అనుసరిస్తున్న బోధన పద్ధతులు, ఆదర్శనీయంగా కొనసాగిస్తున్న బోధనతో మార్గ దర్శకంగానిలుస్తూ సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నట్లు నరేందరెడ్డి సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రతిష్టాత్మక అవార్డు రావడం వల్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అవార్డు రావడానికి ఎల్లప్పుడు చేయూతనిస్తూ ఉత్సాహపరుస్తోన్న తల్లిదండ్రులకు, తరగతి గదుల్లో అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోన్న సిబ్బంది, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరుపై యువకుల నిరసన

- మధ్యాహ్న భోజన పథకాన్ని నీరు గారుస్తోందని ఆందోళన

చిగురుమామిడి, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని నీరుగారస్తోందని పేర్కొంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో యువకులు మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన గ్రామంలోని యువకులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందక నానా అవస్థల పాలవుతున్నారని పేర్కొంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించుకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థులు ఆకలితో ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. నిరుపేద విద్యార్థులకు సరైన ఆహారం అందక అలమటిస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలలో నెలకొన్న పలు సమస్యలు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతన వంట గదుల నిర్మాణం పూర్తి చేసి దాదాపు సంవత్సరం గడుస్తున్నా నిరుపయోగంగా ఉన్నాయని ఇంకా వాటిని ప్రారంభించలేదని కేవలం నిధుల కోసమే వంటగదులు నిర్మాణం చేశారా..? అని ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని పరిశుభ్రత విషయంలో స్కూల్ ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనం దగ్గరలో ఉండటం వలన, విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగినట్లయితే, బాధ్యత ఎవరు తీసుకుంటారన్నారు. వెంటనే పల్లె ప్రకృతి వనాన్ని స్కూలు నుండి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల ప్రాంతంలో ఇంకుడు గుంత నిర్మాణం కోసం గుంతను తవ్వించిన గ్రామపంచాయితీ పాలకవర్గం గత మూడు నెలలుగా మధ్యలోనే పనులను నిలిపివేసిందన్నారు. ఈ గుంతలో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలిచి దోమలకు ఆవాసంగా మారిందని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ఇంకుడు గుంతను పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వంట గదులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ గ్రామ యువకులు బోయిని వంశీకృష్ణ, దామ శ్రీనివాస్, ఠాకూర్ రానా, బోయిని ప్రశాంత్, బోయిని విజయ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు..

రైతులకు రుణమాఫీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు,సెప్టెంబర్ 19, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశామని, మళ్లీ నూతన రుణాలు మంజూరు చేయించి రైతులకు అండగా నిలబడుతామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం పేర్కొన్నారు. మండలంలో ని కొర్లగూడెం గ్రామంలో రైతులకు మంగళవారం రుణమాఫీ పత్రాలు అందజేసి నూతన రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రుణమాఫీ చేపట్టిందని అన్నారు. కొర్లగూడెం సొసైటీ పరిధిలోని వంద మంది రైతులకు 75 లక్షల రూపాయల రుణమాఫీ పత్రాలను రైతులకు అందజేసి మంజూరు చేసిన నూతన రుణాలను పంపిణీ చేశారు. రుణమాఫీ ప్రక్రియ నెలాఖరు వరకు జరగనున్నదని మిగతా రైతులకు రుణమాఫీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

నూతన సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఏన్కూరు, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): మండల పరిధిలోని నూకలంపాడు, జన్నారం గ్రామాల్లో సుమారు రూ.20 లక్షలతో నూతన సిసి రోడ్లకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధి తన లక్ష్యమని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడు ఎద్దుల్లా పరిగెడుతున్నాయని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఇంజం శేషగిరిరావు, ధరావత్ పద్మ, మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, ఎంపీటీసీ స్వర్ణ శ్రీలత, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు బానోతు సురేష్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మేడ ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూక్య చందులాల్ నాయక్, ఉప సర్పంచ్ అడపా రామారావు, సొసైటీ డైరెక్టర్లు పులబాల నర్సింహారావు, వర్ధబోయిన శ్రీను, అధికారులు డీఈ వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ బి.వేణుమాధవ్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నారాయణ రావును కలిసిన ఎమ్మెల్యే పైలెట్



బషీరాబాద్ సెప్టెంబర్ 19, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో పైలెట్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా ఈరోజు బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావును ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారు కలిశారు. ఈ సందర్భంగా వారు పలు అభివృధి పనుల విషయాలు మరియు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించి కార్యకర్తలతో ముచ్చటించారు.

ప్రభుత్వ పథకాలలో దివ్యాంగులకే మొదటి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే షకీల్ ఆమేర్

బోధన్, సెప్టెంబర్ 19, (మనం న్యూస్): తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు,బీసీ బందు, మైనారిటీ బందు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తదితర ప్రభుత్వ పథకాల మొదటి ప్రాధాన్యత వికలాంగులకే ఇస్తామని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. మంగళవారం స్థానిక ఏ అర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు 3016 నుండి 4016 కు పెంచిన సందర్భంగా, అదేవిధంగా బీడీ టేకే దారులకు నూతనంగా ఆసరా పింఛన్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 3869 మంది దివ్యాంగులకు కోటి యాభైఐదు లక్షలు అదనంగా పించన్ డబ్బులు చెల్లిస్తామని అన్నారు. కేసీఆర్ కేవలం మాటలు చెప్పే నాయకుడు కాదని ఇచ్చిన హామీలు అమలు చేసి చేతల్లో చూపే నాయకుడన్నారు. యాభై సంవత్సరాలపాటు పాలించిన పార్టీలు కేవలం వందల్లో పింఛన్లు ఇస్తే 10 సంవత్సరాల అవకాశం ఇస్తే కేసీఆర్ వేలల్లో పింఛన్లను అందిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో వారు ఇచ్చే పింఛన్లు ఇప్పటికే 200 వందలేనని అన్నారు.మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి హాయాంలో కూడా ఊరికి ఐదు, పది మందికి మాత్రమే పించన్లు అందేవని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతిపక్ష నేతలను అక్కడి ప్రభుత్వం జైళ్లలోపెడుతుందని,కానీ కేసీఆర్ మాత్రం ప్రతిపక్షాలు తనను ఎంతగా విమర్శించిన వారిని కడుపులో పెట్టుకుని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వ లబ్ధి పొందని ప్రతిపక్ష నాయకుడు బూతద్దం పెట్టి వెతికినా దొరకడని అన్నారు. నియోజకవర్గ ప్రజలు గ్రామసభలు ఏర్పాటు చేసుకొని కేసీఆర్ ను విమర్శిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను గట్టిగా నిలదీయాలని సూచించారు.ఇలాంటి నాయకుల మాటలు నమ్మి అన్నం పెట్టే వారికి సున్నం పెడదామా అని సభికులను ప్రశ్నించారు.3869 మంది పించన్లు అందుకుంటున్న వికలాంగ పెన్షనర్లకు త్వరలో తన తరుపున ప్రత్యేక కానుక అందిస్తానని తెలిపారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్,బోధన్ మండల పరిషత్ అధ్యక్షురాలు బుద్ధె సావిత్రిరాజేశ్వర్,మార్కెట్ కమిటీ చైర్మన్ వి అర్ దేశాయ్, డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, సాలూర అధ్యక్షుడు నర్సయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బుద్దెరాజేశ్వర్ ఆన్ని మండలాల అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సురేష్

భీంగల్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): మండలంలోని బాబాపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల నుండి మతి స్థిమితం లేని తిరుగుతున్న వ్యక్తి సోమవారం పంట పొలాల్లో బురద లో పడిఉండగా అక్కడికెళ్ళి వెళ్తున్న కానిస్టేబుల్ సురేష్ చూసి వెంటనే ఎస్ఐ హరి బాబుకు సమాచార ఇవ్వగా వ్యక్తి పరిస్థితి ఎలా ఉందో చూసి వారికి ఎలాంటి సాయం చేయాలో తెలపడంతో వెంటనే ఆ కానిస్టేబుల్ సురేష్ ఆ వ్యక్తిని బయటకు తీసి చికిత్స కోసం హాస్పిటల్ కు గ్రామ సర్పంచ్ అతిక్ ఫోన్ చేసి ఆ వ్యక్తికి దగ్గర్లోని ఆసుపత్రికి ఆటో లో పంపించారు. మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సురేష్‌ను గ్రామస్తులు అభినందించారు.

కాంగ్రెస్‌లో చేరిన మోతే గ్రామం యువకులు

భీంగల్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): వేల్పూర్ మండలం మోతే గ్రామానికి చెందిన 40 మంది యువకులు ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టితోనే యువతకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టినీ ముత్యాల సునీల్ కుమార్‌ను గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ గారు వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డైడి. సురేష్, బేజ్జోరా మాజీ సర్పంచ్ మూడెడ్ల అశోక్, మహిపల్, జుబైర్, నవీద్ భాయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి పాలాభిషేకం

- జాగృతి జిల్లా కన్వీనర్ అవంతి

నిజామాబాద్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): నిజామాబాద్ భారత్ జాగృతి అధ్వర్యంలో ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం వద్ద కవిత చిత్రపటానికి మహిళా నేతలు, జాగృతి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.మొదట కేసీఆర్ కమాన్ నుండి క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ గా తరలి వచ్చి పాలభిశేకం చేశారు. ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని వారు హర్షం వ్యక్తం చేశారు. మహిళల హక్కుల కోసం గళం వినిపించడంలో ఎమ్మెల్సీ కవిత ఎప్పుడు ముందు ఉంటారని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా విశేషంగా కృషి చేస్తున్న కవితకి ధన్యవాదాలు తెలిపారు. కవిత పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళల ప్రజా ప్రతినిదులు ముందుకు వచ్చి బిల్లుకు మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఇది యావత్ మహిళా లోకం విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు అపర్ణ, సుమన రెడ్డి, విశాలిని రెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి రావు, నరాల సుధాకర్, లక్ష్మి నారాయణ, యువ నాయకులు చిన్ను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

- బిల్లుకు మేం 100 శాతం మద్దతు ఇస్తామన్న కేకే

హైదరాబాద్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి సపోర్ట్ ఇస్తుందని బీఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కే. కేశవరావు అన్నారు. బిల్లుకు మేం 100 శాతం మద్దతు ఇస్తామన్నారు. గతంలో రాజ్యసభలో బిల్లు వచ్చినపుడు నేను మాట్లాడా ను. మహిళా బిల్లులో బీసీ మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ ఉంది అని ఆయన పేర్కొన్నారు. 2010లో కూడా ఇదే సమస్య వచ్చింది. కొన్ని పార్టీలు బీసీలకు వ్యతిరేఖంగా ఉన్నాయి. బీసీలను ఆణగదొక్కెందుకు ప్రయత్నం చేస్తున్నారు అని కేవశరావు అన్నారు. ఎక్కడయినా ఏ పార్టీ అయినా.పెత్తనం ఉన్న చోట బీసీలను అణిచి వేస్తున్నారు అంటూ కామెంట్స్ చేశాడు. బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో బీఆర్ఎస్ పార్టీ కొంత బెటర్ అని బీఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కే. కేశవరావు అన్నారు. మహిళ బిల్లు కోసం ఎందరో ఉద్యమం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా బిల్లు కోసం కొట్లాడింది. మహిళా నాయకురాలిగా కవిత ఉద్యమం చేస్తోంది అని ఆయన వ్యాఖ్యనించారు. బీసీలు పోరాడాలి మార్చాలి. చెప్పిందే చెయ్యాలి అని ఆయన అన్నారు. అయితే, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు బిల్లు ఇప్పటిది కాదు. ఈ బిల్లును 1996లో హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది అని కేశవరావు అన్నారు. 1996 తర్వాత వాజ్‌పేయీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టినప్పటికీ ఈ బిల్లు సభ ఆమోదాం లేదు. చివరకు ఈ బిల్లు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినప్పటికి లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఇక, 2014లో లోక్‌సభ రద్దు కావడంతో అక్కడ బిల్లు నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేబినెట్ ఈ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టడంతో పలు పార్టీలు ఈ బిల్లుకు సపోర్ట్ చేస్తున్నాయి.

థర్డ్ ఫ్రంట్‌కు కేసీఆర్ నాయకత్వం వహిస్తే బాగుంటుంది

- తెలంగాణలో బీజేపీ బండి పంక్చర్ అయింది
- బీజేపీ, కాంగ్రెస్‌పై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఆగ్రహం

హైదరాబాద్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ దూకుడు పెంచారు. బీజేపీ, కాంగ్రెస్‌పై తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. తెలంగాణలో బీజేపీ బండి పంక్చర్ అయిందని, ఉన్న గాలిని కూడా ప్రజలు తీసేశారని అసదుద్దీన్ పేర్కొన్నారు. దేశంలో థర్డ్ ఫ్రంట్ వచ్చేందుకు బలమైన అవకాశాలు ఉన్నాయని, ఈ ఫ్రంట్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వం వహిస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. కేసీఆర్, మాయవతి ఏ కూటమిలో లేరని, ప్రాంతీయంగా గట్టి పట్టు ఉన్న పార్టీలు రెండు కూటముల్లో లేవని చెప్పారు. ఓబీసీలు, దళితులకు రిజర్వేషన్లను పెంచాలంటున్న కాంగ్రెస్.. మరి ముస్లింల అంశంలో ఏం చెబుతుందని ఓవైసీ సూటిగా ప్రశ్నించారు. అటు మహారాష్ట్రలోనూ ముస్లిం రిజర్వేషన్ల విషయం ఎందుకు మాట్లాడరంటూ నిలదీశారు. తెలంగాణలో ముస్లింలు సేఫ్‌గా ఉన్నారని, కర్నాటకలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు శాంతి భద్రతలు మరీ దారుణంగా ఉండేవని, ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం అయిందని అసదుద్దీన్ విమర్శించారు. ఇక తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని, ఆర్థిక వ్యవస్థ చాలా బలంగా ఉందంటూ అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎలాంటి దాడులు జరగవంటూ ఒవైసీ అన్నారు. తెలంగాణలో ఎలాంటి సమస్యలు లేకుండా కేసీఆర్ మంచిపాలన అందిస్తున్నారని చెప్పారు. ఇక తాము దేశవ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, బీజేపీ నేతలు తమ ప్రాంతంలో పోటీ చేస్తామంటున్నారు.. రండి తాడోపేడో తేల్చుకుందామంటూ ఓవైసీ సవాల్ విసిరారు. అయితే, ఎంఐఎం అధినేత టికెట్లపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సారి ఎన్నికల్లో ఎంఐఎం సిట్టింగ్‌లకు టికెట్ కేటాయిస్తామో.. లేదో.. చెప్పలేమంటూ బాంబు పేల్చారు. మరోవైపు ప్రజలు బీజేపీ, కాంగ్రెస్‌లను చిత్తుగా ఓడించాలని ఓవైసీ పిలుపునిచ్చారు. జమ్ము కశ్మీర్‌లో భారతీయులపై పాకిస్తాన్ తీవ్రవాదులు దాడులు చేస్తుంటే అహ్మదాబాద్‌లో ఇండియా, పాక్ మ్యాచ్ నిర్వహించడం ఆశ్చర్యం కలిగిస్తోందని ఆయన అన్నారు.తెలంగాణ రాజకీయాల్లో ఎంఐఎం పాత్ర విలక్షణమైనదంటూ అసదుద్దీన్ పేర్కొన్నారు. అయితే, మజ్లిస్ పార్టీ గెలిచే సీట్లతో మాత్రం బలమైన వారిని బరిలో ఉంచి.. మిగతా చోట్ల నామమాత్రంగా అభ్యర్థులను పోటీకి దింపుతోంది. ప్రస్తుతం ఎఐఎంకి ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. గత ఎన్నికల్లో అందరు సిట్టింగ్‌లకు చోటు లభించినా.. ఈ సారి మాత్రం ఎక్కువ మందికి టికెట్లు రావని పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. అసదుద్దీన్ తాజా వ్యాఖ్యలు కూడా అదే నిజమని చెబుతుంటడంతో సిట్టింగుల్లో గుబులు మొదలైంది. ఎప్పుడూ బిజీగా ఉండే అసదుద్దీన్.. ఇటీవల బైక్ రైడింగ్ చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. హైదరాబాద్ నగరంలో బైక్ లప్పై తిరుగుతూ.. ఆకట్టుకుంటున్నారు. తాజాగా. కుమారుడు సలావుద్దీన్‌తో కలిసి బైక్ రైడింగ్ నిర్వహించారు.

అమరవీరుల మరణానికి కారణం కాంగ్రెస్సే

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): తెలంగాణ అమరులను, వారి త్యాగాలను అవహేళన చేస్తూ ప్రధాని మోదీ మాట్లాడడం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానపరచడమేనని రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. మీ స్క్రిప్ట్ రైటర్‌ను మార్చుకోండి పప్పుజీ అంటూ ఎక్స్ వేదికగా హితవు పలికారు. 1400 మంది అమరవీరుల మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు సిగ్గు లేకుండా ప్రధానిని ప్రశ్నిస్తోందని బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకే ఓటు-రెండు రాష్ట్రాలు అని తొలిసారి పిలుపునిచ్చింది దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయినని చెప్పి తెలిపారు. రాహుల్ గాంధీ ముత్తాత నుంచి ఇప్పటి వరకు అందరూ.. తెలంగాణను మోసం చేశారని ఆరోపించారు. వందలాది మంది అమరవీరుల మరణానికి కారణమైనందుకు నెహ్రూ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు క్షమాపణలు చెప్పాలని ప్రశ్నించారు. జవహర్‌లాల్ నెహ్రూ- జెంటిల్‌మెన్ ఒప్పందం పేరుతో తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేశారని బండి సంజయ్ అన్నారు. 1969లో ఇందిరాగాంధీ అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా దాదాపు 369 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన రోజు నుంచి తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 1400 మంది ప్రాణాలను బలిగొన్న తర్వాత రాబోయేది బీజేపీ ప్రభుత్వమని తెలిసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారని బండి సంజయ్ ట్విటర్ వేదికగా విమర్శలు చేశారు.

మోడీ తెచ్చిన మహిళ బిల్లుకు అన్ని పార్టీలు సపోర్ట్ ఇవ్వాలి

- బీజేపీ రాజ్యసభ్య సభ్యులు లక్ష్మణ్

న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును లోక్సభలో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీనిపై బీజేపీ రాజ్యసభ్య సభ్యులు లక్ష్మణ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మోడీ తెచ్చిన మహిళ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలి. మహిళాల అభ్యున్నతికి మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చింది. బిల్లును వ్యతిరేకించేవారు రానున్న రోజుల్లో రాజకీయంగా పుట్టగతులు ఉండవు అని ఆయన తెలిపారు. బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చిన మహిళ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఓటు వెయ్యాలి అని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండదు అంటూ ఆయన పేర్కొన్నారు. మహిళ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసే బీఆర్ఎస్ మహిళల కోసం ఎన్ని సీట్లను కేటాయించిందో ప్రజలకు తెలుసు అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ మొదటి క్యాబినెట్‌లో కనీసం ఒక్క మహిళ మంత్రి కూడా లేదు. మీరు మహిళా బిల్లు మా పోరాటం వల్లే వచ్చిందంటూ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో యూపీఏ హయాంలో బిల్లును ప్రవేశ పెట్టినప్పటికి దాని మిత్ర పక్షాలే ఈ బిల్లును అడ్డుకున్నాయి. రాజ్యసభలో ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే మాటలు కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏంటో నిరూపిస్తుంది అని లక్ష్మణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు తప్పకుండా ఆమోదం పొందుతుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం

ఆర్మూర్, సెప్టెంబర్ 19. (మనం న్యూస్): ఆదివారం విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలకు సంబంధించిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పట్టణంలోని రాజారాం నగర్ కాలనీలో సిడబ్ల్యుసి మెంబర్, బీహార్ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ మదన్మోహన్ జా ఆవిష్కరించారు. అనంతరం రాజారాం నగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు తహెర్ బిన్ హందాన్ , పీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్ర మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి,పిసిసి ప్రచార కమిటీ మెంబర్ కోల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్,సత్యనారాయణ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హబీబ్ ఫ్లోర్ లీడర్ మహిమూద్ అలి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కాళ్లగడ్డ శ్రీకాంత్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్ నాయకులు అఖిల్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్షత్రియ మహిళ ఉపాధ్యాయులకు సన్మానం

- క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో

ఆర్మూర్, సెప్టెంబర్ 19: (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో క్షత్రియ కులస్తులైన మహిళా ఉపాధ్యాయులకు మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, కౌన్సిలర్ సంగీత ఖాందేశ్‌లు పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ మినీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షత్రియ కులానికి చెందిన బాదాం శ్యామల, షికారి కమల, పడాల్ మమత, లక్ష్మీ బాయి, చందు వనిత, చౌల్ సంగీత, బచ్చేవాల్ గీత, అల్జాపూర్ రేణు, గటడి స్వాతి, పవార్ అంబికా, రంజిత, బొచ్కర్ లత లను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పండిత్ వినీత, సంగీత ఖాందేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదన్నారు. అనేకమంది విద్యార్థులకు విద్యాదానం చేస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. రాబోయే రోజుల్లో మహిళా మండలి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ అల్జాపూర్ రేవతి, సభ్యులు డీజే సులోచన, హజారి అనసూయ, అల్జాపూర్ రాజ సులోచన, సాత్ పుతె మంజుల, డీజే యశోద, బారడ్ రమాదేవి, జెస్సు లలిత, బొచ్కర్ వీణ, వైద్య కవిత, బొచ్కర్ సునీత, బాదం సునంద, బారడ్ సింధు, సంతని స్వప్న, పోహార్ రజిని, బాదం రజిని, అల్జాపూర్ చంద్రకళ, శాంతి, వడ్డ సుధా, పడాల్ మంజుల, దోండి లలిత తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

బోధన్ ,సెప్టెంబర్ 19, (మనం న్యూస్): బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో 4వ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు.ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే ఈ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలోనే ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత నాల్గు రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో దీక్షలను కొనసాగిస్తున్నారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి అన్నారు. బీజేపీ పార్టీ మాదిగలకు 9 సంవత్సరాలనుండి మోసం చేస్తుందని అన్నారు.మాదిగ జాతి లక్ష్యం వర్గీకరణే అని, మాకు న్యాయం చేసిన వారికి ఎవరికైనా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాదిగ, భూరె శంకర్ మాదిగ, తాడెం అబ్బయ్య మాదిగ, గుర్రాల మోహన్ మాదిగ, సంజీవ్, వినయ్, ఉదయ్ కిరణ్, సాయిలు, మల్లికార్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకి పూర్తి మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని బీ ఆర్ఎస్ పార్లమెంటరి పార్టీ నేత కేశవరావు వ్యాఖ్యానించారు. మంగళ వారం నాడు బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. మహిళా బిల్లుతో పాటు, బీసీ మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలి. 2010లో కూడా ఇదే సమస్య వచ్చింది. కొన్ని పార్టీలు బీసీలకు వ్యతిరేఖంగా ఉన్నాయి. బీసీలను అణగదొక్కెందుకు ప్రయత్నం చేస్తున్నాయి. ఎక్కడయినా ఏ పార్టీ అయినా, పెత్తనం ఉన్న చోట బీసీలను అణిచి వేస్తున్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పించడంలో బీఆర్ఎస్ కొంత బెటర్. మహిళ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితనే కాదు ఎందరో ఉద్యమం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మొత్తం మహిళా బిల్లు కోసం కొట్లాడింది. మహిళా నాయకురాలిగా కవిత ఉద్యమం చేస్తోంది. ఎన్నికల్లో బీసీలకు సీట్ల గురించి అన్ని పార్టీలు ఒకే వైఖరితో ఉన్నాయి. బీసీలు పోరాడాలని కేశవరావు పేర్కొన్నారు.

యూపీఏ హయాంలోనే బిల్లుకు రూపకల్పన

- రాజ్యసభలో ఆమోదం పొందేందుకు రెండేళ్లు పట్టింది
- బీజేపీ మద్దతుతో ఎగువసభలో బిల్లు ఆమోదం
- ఆమోదం పొందినప్పటికీ చట్ట రూపం దాల్చలేదు
- మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- కేబినెట్ నిర్ణయాన్ని స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 :కేబినెట్ నిర్ణయాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయమై 6 ఏళ్ల క్రితం కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కాంగ్రెస్ నేత జైరాం నరేష్ అందుకు సంబంధించిన లెటర్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. యూపీఏ ప్రభుత్వం 2008లో మహిళా రిజర్వేషన్ బిల్లును రూపొందించింది. కానీ రాజ్యసభలో ఆమోదం పొందేందుకు రెండేళ్లు పట్టింది. బీజేపీ మద్దతుతో ఎగువసభలో బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లు రాజ్యసభ ఆమోదం పొందినప్పటికీ చట్ట రూపం దాల్చలేదు. అయితే ఈ బిల్లు విషయంలో బీజేపీకి కాంగ్రెస్ ఎప్పుడూ మద్దతిస్తూనే వచ్చింది. అయితే దేశంలోని మరికొన్ని కీలక రాజకీయ పార్టీలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్లలో వెనుకబడిన తరగతులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలనేది ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి 2018 జూలై 16న ఎన్డీయే హయాంలో రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఇంతకీ ఆ లెటర్‌లో ఏం ఉందంటే.. రాహుల్ లేఖలో.. 'మహిళా సాధికారతకు తాను అనుకూలంగా ఉన్నానని మన ప్రధాని చెబుతున్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాల్సిన సమయం ఆసన్నమైంది. కాంగ్రెస్ బేషరతుగా మీకు మద్దతు ఇస్తోందని లేఖలో పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం మనం ఐక్యంగా పోరాడదామని ప్రధాని మోదీకి రాహుల్ సందేశం ఇచ్చారు. యూపీఏ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదం పొందుతుందనే విషయాన్ని కూడా రాహుల్ గాంధీ లేఖలో ప్రస్తావించారు. అప్పటి ప్రతిపక్ష నేత, దివంగత కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ఈ బిల్లును చారిత్రకమైన బిల్లుగా పేర్కొన్నారు.

ఏపీ, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదు

(మొదటిపేజీ తరువాయి)

అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానించడమే తప్ప మరొకటి కాదని ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ మంగళవారం అన్నారు. 'తెలంగాణ అమరవీరులు, వారి త్యాగాలపై ప్రధాని మోడీ అగౌరవపరిచే ప్రసంగం తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానించడమే' అని తెలుగులో ట్విటర్ వేదికగా పోస్ట్ చేసిన సందేశంలో రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం పార్లమెంటులో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను విభజించడం రెండు రాష్ట్రాల్లో రక్తపాతానికి దారితీసిందని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. అయితే, అంతకు ముందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఏపీ, తెలంగాణ విభజనపై వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో ఈ పార్లమెంట్ లోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని.. అయితే ఉత్తరాఖండ్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మాదిరిగా ఏపీ, తెలంగాణ విభజన సరిగ్గా జరుగలేదని ఆయన కోనియాడారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు మూడు రాష్ట్రాల విభజన ఎంతో ప్రణాళికా బద్ధంగా చేశారని మోడీ తెలిపారు. ఆ మూడు రాష్ట్రాల విభజన టైంలో అన్ని చోట్లా సంబరాలు జరిగాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాన మంత్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై ప్రధాని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటి సారి కాదు.. చారిత్రక వాస్తవాల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమేనంటూ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజలు రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా పోరాడారు.. జూన్ 2, 2014న రాష్ట్ర అవతరణ కల సాకారం చేసుకున్నారు అని మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు.

డీలిమిటేషన్ తర్వాతే మహిళా రిజర్వేషన్లు..!

(మొదటిపేజీ తరువాయి)

భాగస్వామ్యం పెరి గేందుకు వీలు కల్పిస్తుందని ప్రభు త్వం తెలిపింది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యాన్ని సాధించడానికి సహాయపడుతుందని పేర్కొంది. చట్ట సభల్లో జరిగే చర్చల్లో మహిళలు విభిన్న దక్కోణలాను తీసుకువ స్తారని.. సరైన నిర్ణయం తీసుకోవ డంలో నాణ్యతన మెరుగుపరుస్తారని చెప్పింది. బిల్లుకు 'నారీ శక్తి వందన్ అధినియం' అని పేరు పెట్టింది. అయితే తాజా బిల్లు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లు కాదని కేంద్రం స్పష్టత ఇచ్చింది. మహిళా రిజర్వేషన్ల అంశంపై కేంద్రం కొత్తగా మరో రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొస్తున్నట్లు పేర్కొంది. ఈ రాజ్యాంగ (128వ సవరణ) బిల్లు చాలా ముఖ్యమైన బిల్లు అని అర్జున్ రామ్ మేఘ్ వాల్ చెప్పారు. దీని ద్వారా 239ఏఏ అధికరణాన్ని పొందుపరుస్తున్నామని తెలిపారు. దీంతో జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్ సీఆర్)లోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లభిస్తుందన్నారు. ఆర్టికల్ 330ఏ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌సీట్లలో ఆ వర్గాల మహిళలకు 33 శాతం సీట్లు.. ఆర్టికల్ 332ఏ ద్వారా శాసనసభలో మహిళలకు 33 శాతం స్థానాలు రిజర్వ్ అవుతాయని తెలిపారు. ఈ బిల్లు అమలులోకి వచ్చిన తర్వాత పార్లమెంట్‌లో మహిళా ఎంపీల సంఖ్య 82 నంచి 181కి పెరుగుతుందని వెల్లడించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు వెళ్తుందని మంత్రి తెలిపారు. ఈ మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దీన్ని ఉభయ సభల సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కొత్త పార్లమెంట్ భవనంలో ప్రసంగించిన మోదీ.. ఈ బిల్లుకు కేబినెట్ భేటీలో ఆమోదం లభించిందని.. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని చెప్పారు. దేశాభివద్ధిలో ఎక్కువ మంది మహిళలు భాగస్వామ్యం కావాలని తమ ప్రభుత్వం కోరుకుంటోందని అన్నారు. మహిళా నేతత్వంలోని అభివద్ధి ప్రక్రియను ప్రపంచం గుర్తించిందని.. క్రీడల నుంచి స్టార్టప్‌ల వరకు మహిళలు అందించిన సహకారాన్ని చూస్తోందని తెలిపారు. ఈ బిల్లుపై చాలా ఏళ్లుగా వాదనలు జరిగాయని.. 1966లో మొదటి సారి ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఆ తర్వాత వాజ్ పేయీ హయాంలోనూ ఈ బిల్లు ప్రస్తావన వచ్చినా.. అప్పుడు ఆ కల నెరవేరలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే లోక్ సభ, అసెంబ్లీల్లో మూడో వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తారు. విధాన నిర్ణయాల్లో మహిళా భాగస్వామ్యం పెంచడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకువచ్చారు. అయితే డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) తర్వాతే ఈ చట్టం అమల్లోకి రానుంది. ఆ తర్వాత రొటేషన్ ప్రక్రియలో రిజర్వు సీట్ల కేటాయింపులు చేస్తారు. ఆర్టికల్ 334ఏలో కొత్తగా చేర్చిన నిబంధన ద్వారా ఈ మహిళా రిజర్వేషన్లు పదిహేనేళ్ల పాటు అమల్లో ఉండనున్నాయి. ఒకవేళ ఇది పెంచాలంటే ఆ అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది. పార్లమెంటు 75 ఏళ్ల చరిత్రపై చర్చించడమే ప్రధాన అజెండాగా సోమవారం ప్రారంభమైన ఐదు రోజుల ప్రత్యేక సమావేశాలు శుక్రవారం ముగియనున్నాయి. ఈలోగానే మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయసభల ఆమోదం పొందే అవకాశముంది. మహిళా రిజర్వేషన్ బిల్ పై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తమదేనన్నారు. సమావేశాల్లో పాల్గొనేందుకు మంగళవారం పార్లమెంట్‌కు వెళుతున్న సోనియా గాంధీని.. బిల్లుపై తన అభిప్రాయం చెప్పాలని మీడియా వర్గాలు అడగ్గా ఈ మేరకు బదులిచ్చారు.

ప్రధాని మోడీకి మల్లికార్జున్‌ఖార్గే ధన్యవాదాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : పాత పార్లమెంట్ భవనం ప్రాశస్త్యాన్ని వివరిస్తూ దివంగత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రసంగాన్ని ప్రస్తావించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ధన్యవాదాలు తెలిపారు. నెహ్రూ చారిత్రక ప్రసంగాన్ని గుర్తుచేసినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నానని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచం నిద్రిస్తున్న వేళ భారత్ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుందని పండిట్ నెహ్రూ పార్లమెంట్ భవనంలో చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ సోమవారం తన ప్రసంగంలో గుర్తుచేశారని ఖర్గే ప్రస్తావించారు. స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, తొలి డిప్యూటీ పీఎం సర్దార్ వల్లభాయ్ పటేల్, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ఖర్గే గుర్తుచేశారు. ఇక ప్రధాని మోదీ పండిట్ నెహ్రూ పార్లమెంట్ ప్రసంగంతో పాటు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వ్యాఖ్యలను కూడా ప్రస్తావించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి. పోతుంటాయి కానీ దేశం ముందుకు సాగుతూనే ఉంటుందని వాజ్‌పేయి పార్లమెంట్‌లో అన్నారని చెప్పుకొచ్చారు. ఇక మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం ముగిసిన వెంటనే సభ్యులంతా నూతన పార్లమెంట్ భవనంలో కొలువుతీరారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు.. ఇదో ఎన్నికల జుమ్లానే

మహిళల ఆశలకు ప్రభుత్వం ద్రోహం చేసినట్లే: కాంగ్రెస్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెంచేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సమావేశాల్లో దీనికి ఆమోదం తెలిపినా.. జనగణన, డీలిమిటేషన్ తర్వాతే ఈ రిజర్వేషన్లు అమలు కానున్నాయని ప్రభుత్వం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఇది కేవలం ఎన్నికల వాగ్దానంలో భాగమేనని.. మహిళల ఆశలకు ప్రభుత్వం ద్రోహం చేసినట్లేనని తెలిపింది. 'మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చిన క్రమాన్ని అర్థం చేసుకోవాలి. బిల్లు ఈరోజు ప్రవేశపెట్టినప్పటికీ.. దాని ప్రయోజనాలు మాత్రం దేశ మహిళలు ఇప్పుడే పొందలేరు. ఎందుకంటే.. జనగణన చేపట్టిన తర్వాతే ఇది అమల్లోకి వస్తుంది. కానీ, దీన్ని 2021లోనే చేపట్టాల్సి ఉండగా.. ఇప్పటికీ ప్రభుత్వం చేపట్టలేదు. ఎప్పుడు చేస్తారో తెలియదు. 2027 లేదా 2028లో చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంటే.. ఎన్నికల ముందు ప్రధాని మోదీ మరో జుమ్లాని తీసుకువచ్చారు' అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

'ఎన్నికల వాగ్దానాల సీజన్లో.. వాటన్నింటిలో ఇది అతిపెద్దది. కోట్ల మంది మహిళల ఆశలకు ద్రోహం చేసినట్లే. మేం ముందునుంచి చెబుతున్నట్లుగా జీ20లో కేవలం భారత్ మాత్రమే జనగణన చేపట్టడంలో విఫలమైంది. మహిళా బిల్లు చట్టంగా మారిన తర్వాత చేపట్టే జనగణన, అనంతరం డీలిమిటేషన్ ఆధారంగా రిజర్వేషన్లు అమలవుతాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ జనగణన ఎప్పుడు చేపడుతారు..? అమలు ఎప్పుడు అవుతుందో తెలియని ఈ బిల్లుపై ప్రభుత్వం ఎంతో ఆర్భాటం చేస్తోంది. ఇదో రకమైన ఈవీఎం (ఈవెంట్ మేనేజిమెంట్)' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. అంతకుముందు ఇదే విషయంపై మాట్లాడిన జైరాం రమేశ్.. మహిళలకు రిజర్వేషన్లను అమలు చేయాలనేది కాంగ్రెస్ చిరకాల ఆశయమన్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తోందన్న ఆయన.. రహస్యంగా కాకుండా అఖిలపక్ష సమావేశంలో చర్చించి ఏకాభిప్రాయం సాధించి ఉంటే బాగుండేదన్నారు.

సెప్టెంబరు 19.. చరిత్రలో నిలిచిపోతుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో సెంట్రల్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో.. పాత పార్లమెంట్ బిల్డింగ్‌ను సంవిధాన్ సదన్‌గా పిలుచుకుందామని ప్రధాని మోదీ అన్నారు. కొత్త బిల్డింగ్‌లోకి వెళ్లినంత మాత్రాన.. పాత పార్లమెంట్ బిల్డింగ్ హుందాతనం ఏమాత్రం తగ్గిపోవద్దు అని అన్నారు. దేశాన్ని ఆత్మ నిర్భరంగా మార్చడమే బాధ్యతగా ఉండాలన్నారు. భవిష్యత్తు కోసం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కేవలం రాజకీయ లాభాల గురించి ఆలోచించవద్దు అని, జ్ఞానంఆవిష్కరణలపై ఫోకస్ చేయాలన్నారు. చంద్రయాన్3 సక్సెస్ తర్వాత యువత సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ అవకాశాన్ని వదులుకోవద్దు అన్నారు. ఉత్పత్తిరంగంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలని, జీరో డిఫెక్ట్.. జీరో ఎఫెక్ట్‌తో ఉత్పత్తిని తయారు చేయాలన్నారు. మన ఉత్పత్తుల్లో ఎటువంటి లోపం ఉండవద్దు అని, ఆ ఉత్పత్తి వల్ల పర్యావరణంపై ఎటువంటి ప్రభావం ఉండవద్దు అన్నారు.పాత పార్లమెంట్ బిల్డింగ్ నుంచి ఎంపీలు అందరూ కొత్త పార్లమెంట్ బిల్డింగ్ వైపు ర్యాలీ తీస్తూ వెళ్లారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సెప్టెంబరు 19 దేశ చరిత్ర పుటల్లో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఆమోదానికి నోచుకోని ఈ బిల్లుకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని ప్రతిపక్షాలను ప్రధాని కోరారు. ఎంతో ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరగడమే మా సంకల్పం. 'నారీ శక్తి వందన్ అధినియం' మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ బిల్లు మీ ఆమోదంతో చట్టంగా మారుతుందని మహిళలందరికీ భరోసా ఇస్తున్నాను. నూతన పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు చట్టసభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని కోరుతున్నాను. సభ్యులు తీసుకునే ఈ కీలక నిర్ణయం మహిళా సాధికారత ప్రారంభానికి నాంది పలుకుతుంది. సెప్టెంబరు 19 దేశ చరిత్ర పుటల్లో చిరస్మరణీమైన ఘట్టంగా నిలిచిపోతుంది'' అని ప్రధాని సభ్యులను కోరారు. అయితే, ప్రస్తుతం ఉభయసభల ఆమోదం పొందినప్పటికీ.. 2027 తర్వాతే ఇవి అమల్లోకి వస్తాయని ప్రధాని పేర్కొన్నారు.

ఈ బిల్లు మాదే.. : సోనియాగాంధీ

(మొదటిపేజీ తరువాయి)

స్పందించాలని కోరగా కాంగ్రెస్ నేత సోని యా గాంధీ ఈ బిల్లు మనదే అని వ్యాఖ్యానిం చారు. ఇక అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు మద్దతిస్తుండగా మహిళా బిల్లును ప్రవేశపెట్టడా నికి మోదీజీ పదేండ్లు ఎందుకు వేచిచూశారు అని కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ ట్విట్టర్‌లో ప్రశ్నించారు. మహిళా బిల్లుకు మోదీ సర్కార్ మోక్షం కల్పించడం నిజమైతే 2024 సార్వత్రిక ఎన్నికల కోసమే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా రని ఆయన దుయ్యబట్టారు. ఓబీసీ మహిళలకు ప్రభుత్వం కోటా కల్పించని పక్షంలో రానున్న సాధారణ ఎన్నికల్లో యూపీలో బీజేపీకి భంగ పాటు తప్పదని కపిల్ సిబల్ హెచ్చరించారు. భారత్ నిజంగా సుసంపన్నం కావాలంటే 50 శాతం జనాభాను నిర్ణా యక ప్రక్రియలో భాగ స్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఈ బిల్లు ప్రాధా న్యతను సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్‌లు గుర్తెరగడంతో మహిళా బిల్లును 2010లో రాజ్యసభలో ఆమోదం పొందేందుకు కృషి చేశారని ఆయన గుర్తుచేశారు. కాషాయ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా లోక్‌సభలో బిల్లును తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేశారు. మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్వాగతించారు. బిల్లులో పొందుపరిచిన అంశాలను వెల్లడించకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.మహిళా బిల్లు గురించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదని, మీడియా ద్వారానే ఈ విషయం వెలుగుచూసిందని ఆమె పేర్కొన్నారు.

మహిళా బిల్లును కాంగ్రెస్ పట్టించుకోలేదు: అమిత్ షా

మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ ఏనాడు సీరియస్‌గా వ్యహరించలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధ్వజమెట్టారు. అందుకే విపక్షలు నారీశక్తి వందన్ బిల్లును జీర్ణించుకోలేకపోతున్నాయని దుయ్యబట్టారు. ఈ బిల్లులు మహిళలకు సాధికారికత కల్పించేందుకు మోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేందన్నారు. మహిళా బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టడం ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

ఆటంకాలకు ముగింపు పలకండి.. ఎంపీలతో ఉప రాష్ట్రపతి



న్యూఢిల్లీ: నేటి నుంచి కొత్త పార్లమెంటు భవనం వేదికగా సభాకార్యకలాపాలు మొదలయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర ఎంపీలు కొత్త భవనానికి ర్యాలీగా తరలివెళ్లారు. అంతకుముందు పాత భవనంలోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో పార్లమెంటు గొప్ప వారసత్వాన్ని స్మరించుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ ప్రసంగించారు. పార్లమెంటు కార్యకలాపాలకు విఘాతం కలిగేలా ఆటంకాలను ఆయుధాలుగా మలచుకునే వ్యూహానికి ముగింపు పలికేందుకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. అటువంటి చర్యలు.. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.

ఈడెన్ గార్డెన్స్‌కు కొత్త కళ..

ఎంత చూడముచ్చటగా ఉందంటే..!

ప్రపంచ కప్ పోటీలకు ఇంకా పదిహేను రోజులే ఉంది. దాంతో, ఐసీసీ, బీసీసీఐ ఈ మెగాటోర్నీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. అంతేకాదు ఈ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న ప్రధాన స్టేడియాల మరమ్మతు ప్రక్రియ పూర్తికావొచ్చింది. ప్రపంచ కప్ స్టేడియాల్లో ఒకటైన కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియం ఇప్పుడు కొత్త సొబగులతో తళుక్కుమంటోంది. డ్రెస్సింగ్ రూమ్ నుంచి ప్రేక్షకులు కూర్చొనే కుర్చీల వరకు అంతా అందంగా తీర్దిదిద్దారు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ మరమ్మతు పనులను పర్యవేక్షించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ స్టేడియం కొత్త లుక్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

ఒక నాకౌట్ మ్యాచ్తో కలిపి ఐదు ప్రపంచ కప్ మ్యాచ్లకు ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యం ఇస్తోంది. నెదర్లాండ్స్ - బంగ్లాదేశ్, పాకిస్థాన్ - బంగ్లాదేశ్, భారత్ - దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ - పాకిస్థాన్ మ్యాచ్లు ఈ స్టేడియంలో జరుగనున్నాయి. నవంబర్ 16న ఇదే గ్రౌండ్లో రెండో సెమీ ఫైనల్ పోటీ నిర్వహించనున్నారు.

12 ఏళ్ల తర్వాత..

అక్టోబర్ 5 నుంచి భారత్లో వరల్ కప్ మొదలవ్వనుంది. 12 ఏళ్ల తర్వాత స్వదేశంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. 2011లో ధోనీ సారథ్యంలోని టీమిండియా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకుంది. ఆ తర్వాత 2013 లో చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలి చింది. అప్పటి నుంచి వరల్ కప్ ట్రోఫీని మాత్రం ముద్దాడలేకపోయింది. దాంతో, రోహిత్ శర్మ బృందం ఈసారి సొంత గడ్డపై చాంపియన్‌గా అవతరించాలనే పట్టుదలతో ఉంది.



ఉప్పల్‌లో పాకిస్థాన్, న్యూజిలాండ్ వామప్ మ్యాచ్..

అభిమానులకు నో ఎంట్రీ..?

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వన్డే ప్రపంచ కప్ పోటీలకు సిద్ధమవుతోంది. టోర్నీ ప్రారంభానికి ముందు సెప్టెంబర్ 29న పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు ఈ గ్రౌండ్‌లో వామప్ మ్యాచ్ ఆడనున్నాయి. దాంతో, ఇప్పటికే అభిమానులు టికెట్లు బుక్ చేసుకున్నారు. అయితే.. వాళ్లందరికీ బీసీసీఐ షాకింగ్ న్యూస్ చెప్పింది. ఈ మ్యాచ్కు ఎవరినీ అనుమతించడం లేదని స్పష్టం చేసింది. భద్రతా కారణాల రీత్యా ప్రేక్షకులు లేకుండానే పాక్, కివీస్ మ్యాచ్ జరుగనుందని ఓ ప్రకటనలో తెలిపింది. అంతేకాదు టికెట్లు కొన్నవాళ్లకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా బుక్‌మైషో యాజమాన్యాన్ని ఆదేశించింది. 'పాకిస్థాన్, న్యూజిలాండ్ వామప్ మ్యాచ్కు ప్రేక్షకులకు అనుమతి లేదు. టికెట్లు బుక్ చేసుకున్నవాళ్లకు డబ్బులు తిరిగి చెల్లిస్తాం' అని బీసీసీఐ వెల్లడించింది. సెప్టెంబర్ 28న వినాయక నిమజ్జనం, మిలాన్ ఉన్ నబీ వంటి పండుగలు ఉన్నాయి. అందుకని పూర్తి స్థాయిలో భద్రత కల్పించలేమని హైదరాబాద్ పోలీసులు బీసీసీఐకి తేల్చి చెప్పారు. దాంతో, వేరే దారిలేక ఫ్యాన్స్ లేకుండానే ఖాళీ స్టేడియంలో మ్యాచ్ ఆడించాలని నిర్ణయం తీసుకున్నారు. ఉప్పల్లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో అక్టోబర్ 9, 10న వరుస తేదీల్లో మ్యాచ్లు ఉన్నాయి. దాంతో, తేదీలు మార్చాలని బీసీసీఐకి హెచ్సీఏ లెటర్ రాసింది. కానీ, షెడ్యూల్ మార్చే ప్రసక్తే లేదని బీసీసీఐ తేల్చి చెప్పింది.

ధోనీ సారథ్యంలో..

అక్టోబర్ 5 నుంచి భారత గడ్డపై వరల్డ్ కప్ మొదలవ్వనుంది. 12 ఏళ్ల తర్వాత స్వదేశంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. 2011లో ఎంఎస్ ధోనీ సారథ్యంలోని టీమిండియా ప్రపంచ కప్ ట్రోఫీని అందుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఫైనల్లో శ్రీలంకను చిత్తు చేసి కప్పు ఎగరేసుకుపోయింది. అయితే.. అప్పటి నుంచి వరల్ కప్ ట్రోఫీని మాత్రం ముద్దాడలేకపోయింది. దాంతో, రోహిత్ శర్మ బృందం ఈసారి సొంత గడ్డపై చాంపియన్‌గా అవతరించాలనే పట్టుదలతో ఉంది.

ప్రపంచకప్ నెగ్గేందుకు భారత్ సిద్ధంగా ఉంది ..

హర్యానా హరికేన్ కపిల్‌దేవ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

పుష్కర కాలం తర్వాత సొంతగడ్డపై జరగనున్న వన్డే ప్రపంచకప్ కోసం టీమ్ఇండియా సిద్ధంగా ఉందని భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నాడు. చాన్నాళ్లుగా జట్టు నిలకడగా రాణిస్తున్నదని.. ప్లేయర్లంతా మంచి లయలో ఉన్నారని ఆయన పేర్కొన్నాడు. 'భారత జట్టు టాప్-4 నిలుస్తుందనుకుంటున్నా. మ్యాచ్ రోజు ప్రదర్శన బట్టే ఫలితాలు ఉంటాయి. కాస్త అదృష్టం కూడా తోడవ్వాలి. మన జట్టు ఫేవరెట్ అని ఇప్పుడే అనడం తొందరపాటు అవుతుంది. అయితే మన టీమ్ బలంగా ఉందనేది మాత్రం వాస్తవం. వరల్ కప్ నెగ్గేందుకు టీమ్ఇండియా సిద్ధంగా ఉంది. ఆట పట్ల వారి అంకితభావం, కఠోర శ్రమ దీన్ని తెలియ చేస్తున్నది' అని కపిల్ దేవ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ప్రపంచ క్రికెట్లో భారత్ బౌలింగ్ దళం అత్యంత పటిష్టంగా ఉందని ఈ మాజీ ఆల్రౌండర్ అన్నాడు. 'ఆసియాకప్ ఫైనల్లో మహమ్మద్ సిరాజ్ చాలా బాగా బౌలింగ్ చేశాడు. ఒక మ్యాచ్లో మొత్తం 10 వికెట్లు పేస్ బౌలర్లే పడగొట్టడం చాలా ఆనందంగా ఉంది. ఒక ప్పుడు వికెట్లు పడగొట్టేందుకు మన జట్టు స్పిన్నర్లను ఆశ్రయిం చేది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండా పోయిందంటే మన టీమ్ మెరుగైనట్లే' అని కపిల్ వెల్లడించాడు. వరల్డ్కప్ వంటి మెగాటోర్నీకి ముందు ఆటగాళ్ల సన్నద్ధత పాటు ఫిట్నెస్ కూడా చాలా ముఖ్యమని కపిల్‌దేవ్ అభిప్రాయపడ్డాడు. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ గాయాల పాలవడాన్ని ప్రస్తావించిన హర్యానా హరికేన్ ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్లో ఫిటెనెస్‌ది ప్రధాన పాత్ర అని అన్నాడు.

సల్మాన్‌ఖాన్‌తో సమంత రొమాన్స్

ఇటీవలే ఖుషి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది సమంత. శివనిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ జోనర్లో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు సమంతకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తమిళ దర్శకుడు విష్ణు వర్ధన్ బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీని ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ తెరకెక్కించనున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై ముందుగా వచ్చిన వార్తలే నిజమయ్యాయి. మేకర్స్ ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ రోల్ కోసం సమంతను ఫైనల్ చేశారని తాజా సమాచారం. నవంబర్ లేదా డిసెంబర్లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. తొలిసారి సల్మాన్‌ఖాన్, సమంత కాంబోలో సినిమా వస్తుందని తెలియడంతో ఎక్జయిటింగుకు లోనవుతున్నారు మూవీ లవర్స్. సమంత ఇటీవలే బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి నటిస్తున్న సిటడెల్ వెబ్ సిరీస్ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం టైగర్ ఫ్రాంఛైజీలో వస్తున్న టైగర్ 3తో బిజీగా ఉన్నాడు. మనీశ్ శర్మ దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కత్రినాకైఫ్ హీరోయిన్‌గా నటి స్తోంది. షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. దేశభక్తి ప్రధాన ఇతివృత్తంతో రాబో తున్న ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో కూడా విడు దల చేసేందుకు యశ్ రాజ్ ఫిలిం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రాన్ని నవంబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, అను ప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

మనం సినిమా

manamcinema

విజయ్ ఆంటోనీ కుమార్తె ఆత్మహత్య

హీరో విజయ్ ఆంటోనీ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన పెద్ద కుమార్తె మీరా (16) ఆత్మహత్య చేసుకోవడం అందర్నీ షాక్‌కి గురి చేసింది. చెన్నైలోని నివాసంలో మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు మీరా ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఉదయాన్నే ఇంట్లో వాళ్లు చూసేసరికి ఆమె ఉరేసుకుని కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. కానీ అప్పటికే మీరా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చెన్నైలోని ఓ ప్రైవేటు పాఠశాలలో మీరా 12వ తరగతి చదువుతోంది. మీరా ఎందుకు ఆత్మహత్య చేసుకుంది అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఇప్పుడున్న సమాచారం ప్రకారం ఆమె తీవ్రమైన ఒత్తిడితోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. విజయ్ ఆంటోనీ నిర్మాత అయిన ఫాతిమాను 2006లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. ఇప్పుడు పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

యాక్షన్ అవతార్‌లో కృతిసనన్..

బాలీవుడ్ యాక్టర్ టైగర్ ష్రాఫ్ హీరోగా నటిస్తున్న చిత్రం గణపథ్. కృతిసనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'గణపథ్' సినిమాలో నటిస్తున్నారు. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వికాస్‌భల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మేకర్స్ గణేశ్ చతుర్థిని పురస్కరించుకొని కృతిసనన్ ఫస్ట్ లుక్ పోస్టర్ను విడుదల చేశారు. కృతిసనన్ ఫుల్ యాక్షన్ అవతార్లో కనిపిస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన గణపథ్ ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, రెహమాన్, జమీల్ ఖాన్, గిరీష్ కులకర్ణి, శ్రుతి మీనన్, జియాద్ బక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుడ్ కో, పూజా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. విశాల్ మిశ్రా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

యువ నటుడు అక్కినేని నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో ఒక మూవీ మాస్ రస్టిక్ లవ్, యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందనున్న విషయం తెలిసిందే. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మాతగా ఎన్‌సీ 23 వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ మూవీ ఇటీవల అనౌన్స్‌మెంట్ దగ్గరి నుండి అందరిలో మంచి హైప్ ఏర్పరిచింది. ఇందులో నాగచైతన్య మత్స్యకారుడి పాత్ర చేస్తుండగా ఆయనకు జోడీగా యువ నటి సాయి పల్లవి నటించనున్నారు. కాగా హీరోయిన్‌కి సంబంధించి మేకర్స్ ఒక చిన్న వీడియో బైట్‌ని రిలీజ్ చేసారు. అందులో సాయి పల్లవి పేస్‌ని రివీల్ చేయనప్పటికీ పక్కాగా అది ఆమే అని తెలుస్తోంది. అయితే దీనిపై వారి నుండి ప్రకటన అతి త్వరలో రానుంది. కాగా ఈ మూవీని శ్రీకాకుళం, విశాఖపట్నం, ఆమదాలవలస, గుజరాత్ వంటి ప్రాంతాల్లో గ్రాండ్‌గా తెరకెక్కించనున్నారు. అలానే ఎన్‌సీ 23కి సంబంధించిన మరిన్ని వివరాలు అతి త్వరలో వెల్లడి కానున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.